ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
3-4-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 62, పేజీలు : 10+4 వెల : 6.50

అమెరికాలో టోర్నడో బీభత్సం.. 26 మంది మృతి 5లో

యుఎస్ మాజీ అధ్యక్షుడు ట్రంప్‌కు విరాళాల వెల్లువ

## మంత్రులు, ఎమ్మెల్యేలతో
# నేడు సీఎం కీలక భేటీ
### పనితీరు సరిగా లేనివారికి వార్నింగ్‌లు
### గెలుపు వ్యూహాలపై చర్చలు

**విజయవాడ,ఏప్రిల్2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మంత్రివర్గంలో మార్పులు, చేర్పులు, స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు తదితర అంశాలపై పలు ఉహాగానాలు,కథనాలు విస్తృతంగా జరుగుతున్న ప్రచారం నేపథ్యంలో సీఎం జగన్ కీలక సమావేశాన్ని ఈ నెల 3వ తేదిన నిర్వహిస్తున్నారు. మంత్రులు, ఎంఎల్‌ఏలతో పాటు ఎంఎల్‌సీలు ఈ సమావేశానికి హజరవుతున్నారు. వాస్తవానికి ప్రతి మూడు నెలలకు ఒక పర్యాయం సిఎం జగన్ మంత్రులు,ఎంఎల్ఎ, ఎంఎల్‌సిలతో సమావేశాలు నిర్వహిస్తు న్నారు. వారి, వారి నియోజకవర్గాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలును నేరుగా ప్రజలకు వివరించడం, వారు ఈ సందర్భంగా గుర్తించిన అంశాల పరిష్కారంపై చర్యలు తీసుకోవడానికి నిర్దేశించిన గడప,గడపకు కార్యక్రమాన్ని సమీక్షిస్తారు.ఈ కార్యక్రమంలో ఆయన పనితీరు సరిగ్గా లేని ఎంఎల్‌ఏలకు మంత్రులకు ఆయన పలు మార్గదర్శకాలు చేస్తారు.పనితీరు సరిగ్గాలేని పలువురు ఎంఎల్‌ఏలకు వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు ఇచ్చేది లేదని ఇప్పటికే ఆయన ఖరాఖండిగా తెల్చిచెబుతున్నారు.ఈ క్రమంలో జరిగిన ఎంఎల్‌సి ఎన్నికల్లో అధికారపార్టీ టిడిపిపై ఘన విజయంసాధించింది. 17 ఎంఎల్‌సి సీట్లు గెలుచుకుంది. అయితే మూడు పట్టభద్రుల నియోజకవర్గంలో ఆ పార్టీ బలపర్చిన అభ్యర్థులు గెలవలేదు. అసెంబ్లీ నుంచి శాసనమండలికి జరిగిన ఏడు ఎంఎల్‌సి స్థానాల్లో అధికార పార్టీ 7 స్థానాలకు ఆరు గెలుచుకుంది. సిఎం పనితీరు సరిగ్గా లేదని వార్నింగ్ ఇచ్చిన ఇద్దరు ఎంఎల్‌ఎలుయ ఉండవల్లి శ్రీదేవి, ఉదయగిరి ఎంఎల్ఎ చంద్రశేఖరరెడ్డి టిడిపికి క్రాస్ ఓటింగ్ చేసినట్లు గుర్తించారు. ≫2

# ఇక పూర్తి స్థాయిలో 'ఫ్యామిలీ డాక్టర్'



### క్షేత్రస్థాయిలో సంక్లిష్ట వ్యాధులను గుర్తించి, రోగికి చికిత్స
### బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులకు ఇంటికి సమీపంలోనే వైద్యసేవలు: సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కుటుంబ వైద్యుని వ్యవస్థ (ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్) ఇకపై పూర్తి స్థాయిలో అమలులోకి వస్తోంది.గతేడాది అక్టోబరు21 నుంచి రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ పథకం అమలును సిఎం జగన్ రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని ఆదేశించారు.దాంతో ఈ నెల 6 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అమలులోకి వస్తోంది. ఈ పథకాన్ని ఈ నెల 6నుంచి సిఎం జగన్ పల్నాడు జిల్లాలో లాంఛనంగా ప్రారంభిస్తారు. ఇందుకు సంబంధించి వైద్య ఆరోగ్యశాఖ అన్ని ఏర్పాట్లును పూర్తి చేస్తోంది.ఈ పథకం అందుబాటులోకి రావడం వలన రక్తపోటు, మధుమేహం తదితర ఆరోగ్యస్థితులను మెరుగుపరుస్తారు. క్యాన్సర్‌తో సహా శరీరానికి సంబంధించి వివిధ రుగ్మతలను గుర్తించి పై స్థాయి ఆస్పత్రులకు రిఫర్ చేస్తారు.ఇవన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలతో అనుసంధానమై ఉంటాయి.కాబట్టి అక్కడ విధిగా ఉండే ఇద్దరు వైద్యాధికారులలో ఒకరు విలేజీ క్లినిక్‌లను సందర్శిస్తారు.వారు విలేజీ క్లినిక్ పరిధిలోని గుర్తించిన సంక్లిష్ట వ్యాధులకు సంబంధించిన కుటుంబాలతో ఇంట్రాక్ట్ అవుతారు. అవసరమైన వైద్య సహకారంతో పాటు వారిలో వ్యాధి నియంత్రణపై దృష్టి పెడతారు.సాధ్యమైనంత మేరకు రోగులకు రెగ్యూలర్ చేకప్‌లు చేస్తారు. సమాచార పౌరసంబంధాల శాఖ అధికార వర్గాలు అందించిన సమాచారాన్ని ఈ పథకం అమలుకు ఎప్పటికప్పుడు అధికారుల నుంచి సమాచారాన్ని తీసుకుంటున్నారు.
పథకం అమలు గురించి మార్గదర్శకాలు జారీ చేస్తున్నారు.ప్రతి 2వేల జనభాకు ఒక విలేజీ క్లినిక్ ఉంటుంది. ఈ క్లినిక్ కేంద్రంగా కుటుంబ ఆరోగ్య వ్యవస్థ అమలవుతుంది. ఈవిధానం దేశానికి మార్గదర్శిగా ఉండాలని ఈ పథకం అమలుపై సిఎం జగర్ ఆదేశిస్తున్నారు. 26 జిల్లాల్లో ఇప్పటి వరకు 8 వేలకు పైగా విలేజీ క్లినిక్‌ల్లో రెండు సార్లు చొప్పున, 3వేలకుపైగా విలేజీ క్లినిక్‌లలో ఒకసారి చొప్పున ఫ్యామిటీ డాక్టర్ 104 వాహనంతో పాటు వెళ్లారని సీఎం జగన్‌కు అధికారులు వివరించారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌లో 7,86,226 మందికి సేవలను అందించినట్లు అధికారులు సిఎం జగన్‌కు వెల్లడించారు. హైపర్‌టెన్షన్‌తో బాధపడుతున్న వారిని 1.80 లక్షలకు పైగా గుర్తించామన్నారు. 1,30లక్షల మందికిపైగా మధుమేహాంతో బాధపడుతున్న వారిని గుర్తించినట్లు వివరించారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌పై సిఎం జగన్ అధికారులతో మాట్లాడుతూ ఈ పథకానికి సంబంధించిన పర్యవేక్షణ కోసం సమర్థయంత్రాంగం ఉండాలన్నారు. రాష్ట్ర, అసెంబ్లీ, మండల స్థాయిలో ఈ అధికార యంత్రాంగానికి సంబంధించి అధికారులుండాలన్నారు. రాష్ట్ర,జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్స్ ఉండాలన్నారు.ఆరోగ్యరంగంలో ఏలాంటి ఫిర్యాదైన 104 ద్వారా స్వీకరించాలన్నారు. విలేజీ క్లినిక్‌లు సహా అన్ని చోట్ల నెంబరు ఉండాలన్నారు. ప్రజలకు ఆరోగ్యశ్రీకింద పూర్తి వివరాలు, అవగాహన ప్రజలకు అందించాలన్నారు. ≫2



# నేటి నుంచి టెన్త్ పరీక్షలు
### హాజరుకానున్న 6.69 లక్షల విద్యార్థులు

**విజయవాడ,ఏప్రిల్2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 10వ తరగతి పరీక్షలు నేటి నుంచి ప్రారంభం అవుతున్నాయి, ఈ పరీక్షలకు ఒక్క నిమిషం ఆలస్యం అయినా అనుమతించరు. విద్యార్థులు అర్ధగంటకు ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి.తమ హాల్‌టిక్కెట్లు, స్టేషనరీ ఇతరంశాల విషయంలో విధిగా నియమాలు పాటించాలి. సోమవారం నుంచి జరుగుతున్న పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు అధికారులు వెల్లడించారు. టెన్త్ విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నారు. టెన్త్ పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 3449 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసారు..రాష్ట్రంలో 6.69లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అవుతున్నారు.
ఉదయం 9.30గంటల నుంచి 12.45 గంటల వరకు పరీక్షా సమయం ఉంటుందన్నారు.ఆరు పాఠ్యంశాలకు పరీక్షలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఉదయం 9గంటల నుంచి పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులను అనుమతిస్తారు. పరీక్షా కేంద్రాల్లో సెల్‌ఫోన్లకు అనుమతిలేదు..ప్రభుత్వ టీచర్లును మాత్రమే ఇన్విజిలేటర్లుగా ≫2

# సూరత్ కోర్టులో నేడు రాహుల్ అప్పీలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:** పరువు నష్టం కేసులో రెండేళ్ల జైలుశిక్ష విధించిన తన కేసుపై ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ అప్పీల్ చేయనున్నారు. 2019లో నమోదైన పరువునష్టం కేసులో దిగువకోర్టు ఇచ్చిన తీర్పుపై సూరత్ సెషన్స్ కోర్టులో సోమవారం అప్పీలుచేయనున్నారు. మేజిస్ట్రేట్‌కోర్టు ఉత్తర్వులను పక్కనపెట్టాలని అంతేకాకుండా తనకు విధించిన రెండేళ్ల జైలుశిక్షపై ఈ కేసు విచారణ పూర్తయ్యేంతవరకూ స్టే ఉత్తర్వులు మంజూరు చేయాలని అభ్యర్థించనున్నారు. మేజిస్ట్రేట్ తీర్పులోనే రాహుల్‌గాంధీకి రెండేళ్ల జైలుశిక్ష విధించి అనంతరం 30 రోజులపాటు బెయిల్ మంజూరుచేసారు. ఆయన అప్పీలు చేసుకోవచ్చని కూడా సూచించారు. ఆ తర్వాతనే ఆయన్ను లోక్‌సభ సభ్యుడిగా సస్పెండ్‌చేస్తు లోక్‌సభ సెక్రటేరియట్ ఉత్తర్వులు జారీ చేసింది. ఉన్నత న్యాయస్థానం గాంధీకి విధించిన శిక్షను స్తంభింపచేయకపోయినా లేదా రద్దుచేయకపోయినా పక్కనపెట్టకపోయినా ఎన్నికల సంఘం కేరళలోని రాహుల్‌ప్రాతినిధ్యం వహిస్తున్న వాయనాడు స్థానానికి ఉప ఎన్ని నిర్వహణకు ఉత్తర్వులు జారీ చేస్తుంది. అంతేకాకుండా రాహుల్ ≫2

# ఇస్రో హెలికాప్టర్ ప్రయోగం సక్సెస్
### ఇక పునర్వినియోగ రాకెట్ల ప్రయోగాలపై దృష్టి
### ఇది 20 యేళ్ల శాస్త్రవేత్తల శ్రమ: ఇస్రో ఛైర్మన్ సోమనాథ్



**శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఆదివారం ఉదయం పునర్వినియోగ రాకెట్ల తయారీలో హెలికాప్టర్ పరీక్షను విజయవంతంగా నిర్వహించింది. మొట్టమొదటి రన్‌వే ల్యాండింగ్ ప్రయోగం సక్సెస్ కావడంతో ఇక పునర్వినియోగ రాకెట్ల తయారీకి వడివడిగా అడుగులు పడినట్లేనని శాస్త్రవేత్తలు అంటున్నారు. ఇస్రో ప్రధాన కేంద్రం బెంగళూరు సమీపంలోని కర్ణాటక రాష్ట్రం చిత్రదుర్గలో ఆదివారం ఉదయం ఈ ప్రయోగాన్ని చేపట్టారు. హెలికాప్టర్ ద్వారా ఇస్రో పరికరాన్ని అంతరిక్షంలోకి చేర్చి, మళ్లీ క్షేమంగా రన్‌వేకి తీసుకురావడం ఈ ప్రయోగ విశిష్టత. ఇది సూపర్ సక్సెస్ కావడంతో ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ మాట్లాడుతూ 20 ఏళ్లుగా ఇటువంటి ప్రయోగాల కోసం శాస్త్రవేత్తలు కఠోరశ్రమ చేశారని గుర్తుచేశారు. ఇస్రో ఛైర్మన్ ఆధ్వర్యంలో ఈ పునర్వినియోగ లాంచ్ వెహికల్ అటానమస్ ≫2



ఆదివారం రణస్థలం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ధర్మాన ప్రసాదరావు

# సంక్షేమ పథకాలు మహిళలకే ఎక్కువ
### అక్క చెల్లెమ్మల ఖాతాల్లోకి భారీగా డబ్బు జమచేస్తున్న సిఎం జగన్
### మహిళలు ఆశీర్వదించాలి : మంత్రి ధర్మాన


**రణస్థలం (శ్రీకాకుళం) ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** మహిళా సాధికారత లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖామంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. శ్రీకాకుళం జిల్లాలో రణస్థలం మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో ఆదివారం నిర్వహించిన వైఎస్సార్ అసరా 3వ విడత కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తొలిత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం ముఖ్యమంత్రి వెఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చినహామీకి సిఎం జగన్ కట్టుబడి వైఎస్సార్ అసరా పథకంద్వారా పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మల ఖాతా ల్లోకి డబ్బులు జమచేసి వారికి అండగా ఉంటున్నారన్నారు. గత ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు మహి ≫2

# వైఎస్సార్సీలో అంతర్మథనం!
### ఎమ్మెల్యేల క్రాస్ ఓటింగ్‌కు కారణం?
### అసంతృప్తి ఎమ్మెల్యేలు ఎందరు?
### పార్టీ అంతర్గత విషయాలు జగన్‌కు చేరడం లేదా!

**సచివాలయం. ఏప్రిల్ 2. ప్రభాతవార్త:** వైఎస్‌ఆర్ కాంగ్రేస్ పార్టీలో అంతర్మథనం మొదలైందా... సొంత పార్టీ ఎమ్మెల్యేలు క్రాస్ ఓటింట్‌కు పాల్పడటానికి కారణం ఏంటి...అధికార పార్టీలో ఇంకా కొంత మంది ఏమ్మెల్యేలు అసంతృప్తితో ఉన్నారా...అధికారానికి ఢోకా లేదనే మితిమీరిన ఆత్మవిశ్వాసంతో అధికార పార్టీ ఆధినాయకత్వం ఉన్నదా...పార్టీలో జరుతున్న అంతర్గ విషయాలన్ని ఆ పార్టీ అధినేత, ముఖ్యమత్రి జగన్‌మోహన్‌రెడ్డికి చేరవేయడంలో ఆ పార్టీ కీలక నేతలు విఫలమయ్యారా...అంటే అవుననే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. సీఎం జగన్‌కు ప్రజల్లో మంచి ఆదరణ ఉంది. ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం లక్షల కోట్లతో సంక్షేమ పథకాలను జగన్ ప్రభుత్వం అమలు చేస్తుంది. అయినప్పటికి కొద్ది రోజుల క్రితం జరిగిన ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఎన్నికల్లో జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొంత మంది సొంత పార్టీ ఎమ్మెల్యేలే క్రాస్ ఓటింగ్‌కు పాల్పడటంతో అధికార పార్టీ ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని కొల్పోయింది. దీంతో క్రాస్ ఓటింట్‌కు పాల్పడ్డారనే అనుమానం ఉన్న నలుగురు ఎమ్మెల్యేలను పార్టీ నుండి సస్పెండ్ చేసింది వైఎస్సార్సీ.
పట్టభద్రుల మూడు ఎమ్మెల్సీ స్థానాలతో పాటు ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని గెలిచిన ప్రతిపక్ష టిడిపి దూకుడుతో అధికార పార్టీపై విమర్శలు గుప్పిస్తుంది. దీంతో అటు స్వపక్షంతో పాటు విపక్షాల నుండి విమర్శలు రావటంతో అధికార పార్టీలో అంతర్మథనం మొదలైనట్లు ఆ పార్టీ వర్గాల సమాచారం. ప్రతిపక్షంలో ఉన్నంత కాలం ప్రజల్లో ఉన్న జగన్ ముఖ్యమంత్రి అయిన తరువాత ప్రజల్లోకి రావడం చాలా తక్కువగానే ఉందని, కేవలం సంక్షేమ పథకాలు ప్రారంభ సమయంలో భారీ సభలు, సమావేశాలు నిర్వహించినప్పుడు ఎంపీలు, ఎమ్మెల్యేలతో పాటు కొద్ది మంది కీలక నేతలకే జగన్‌ను కలిసే అవకాశం రావటంతో జగన్ అభిమానులు, పార్టీ ద్వితియ శ్రేణి నాయకులు తీవ్ర నిరాశకు గురవుతున్నారన్నది పార్టీ వర్గాల సమాచారం. సొంత పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్‌లు, ఇతర ముఖ్య కీలక నేతలతో పాటు ద్వితియ శ్రేణి నాయకులతో సిఎం జగన్ సమావేశమైంది గత మూడున్నర ఏళ్ల కాలంలో చాలా తక్కువగానే ఉన్నాయనేది పార్టీ వర్గాల సమాచారం. కేవలం ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామాచంద్రారెడ్డితో పాటు మరి కొద్ది మంది పార్టీ కీలక నేతలతోనే జగన్ మాట్లాడి వారి ద్వారానే పార్టీ నేతలకు దిశానిర్దేశం చేస్తారని ఆ పార్టీ నేతలే బహిరంగంగానే తెలుపుతున్నారు.
ప్రభుత్వంలో కాని, పార్టీలో ఏ పని కావాలన్న ఆ కొద్ది మంది ముఖ్య నేతలనే సంప్రదించాలి గాని సిఎం జగన్‌ను కలిసి మాట్లాడే అవకాశం రావటం లేదని కొందరు పార్టీ నేతలు ఆవేదన చెందుతున్నారన్నారు. జగన్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి పార్టీ నాయకులతో పార్టీ అధినేత సమావేశాలు చాలా తక్కువగానే జరిగాయని పార్టీ నాయకులు అంటున్నారు. ఎన్నికలు దగ్గర పడటంతో గత ఆరు నెలల నుండి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సిఎం జగన్ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ప్రజల్లో మంచి ఆదరణ, గెలిచే అభ్యర్థులకే రానున్న ఎన్నికల్లో టిక్కెట్‌లు ఇస్తామని జగన్ చెప్పటంతో కొందరు నేతలు తీవ్ర ఆందోళన చెందుతున్నట్లు పార్టీ వర్గాల సమాచారం. టిక్కెట్‌లు రావని భావిస్తున్న కొందరు నేతలు టిడిపి వైపు చూస్తున్నట్లు సమాచారం. దీంతో అవకాశం కోసం ఎదురుచూస్తున్న ప్రతిపక్ష టిడిపి మైండ్ గేమ్‌ను ప్రారంభించింది. దీంతో వైఎస్సార్సీలో అంతర్మథనం ప్రారంభమైనట్లు పార్టీ వర్గాల సమాచారం. అందులో భాగంగా నేడు ఎమ్మెల్యేలు, పార్టీ ≫2

# బెజవాడలో భారీగా 'డ్రగ్స్'!
### ఆర్టీసీ బస్సు ద్వారా ఎండిఎంఎ డ్రగ్స్ సరఫరా చేస్తూ పట్టుబడిన నిందితులు

**విజయవాడ,ఏప్రిల్2,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో మరో సారి ఎండిఎంఎ డ్రగ్స్ కలకలం సృష్టించాయి.బెంగుళూరు నుంచి విజయవాడ వచ్చిన కిలో ఎండిఎంఎ డ్రగ్స్‌ను పోలీసులు పట్టుకున్నారు.ఏపీఎస్‌ఆర్‌టీసీ అనంతరం డిపో బస్ ద్వారా డ్రగ్స్ బస్టాండ్ చేరుకున్నట్లు గుర్తించారు.ఆర్టీసీ డ్రైవర్ వైవీఎస్‌రావుకు స్కూల్ బ్యాగ్ ఇచ్చి బెజవాడలో అందజేయాలని ఓ ఆగంతకుడు ఇచ్చినట్లు విచారణలో తెలిసింది. బస్సు విజయవాడ చేరుకున్న తరువాత డ్రైవర్ వైవీఎస్‌రావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బ్యాగ్‌లో ఉన్న బట్టల్లో ఓ ప్యాంటు నడుము చుట్టూ ఉన్న ఓ అంగుళం మందం పట్టీలో నిందితులు డ్రగ్స్‌ను పెట్టి కుట్టేసారు.ప్యాంట్‌లో కుట్టిన భాగాన్ని చించి డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డ్రైవర్ వైవీఎస్‌రావును పోలీసులు విచారించారు. అస్సలు ఏం జరిగిందంటే, బెంగుళూరులోని కెంపెగౌడ బస్‌స్టేషన్‌లో శుక్రవారం ఉదయం ఆరు గంటలకు బెజవాడ వెళ్లే సూపర్ లగ్జరీ బస్సు డ్రైవర్ వద్దకు ఓ వ్యక్తి వచ్చాడు.బ్యాగ్‌లో బట్టలు ఉన్నాయని, విజయవాడలో తన స్నేహితుడు వచ్చి బ్యాగు తీసుకుంటాడని చెప్పారు. అతని ఫోన్ నెంబరు డ్రైవరుకు ఇచ్చాడు.విజయవాడ వచ్చాక, రాత్రి 10.30కు బస్సును గ్యారేజీలో పెట్టి బయటకు వస్తుండగా ఓ యువకుడు వచ్చి బ్యాగ్‌ను తీసుకున్నాడు. సరిగ్గా అదే సమయంలో టాస్క్‌ఫోర్సు, పటమట పోలీసులు డ్రైవర్‌ను,యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. ఆ బ్యాగ్ తనిఖీ చేయగా, ఓ ప్యాంటులో ఎండిఎంఎ డ్రగ్స్ ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.
డ్రైవరు గతంలో ఎప్పుడైనా ఇలా తీసుకొచ్చేసారా అన్న కోణంలో విచారణ జరుపుతున్నారు.పార్శిల్‌ను తీసుకునేందుకు వచ్చిన యువకుడు ఎవరెవరికి సరఫరా చేస్తున్నాడు, ఎవరెవరికి చేరుతోందన్న అంశాలను రాబడుతున్నట్లు తెలుస్తోంది. గత నెలలో ఇటువంటి ఘటన చోటు చేసుకుంది.పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన సతీష్, పాయసం మిక్స్ డబ్బాలో కాకినాడకు 46 కిలో గ్రాములు ఎండిఎంఏను తరిలిస్తుండగా విజయవాడ బస్టాండ్‌లో దొరికిపోయాడు. ఇతను బెంగుళూరులో అబ్దుల్ మీషాలహ్,అహ్మద్ అలియాస్ మిషాల్ నుంచి డ్రగ్స్ తీసుకున్నాడు. విజయవాడ డ్రగ్స్ విస్తృతంగా చెలామణిలో ఉంటున్నాయనే అభియోగాల నడుమ ఈ ఘటనలు చోటు చేసుకోవడం సంచలనం సృష్టిస్తోంది.బస్సులు ద్వారా డ్రగ్స్ రవాణా అవుతున్న ఘటనలు తరచు జరుగుతున్నట్లు చెబుతున్నారు.సాధారణంగా ఆర్టీసీ డ్రైవరు కండెక్టర్లు ద్వారా పలువురు వివిధ వస్తువులు పంపిస్తుంటారు.ఆ క్రమంలో డ్రగ్స్ బ్యాగ్‌ను గుర్తించకుండా ఆర్టీసీ సిబ్బంది తీసుకుని ఉంటారని సమాచారం.



# కోతకొస్తున్న వరి ముంచుకొస్తున్న ముసురు
### డెల్టాలో మొదలైన వర్షాలు

**నర్సాపురం - ప్రభాతవార్త:** ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో వర్షాలు మొదలయ్యాయి. వాతావరణ శాఖ హెచ్చరించినట్లుగానే శనివారం ఏలూరు జిల్లాలోని ముసునూరు, కైకలూరు, నూజివీడు, ముదినేపల్లి ప్రాంతాల్లో భారీ వర్షం నమోదు కాగా, ముసునూరులో 66 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. మిగతా చోట్ల నాలుగు సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. కొన్ని చోట్ల దట్టంగా, మరికొన్ని చోట్ల అక్కడక్కడా మబ్బులు కమ్ముకున్నాయి. తీరంలో అక్కడక్కడా చిరుజల్లులు కురవగా తీరప్రాంతం నుంచి మబ్బులు కమ్ముకుంటూ వస్తున్నాయి. పశ్చిమ డెల్టాలో తణుకు, తాడేపల్లిగూడెం, ఉండి ప్రాంతాల్లో ఏప్రిల్ మొదటి పక్షంలో, పోడూరు, యలమంచిలి, ఆచంట, పాలకొల్లు, నర్సాపురం, మొగ ≫2




ఆదివారం డార్జిలింగ్‌లో జి-20 టూరిజం వర్కింగ్ గ్రూపు సమావేశానికి హాజరైన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, తదితరులు

# నేడు సిఎం కీలక భేటీ

వారితో పాటు రెబల్ ఎంఎల్ఏలుగా ఉన్న కోటం రెడ్డి శ్రీధర్‌రెడ్డి,ఆనం రామనారాయణరెడ్డిని పార్టీ నుంచి సిఎం జగన్ సస్పెండ్ చేసారు. ఈ పరిణామాల నడుమ సిఎం జగన్ తాజా సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ఎంఎల్‌సి ఎన్నికల ఫలితాల నేపథ్యంలో నలుగురు ఎంఎల్‌ఏలపై సస్పెన్షన్ చర్యలు తీసుకున్న సిఎం జగన్ ఈ అంశంపై బహిరంగ ప్రకటన చేయలేదు.ఈ ఫలితాల తరువాత టిడిపి తమకు 45 ఎంఎల్‌ఏలు టచ్‌లో ఉన్నారని తరచు కవ్వింపు వ్యాఖ్యలు చేస్తున్న సిఎం జగన్ ఎటువంటి బహిరంగ కామెంట్ చేయలేదు.ఆయన మనస్సులో ఏముందనే అంశంపై పార్టీ క్యాడర్‌లోను,విపక్షాల నాయకుల్లోను ఒక సందిగ్ధత నెలకొని వుంది.ఇక ఎంఎల్‌ఏలు,మంత్రుల సమీక్షా సమావేశాల్లో ఇంతకు ముందు 20 నుంచి 38 మంది ఎంఎల్‌ఏలు,కొంతమంది మంత్రుల పనితీరును ఆయన తప్పుపట్టారు.ఆ సందర్భంలోనే ఆయన ఆయా నియోజకవర్గాల్లో కొత్తగా సమన్వయ కర్తలను నియమిస్తామని తెలిపారు.పనితీరు మెరుగుదలకు ఆయన మే వరకు గడువు ఇచ్చారు.ఈ క్రమంలో రాష్ట్రంలో తాజా పరిణామాల్లో సిఎం జగన్ మంత్రివర్గంలో మార్పులతో పాటు,చేర్పులు చేస్తారనే కథనాలు విస్తృతంగా ప్రచారం జరుగుతుంది.ఈ అంశానికి సంబంధించి ఆయన ఇప్పటికే మంత్రులు సిదిరి అప్పలరాజు, తానేటి వనితలతో చర్చించినట్లు సమాచారం. వనితకు శాఖ మార్పు,సిదిరిని స్పీకరును చేసి,స్పీకర్ తమ్మినేనికి మంత్రి పదవి ఇస్తారనే ప్రచారం జరుగుతుంది.ఆదివారం సిఎంవోకి మంత్రి సిదిరి అప్పలరాజును పిలిపించి సిఎం జగన్ మాట్లాడారు.అదే రోజు సిఎం జగన్‌ను కలుసుకున్నారు.సిదిరి మాత్రం మంత్రి వర్గం మార్పులపై తన వద్ద సమాచారం లేదని, మరో విషయంపై సిఎం జగన్‌తో తనతో మాట్లాడారని మీడియాకు తెలిపారు.విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ,మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి మంత్రి వర్గం అంశం సిఎం జగన్ పరిధిలోనిదని స్పష్టం చేసారు. తమకు అటువంటిదేమీ లేదని,ముందస్తు ఎన్నికలు ఊహాగానాలని తెల్చి చెప్పారు. సిఎం జగన్ సోమవారం నిర్వహించే సమావేశంలో మంత్రులు, ఎంఎల్‌ఏల్లో ఎవరి పనితీరు ఎలా ఉందనే అంశంపై కీలక ప్రస్తావిస్తారంటున్నారు.ఈ సమావేశంలోనే ఆయన అన్ని ఊహాగానాలకు తెరదించే అవకాశం ఉంది.

# ఇక పూర్తి స్థాయిలో 'ఫ్యామిలీ డాక్టర్'

నాడు,నేడు కార్యక్రమం కింద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి బోధనాస్పత్రుల వరకు అభివృద్ధి చేపట్టామన్నారు.దాదాపు 13వేల గ్రామీణ/పట్టణ ప్రాంత క్లినిక్‌లు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.ఈ విలేజ్/అర్బన్ క్లినిక్ ప్రతి ఇంటికి కూతవేటు దూరంలో ఉంటాయన్నారు. అవసరమైన అన్ని వైద్యపరీక్షలు జరుగుతాయన్నారు.24గంటలు పాటు పనిచేసే ఈ క్లినిక్‌లో అత్యవసర మందులు అందుబాటులో ఉంటాయన్నారు. అత్యవసర సమయాల్లో సైతం ముందస్తు ప్రాథమిక వైద్యం లభించడమే కాకుండా ఇవి రిఫరల్ ఆస్పత్రులుగా ఉంటాయన్నారు.సమీప ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు(పిహెచ్‌సి) వైద్యులు నిరంతరం వీటిని పర్యవేక్షిస్తారన్నారు. ఆరోగ్యశ్రీలో మరింత సులువుగా వైద్యసేవలు పొందడం గురించి ఎక్కడికక్కడ సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.ఆరోగ్యశ్రీ కింద చికిత్సల సంఖ్యను గణనీయంగా పెంచామన్నారు.వైద్య ఆరోగ్య సేవల విషయంలో క్షేత్రస్థాయి సిబ్బంది కూడా ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పనిచేసే సత్ఫలితాలు సాధించొచ్చన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది ఆరోగ్యశ్రీ రోగులకు అందుతున్న వైద్యంపై ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకుంటుండాలన్నారు. పూర్తిస్థాయిలో పర్యవేక్షణ కొనసాగించాలని చెప్పారు. దీనివల్ల పేద రోగులకు మెరుగైన వైద్యం అందే అవకాశం ఏర్పడుతుందని చెప్పారు. ఆరోగ్యశ్రీ పథకం కోసం దరఖాస్తు చేసుకున్న ఆసుపత్రులకు అనుమతులు ఇచ్చే విషయంలో చాలా జాగ్రత్తగా వుండాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అన్ని సౌకర్యాలు, సిబ్బంది ఉంటేనే అనుమతులు ఇవ్వాలని చెప్పారు. ఆరోగ్యశ్రీ కేసులకు చెల్లింపులు సక్రమంగా జరుగుతున్నాయో లేదో చూసే ఆడిట్ కూడా ఎప్పటికప్పుడు పూర్తిస్థాయిలో జరగాలని చెప్పారు. ఆరోగ్యశ్రీ పథకంలో అందుబాటులో ఎవరయినా ప్రభుత్వ దృష్టికి రోగులు తీసుకొచ్చేలా మనం టోల్ ఫ్రీ నంబరును అందుబాటులోకి తీసుకురావాలని, ఈ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎ గతంలో ఎవ్వరికైనా జబ్బు చేసే భయం ఉండేదన్నారు.ఇప్పుడా భయంలేదన్నారు.జగనన్న మాతో ఉన్నాడు,ఆరోగ్యశ్రీ,ఆరోగ్య ఆసరాలో సాయం అందుతుందనే నమ్మకం ప్రజల్లో ఏర్పడిందన్నారు.తొమ్మిది రకాల దీర్ఘకాల వ్యాధులతో బాధపడే వారికి నెలకు రూ.మూడు నుంచి రూ.10వేలు ఆర్థిక చేయూతను అందిస్తున్నట్లు తెలిపారు.కుష్ఠురోగులకు నెలకు రూ.మూడు వేలు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.,బోదకాలు,పక్షవాతం, గుండె ఆపరేషన్, కిడ్నీ మార్పిడి, తలసేమియా,డయాలసిస్ రోగులు,హీమోఫీలియా బాధితులకు నెలకు రూ.ఐదు వేలనుంచి రూ.10వేలు ఫించను వాలంటీర్ల ద్వారా పంపిస్తున్నామన్నామని తెలిపారు.ఎ క్యాన్సర్ వ్యాధిని పూర్తి స్థాయిలో నియంత్రించే దిశలో రాష్ట్రంలో వైద్యసేవలను విస్తరిస్తున్నామని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. ఆరోగ్యశ్రీలో వైద్యం చేయించుకున్న రోగికి,వైద్యులు సూచించినంత కాలం రోజుకు రూ.225 చొప్పున,నెలకు రూ.ఐదువేలు గరిష్ఠంగా ప్రభుత్వం ఆర్థిక చేయూతను అందిస్తుందన్నారు ప్లో కొత్తగా ఏర్పాటు చేసే 16 వైద్యకళాశాలల్లో కలిపి మొత్తం 27 మెడికల్ కళాశాలల్లోను క్యాన్సర్ నివారణకు రెండేసి చొప్పున లైనాక్ మిషన్ ఉండే విధంగా ఉండేలా బ్లూప్రింట్ సిద్ధం చేయాలన్నారు.వీటితో పాటుగా పార్వతీపురం మన్యం జిల్లాలో వైద్యకళాశాల ఏర్పాటు చేయాలన్నారు.ఎ.ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా కార్యక్రమాలతో పాటుగా గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి ముంగిటికే వైద్య సేవలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.ఆరోగ్య శ్రీ ద్వారా ప్రతి నెలా రూ.270కోట్ల వరకు వ్యయం చేస్తున్నామన్నారు.ఆరోగ్య ఆసరా కింద నెలకు కనీసం రూ.37కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు, ఆరోగ్యశ్రీ పరిధిలో ఆరోగ్యమిత్రలు బాధ్యతగా వ్యవహరించాలన్నారు,నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో వారికి కేటాయించిన శిబిరాల్లో కచ్చితంగా ఉండి పథకం పరిధిలో నమోదులు సరిగ్గా చేయాలన్నారు.సేవల అందుతున్న తీరు పరిశీలన చేయాలన్నారు.ఆస్పత్రుల్లో జరిగే ఈ ఏ ప్రసవానికైనా తల్లికి రూ.5వేలు ఆరోగ్య ఆసరా కింద ఇస్తామన్నారు.సహజ ప్రసవమైనా,సిజేరియనైనా తల్లి సంరక్షణ కోసం ఈ మొత్తం ఇస్తామన్నారు.రక్తహీనత సమస్య ఉన్న యువతులు.బాలింతలకు బి-12 సబ్ లింగ్యువల్ ట్యాబ్‌లెట్లు ఇస్తామన్నారు.ఇందుకు ప్రత్యేక కార్యచరణను చేపట్టినట్లు మాత్రలను పంపిణీ చేసేందుకు ప్రత్యక్ష ప్రణాళికను అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.



ఆదివారం మంగళగిరిలో లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రశాంత్ కుమార్ మిశ్రా

# నేటి నుంచి కొత్త జిల్లాల చిరునామాతో ఆధార్‌కార్డులు

**విజయవాడ,ఏప్రిల్2, ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామ/వార్డు సచివాలయాల్లో సోమవారం నుంచి కొత్త జిల్లాల చిరునామాతో ఆధార్‌కార్డులను జారీ చేస్తారు. ఇందుకు అనుగుణంగా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసారు. రాష్ట్రంలో కొత్త జిల్లాలు ఏర్పడిన తరువాత ఆ చిరునామాతో ఆధార్ జారీ చేయడానికి సాంకేతికంగా పలు ఇబ్బందులు తలెత్తాయి.భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ(యూఐడీఏఐ) సూచించిన ఫార్మెట్‌లో కొత్త ఆధార్‌కార్డుల జారీకి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఈ ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా క్యూఆర్‌కోడ్‌తో కూడిన ధృవీకరణ పత్రాలు జారీ చేయాలని నిర్ణయించారు. ఈ ధృవీకరణ పత్రాలపై సంబంధిత వ్యక్తి ఫోటో,దానిపై గ్రామ,వార్డు రెవెన్యూ అధికారుల సంతకం, సచివాలయం స్టాంప్ ముద్ర వేసి అందజేయనున్నట్లు గ్రామ,వార్డు సచివాలయ శాఖ అధికారులు వెల్లడించారు. ఆధార్ జారీకి ఉద్దేశించిన పోర్టల్‌లో కొత్త జిల్లాల పేర్లను చేర్చినట్లు యూఐడీఏఐ హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ పి.సంగీత ఎపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డికి లేఖ రాసినట్లు సమాచారం.సచివాలయాలతో పాటు మీ సేవ కేంద్రాల్లోను ఆధార్‌కార్డులను చిరునామా మార్చుకునే అవకాశం కూడా ఉన్నట్లు సమాచారం.

# సంక్షేమ పథకాలు మహిళలకే ఎక్కువ

కలకు, రైతులకు ఎన్నో హామీలిచ్చి వాటిని నెరవేర్చకుండా డబ్బులు దుర్వినియోగం చేశారని ఆయన విమర్శించారు. మహిళల పక్షపాతిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రాష్ట్రంలో అమలౌతున్న సంక్షేమ పథకాల్లో అధికంగా మహిళలకే మంజూరు చేయడం అందుకు నిదర్శనమన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్సీపీ విజయం సాధించేలా మహిళలు రథసారథులుగా నిలవాలని ఆయన కోరారు. ప్రజలకు అందించే సంక్షేమ పథకాల్లో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అమలౌతున్నాయంటే అందుకు కారణం మహిళలేనని 2019లో జగన్‌కు మీరు ఓటు వేసి అధికారం ఇవ్వడం వల్లనే చేయగలుగుతున్నారన్నారు. మేలు చేసే ప్రభుత్వానికి మహిళలంతా మద్దతుగా నిలవాలని ఆయన కోరారు. అక్కచెల్లెల్లు అండగా ఉంటారని ముఖ్యమంత్రి జగన్ విశ్వసిస్తున్నారని ఆయన నమ్మకాన్ని మహిళలంతా నిలబెట్టాలని ఆయన కోరారు. ప్రతీ అర్హుడకు ప్రభుత్వ పథకం అందేలా ముఖ్యమంత్రి జగన్ ఉద్దేశ్యమని అదే ఆశయంతో పథకాలను అందించడం జరుగుతోందని దీనిని ఓర్వలేని చంద్రబాబునాయుడు లేనిపోని విమర్శనలు చేయడం సిగ్గుచేటన్నారు. సమాజంలో మీరంతా సంతోషంగా జీవించాలన్నదే వైఎస్సార్సీపీ సిద్ధాంతమని జగన్ అచరించి చూపిస్తున్నారన్నారు. నిరుపేద పిల్లలు ధనవంతుల పిల్లల మాదిరిగానే చదువుకోవాలనే ఉద్దేశ్యంతో అందుకు తగిన సౌకర్యాలు కల్పిస్తూ అమ్మఒడి పథకంతో జగన్ ప్రభుత్వం తల్లి ఖాతాలో పది వేలు జమ చేస్తుందన్నారు. కార్పోరేట్ పాఠశాలలకు ధీటు ప్రభుత్వ పాఠశాలను నాడు నేడు పథకంతో ఆధునీకరణ చేసి విద్యార్థులు భవిష్యత్‌కు ముఖ్యమంత్రి జగన్ బాసటగా నిలిచారన్నారు. అనంతరం 2040 పొదుపు సంఘాల్లో 22122మంది మహిళలకు వైఎస్సార్ అసరా 3వ విడత ద్వారా రూ.18,01,49,506 చెక్కును మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపి బెల్లాన చంద్రశేఖర్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్, ఎంపిపి పిన్నింటి రజిని, జెడ్పీటీసీ టొంపల సీతారాం, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

# రాహుల్ అప్పీలు

ఎనిమిదేళ్లపాటు ఎన్నికల్లో పోటీచేయకుండా అనర్హుడిగా పరిగణింప బడతారు. బిజెపి ఎమ్మెల్యే, గుజరాత్ మాజీ మంత్రి పూర్ణేష్‌మోడీరాహుల్ కోలార్‌లోచేసిన వ్యాఖ్యలపై సూరత్‌కోర్టులో దావావేసారు. దొంగలందరికీ మోడీ ఇంటిపేరే ఉంటుందేమోనని చేసిన వ్యాఖ్యలు మొత్తం ఒబిసి సమాజాన్ని కించ పరిచారన్న ప్రచారం బిజెపితెరపైకి తెచ్చింది. గాంధీ తరపున వాదించిన న్యాయవాది కోర్టులో తన వాదనలు విని పిస్తూ ఈ కేసులో కోర్టు విచారణ మొదటినుంచి తప్పుల తడకగానే నడిచిందని వాదించారు. రాహుల్‌గాంధీ తన ప్రసంగంలో మోడీని లక్ష్యంగాచేసుకుని రాజకీయ విమర్శలుచేసారే కానీ పూర్ణేష్‌మోడీని కాదని వాదనలు వినిపించారు.

ఇదిలా ఉంటే అనర్హత వేటుపడిన మరుసటిరోజే రాహుల్‌గాంధీ తన నివాసం ఖాళీచేయాలని లోక్‌సభ సెక్రటేరియట్‌నోటీసులు పంపించింది. కాంగ్రెస్‌పార్టీ ఇదంతా బిజెపి కుట్రేనని, అదాని అంశంపై ప్రశ్నిస్తున్న రాహుల్‌ను సైలెంట్ చేయాలన్న కుట్రతోనే ఈకేసునమోదుచేసారని దేశవ్యాప్త ప్రచారానికి తెరతీసింది.

# నేటి నుంచి టెన్త్ పరీక్షలు

నియమించారు. పరీక్షా కేంద్రాల వద్ద నో మొబైల్ జోన్‌గా ప్రకటించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు అందుబాటులో మంచినీటి సదుపాయం వుంటుంది. ప్రతి కేంద్రంలో ఆరోగ్య కార్యకర్త అందుబాటులో ఉంటారు.ఇక విద్యార్థులు సెల్‌ఫోన్, స్మార్ట్ పరికరాలు మొదలైనవి ఇన్విజిలేటర్లు కూడా తీసుకుని రాకూడదన్నారు. పరీక్షలు జరిగే రోజున పరీక్షా కేంద్రాలు నిర్వహించే పాఠశాలలకి సెలవు ఉంటుంది.పరీక్షల నిర్వహణకి 800ల స్క్వాడ్‌లు ఏర్పాటు చేసారు,అంతేకాకుండా పరీక్షా కేంద్రాల పరిధిలో తనిఖీలుంటాయి.

# వైఎస్సార్సీపీలో అంతర్మథనం!

కీలక నేతలతో సిఎం జగన్ సమావేశమై పార్టీ పటిష్టత కోసం నేతలకు దిశానిర్దేశం చేయనునట్లు సమాచారం. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీ మరల అధికారంలోకి రావాలంటే పార్టీ అధినేత, సిఎం జగన్ రంగంలోకి దిగి పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు నియోజకవర్గ ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలతో స్వయంగా మాట్లాడటం, అసంతృప్తులను బుజ్జగించటంతో పాటు ప్రజల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ నిత్యం ప్రజల్లో ఉండే విధంగా సిఎం జగన్ ప్రణాళికలు రూపొందించుకోవాల్సిన అవసరం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఇస్రో హెలికాప్టర్ ప్రయోగం సక్సెస్

ల్యాండింగ్ మిషన్ (ఆర్‌ఎల్‌విఎల్‌ఇఎక్స్) మిషన్‌ని చిత్రదుర్గలోని ఏరోనాటికల్ టెస్ట్ రేంజ్ (ఎటిఆర్)లో నిర్వహించారు. భారత వైమానిక దళానికి చెందిన చినూక్ హెలికాప్టర్ ద్వారా ఉదయం 7.10 గంటలకు ఆర్‌ఎల్‌వి టేకాఫ్ అయ్యింది. 4.5 కిలోమీటర్ల ఎత్తుకు ఎగిరిన తర్వాత కంప్యూటర్ కమాండ్ ఆధారంగా ముందుగా నిర్ణయించిన పిల్‌బాక్స్ పారామీటర్లను వినియోగించి ఆర్‌ఎల్‌వి గాలి నుంచి క్షేమంగా ల్యాండ్ అయ్యింది. ఆర్‌ఎల్‌వి దిగే సమయాన ప్రాంతం, వేగం, ఎత్తు వంటి వాటిని సరి చూసుకున్నారు.

**నవంబర్‌లోనే జరగాల్సిన ప్రయోగం**

వాస్తవానికి ఈ ప్రయోగం గత ఏడాది నవంబర్‌లో నిర్వహించడానికి ఇస్రో శాస్త్రవేత్తలు సంసిద్ధమయ్యారు. అయితే వివిధ కారణాలతో ఎప్పటికప్పుడు ఇది వాయిదా పడింది. ఒకసారి ప్రయోగించిన రాకెట్‌లోని పరికరాలు సేకరించి మళ్లీ మరో రాకెట్ తయారు చేసుకోవడానికి ఇటువంటి ఆర్‌ఎల్‌వి ప్రయోగాలు ఉపయోగపడతాయని శాస్త్రవేత్తల నమ్మకం. దీనిద్వారా రాకెట్ల తయారీలో ఖర్చు తగ్గించుకోవడం, సమయం వృధా కాకుండా ఉండటం వల్ల ఇస్రోకు మేలవుతుందని అంచనా వేశారు. 2016లోనే శ్రీహరికోట నుంచి ఆర్‌ఎల్‌విటిడి పేరుతో ఒక ప్రయోగం విజయవంతంగా నిర్వహించారు. అప్పట్లో ఆ పరికరం క్షేమంగా సముద్రంలో పడిన తర్వాత షిప్‌ల ద్వారా భూమికి చేరవేశారు. ఇప్పుడు ఏకంగా హెలికాప్టర్ ద్వారా ఆకాశంలోకి పంపించి అక్కడి నుంచి రన్‌వే ల్యాండింగ్ నిర్వహించారు. హెలికాప్టర్, ఆర్‌ఎల్‌వి పరికరం, రన్‌వే ఏర్పాటు, పారాచూట్ల సేకరణ వంటి కార్యక్రమాలను సిద్ధం చేసుకొని వాతావరణాన్ని అంచనా వేసి ఆదివారం ఈ ప్రయోగం చేపట్టారు. ఈ హెలికాప్టర్ ప్రయోగంలో ఎటువంటి కదుపులు లేకుండా, పేలకుండా భద్రంగా దిగిన కారణంగా ఇది విజయవంతమైనట్లు ప్రకటించారు. ఇండియన్ స్పేస్ షటిల్‌గా కూడా శాస్త్రవేత్తలు ఈ ప్రయోగాన్ని అభివర్ణిస్తున్నారు. భవిష్యత్‌లో మానవ సహిత ప్రయోగాలకు సైతం ఇటువంటి పరికరాల అవసరం ఉందని, అంతరిక్షం నుంచి మనుషులను క్షేమంగా కిందికి తీసుకురావడానికి ఉపయోగపడుతుందని చెప్తున్నారు.

ఈ హెలికాప్టర్ ప్రయోగంపై షార్ శాస్త్రవేత్తలు ఆసక్తి కనబరిచారు. పునర్వినియోగ రాకెట్ల పరిశోధనలు షార్ నుంచి గతంలో ఎన్నో జరిగి ఉన్నాయి. గత 20 ఏళ్లుగా ఇస్రో శాస్త్రవేత్తలు వీటి మీద దృష్టి కేంద్రీకరించి ఉన్నారు. ఈ ప్రయోగాత్మక పరికరం చాలా చక్కగా విజయవంతంగా జరిగినట్లు ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ప్రకటించారు. అన్నీ నిర్దేశించిన విధంగా ప్రయోగం విజయవంతం చేశామన్నారు. ఇటువంటివి కొనసాగించే అవకాశాన్ని కూడా ఆయన చెప్పారు. మనకు సొంత రీయూజబుల్ రాకెట్ తయారయ్యే రోజు ఎంతోకాలంలో లేదని ఆయన అంటూ, ఇందుకు కష్టపడిన శాస్త్రవేత్తల బృందాన్ని అభినందించారు.

# ముంచుకొస్తున్న ముసురు

ల్తూరు మండలాల్లో ఏప్రిల్ రెండో పక్షంలో వరి కోతకు వస్తుంది. ఆదివారం మధ్యాహ్నాం నుంచి ఈదురు గాలులు మొదలవ్వడం కొన్ని చోట్ల వరి నేల మీద పడటం మొదలైంది. వాతావరణంలో వస్తున్న మార్పుల వల్ల వరి కోతలు అయ్యే వరకు రైతుల గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయి. డెల్టాలో గత ఏడాది సార్వా వరదల కారణంగా దాదాపు ఆరు మండలాల్లో నూరు శాతం లేకుండాపోయింది. కొన్ని మండలాల్లో పాక్షికంగా ఉండగా, మిగతా చోట్ల పంట పండినా లాభం లేకుండాపోయింది. చివరకు దాళ్వా పంటపై పూర్తి ఆశలు పెట్టుకొని అప్పులు చేసి సాగు చేస్తే అకాల వర్షాలు రైతుకు శాపంగా మారాయి. మార్చి రెండో పక్షంలో కురిసిన వర్షంతో తెగుళ్లు పెరగగా, ఇప్పుడు కురుస్తున్న వర్షాలతో మొత్తం పంట ప్రమాదం వాటిల్లే పరిస్థితి ఏర్పడింది. వాతావరణ శాఖ హెచ్చరిక మేరకు ఏప్రిల్ మొదటి వారంలో భారీ వర్ష సూచన చెబుతున్నారు. దీనికి తోడు ఏప్రిల్ రెండో పక్షంలో తుపాను ఉందని ఇప్పటికే సమాచారాన్ని అందించారు. ఒకవైపు వరి, మరో వైపు ఉద్యాన పంటలకు అకాల వర్షాలు చాలా నష్టాన్ని తెచ్చిపెడుతున్నాయి. ఏజెన్సీలో మొక్కజొన్న, పొగాకు పంటలకు నష్టం వాటిల్లగా నూజివీడు, భీమవరం, నర్సాపురం మండలాల్లో మామిడి తోటలకు తీరని నష్టం వాటిల్లింది. సీజన్‌లో పచ్చళ్లకు మామిడి పండ్లకు కూడా కొరత ఏర్పడుతుందని భావిస్తున్నారు. జీడి తోటలకు వర్షం చేటు కలిగించింది. పలు మండలాల్లో అరటి తోటలకు నష్టం ఏర్పడింది. వర్షాలు వదలకపోతే వానాకాలం ముందే వచ్చిందా? అనే అనుమానాన్ని, ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా, వరి ధాన్యం మిల్లర్లకు పంపేందుకు కోటికి పైగా గన్నీ బ్యాగ్‌లు సిద్ధం చేస్తున్నారు. డెల్టాలో 13 లక్షలకు పైగా మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని మార్కెట్ చేయాల్సి ఉంది. రైతుల్లో ప్రభుత్వం ఏ మేరకు ధాన్యం కొంటుంది ? ఆ డబ్బులు ఎప్పటికి ఖాతాలో పడతాయి ? అనే భయం గుండెల్లో నెలకొనగా మరో వైపు పిడుగులతో కూడిన వర్షాలతో అసలు ధాన్యాన్ని గట్టుకు తేగలమా ? అనే ఆందోళన రోజు రోజుకు పెరుగుతుంది. సాగు ముందు నుంచి కూడా చాలా సమస్యలతో ఇంత వరకు వచ్చింది. పంట చేతికొచ్చే సమయంలో మబ్బులు కమ్ముకొస్తున్నాయి.

## వారం - వర్జ్యం

**3-4-2023 సోమవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
చైత్ర మాసం, శుక్ల పక్షం, కార్తి రేవతి
త్రయోదశి పూర్తి; మఖ ఉ.07-03
వర్జ్యం సా.03-49 ల 05-34
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగాభివృద్ధి ఆశాజనకం. విహార యాత్రలు చేస్తారు.

**వృషభం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. కుటుంబ సౌఖ్యం.

**మిథునం:** సామాన్యంగా ఉంటుంది. మానసిక అలసటకు లోనవుతారు.

**కర్కాటకం:** వ్యాపారులకు నిరాశాజనకంగా గడుస్తుంది. మానసిక భయం.

**సింహం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు.

**కన్య:** ఆరోగ్య సమస్యలుంటాయి. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

**తుల:** నూతన వస్తువులు కొనుగోలు. కుటుంబ సమస్యలు తీరుతాయి.

**వృశ్చికం:** వృత్తి ఉద్యోగస్తులకు లాభం. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**ధనుస్సు:** బంధువులను కలుసుకుంటారు. కుటుంబ సౌఖ్యం. ఉద్యోగం లభిస్తుంది.

**మకరం:** రుణాలు చేస్తారు. శుభ కార్యాలకు హాజరవుతారు.

**కుంభం:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. బ్యాంకు రుణాలు తీరుస్తారు.

**మీనం:** రుణాలు చేయాల్సి వస్తుంది. శుభ కార్యాలకు హాజరవుతారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

**SINGAM KUIL BLUE SUNDAY**
DrawDate on:02/04/23

DAY - SINGAM SERIES Dr No:180
1st Prize Rs.100000/- 968915
2nd Prize Rs.7000/- 68333
3rd Prize Rs.3500/-
05328 22902 27737 57449 67511
71194 79234 85426 90914 92320
4th Prize Rs.200/-
0871 3904 4196 4738 6625 6745 6804
7568 8513 9450
5th Prize Rs.100/-
1535 1742 1857 1970 2663 2859 6287
7431 7764 9416
6th Prize Rs.50/-
0240 2284 3255 4282 5381 7309 9295
0550 2294 3391 4292 5405 7344 9421
0599 2388 3408 4380 5455 7454 9496
0777 2444 3429 4384 5820 7714 9506
0941 2467 3460 4557 6120 7791 9570
1123 2477 3583 4575 6209 7912 9678
1231 2509 3704 4774 6407 7992 9710
1382 2604 3727 4899 6607 8012 9721
1487 2679 3820 4987 6686 8156 9945
1922 2771 3821 4997 6748 8169 9958
2035 2858 3853 5140 6802 8170
2097 2876 3891 5148 6812 8500
2149 2937 4082 5191 6819 8533
2203 3190 4112 5277 6975 8819
2281 3209 4176 5278 7002 9052

DAY - KUIL SERIES Dr No:180
1st Prize Rs.100000/- 583271
2nd Prize Rs.7000/- 12478
3rd Prize Rs.3500/-
04301 12957 22505 36343 42124
59332 64963 84557 89175 91581
4th Prize Rs.200/-
0718 1979 3217 3956 4911 4972 5424
5778 8606 8685
5th Prize Rs.100/-
1271 3106 4051 4713 4967 5286 7806
8653 9323 9476
6th Prize Rs.50/-
0127 1524 3476 5130 6539 7775 9405
0197 1664 3965 5202 6690 7778 9445
0250 1779 3981 5272 6834 7798 9659
0275 1868 4227 5378 6896 7808 9660
0476 2069 4231 5432 6899 7964 9694
0507 2091 4354 5587 6945 7999 9697
0820 2231 4439 5746 6988 8120 9718
1073 2238 4445 5974 7182 8184 9809
1083 2324 4581 6042 7507 8232 9895
1107 2379 4704 6082 7591 8413 9913
1116 2457 4731 6083 7637 8445
1302 2566 4741 6114 7642 8809
1347 2675 4876 6193 7649 8907
1350 2941 4920 6284 7727 9006
1495 3214 5125 6504 7738 9092

**ROSA DEAR SILVER SUNDAY**
DrawDate on:02/04/23

DAY - ROSA SERIES Dr No:180
1st Prize Rs.100000/- 758459
2nd Prize Rs.7000/- 04432
3rd Prize Rs.3500/-
00662 20655 26300 29003 42935
50205 50341 83070 89237 91472
4th Prize Rs.200/-
0682 1833 2624 3232 3462 6488 7016
8561 9016 9938
5th Prize Rs.100/-
0161 2144 2582 2783 4154 5076 5189
5447 6469 9872
6th Prize Rs.50/-
0048 1367 3060 4465 5446 6907 8402
0049 1810 3142 4533 5487 6992 9056
0137 1853 3272 4557 5679 7379 9140
0143 1966 3273 4593 5682 7473 9604
0215 2091 3392 4669 5708 7527 9658
0277 2232 3421 4702 6045 7592 9711
0644 2302 3480 4782 6075 7620 9806
0703 2486 3548 4790 6140 7705 9812
0712 2545 3556 4823 6253 7759 9933
0750 2720 3644 4884 6314 7988 9947
1081 2822 3991 4925 6329 8015
1126 2915 3996 5166 6340 8038
1133 2945 4132 5235 6703 8135
1239 2970 4232 5237 6736 8383
1243 3012 4239 5398 6799 8397

DAY - DEAR SERIES Dr No:180
1st Prize Rs.100000/- 378864
2nd Prize Rs.7000/- 88842
3rd Prize Rs.3500/-
13364 25912 40187 47853 59655
69659 74767 79135 83445 95087
4th Prize Rs.200/-
1217 4480 4573 5086 5473 6400 6496
6727 6976 8702
5th Prize Rs.100/-
0870 1189 2786 3537 4503 4842 6333
6696 7224 9525
6th Prize Rs.50/-
0018 1851 3673 4742 6131 7443 8943
0146 1896 3688 4958 6310 7625 9033
0297 2102 3968 4965 6544 7696 9237
0310 2251 3982 4975 6665 7730 9266
0454 2291 4071 5054 6736 7731 9333
0531 2333 4102 5084 6780 7803 9397
0690 2459 4104 5199 6844 8029 9605
0816 2607 4230 5254 7049 8125 9611
0823 2710 4285 5262 7092 8241 9759
0947 2835 4370 5397 7118 8549 9843
1227 2902 4406 5496 7342 8581
1445 3202 4454 5636 7352 8610
1585 3349 4467 5751 7365 8756
1794 3375 4694 5820 7389 8852
1830 3618 4727 5829 7408 8877

**THANGAM VAIRAM EFFORT SUNDAY**
DrawDate on:02/04/23

DAY - THANGAM SERIES Dr No:180
1st Prize Rs.100000/- 283938
2nd Prize Rs.7000/- 35846
3rd Prize Rs.3500/-
08107 39464 48461 58218 58338
62216 88354 91319 91449 97024
4th Prize Rs.200/-
1304 2423 4091 6259 6948 7490 8235
8694 8878 9732
5th Prize Rs.100/-
1341 2474 2763 4699 4741 4809 5182
7355 8239 8734
6th Prize Rs.50/-
0073 1392 2717 5011 6071 7785 9285
0112 1419 2820 5098 6171 7932 9298
0240 1613 3106 5195 6337 8046 9576
0320 1767 3144 5198 6407 8196 9646
0359 1786 3316 5211 6477 8220 9828
0425 1854 3536 5245 6586 8477 9840
0453 1934 3583 5318 6953 8701 9894
0597 1944 3776 5413 6980 8720 9928
0697 2022 3823 5449 7000 8835 9954
0799 2128 4153 5577 7195 8840 9960
0976 2129 4193 5601 7249 8940
1038 2253 4209 5764 7313 8986
1108 2353 4408 5840 7501 9069
1128 2434 4529 5900 7547 9129
1288 2597 4810 5976 7765 9228

DAY - VAIRAM SERIES Dr No:39
1st Prize Rs.50000/- 864392
2nd Prize Rs.7000/- 14420
3rd Prize Rs.3500/-
05079 09046 12231 18240 24842
30100 47289 60172 70392 75166
4th Prize Rs.200/-
1506 4615 4687 6685 6948 6982 7225
7290 7717 7830
5th Prize Rs.100/-
0658 0725 1850 2594 2981 3050 5181
5894 8182 9416
6th Prize Rs.50/-
0045 1560 3024 4588 6557 7577 9296
0081 1575 3100 4722 6636 7641 9359
0104 1586 3161 4892 6721 7655 9417
0147 1746 3235 5056 6738 7685 9501
0370 1786 3258 5141 6815 7686 9562
0546 1804 3426 5287 6891 7773 9607
0561 1900 3483 5351 6957 7950 9778
0664 1953 3768 5372 7011 7983 9783
0733 2088 3840 5563 7026 8165 9785
1061 2386 3845 5859 7037 8253 9844
1105 2404 3965 5985 7099 8466
1140 2424 4098 6255 7100 8705
1347 2498 4172 6335 7191 8855
1499 2787 4377 6357 7216 9095
1520 2803 4527 6460 7287 9191

**NALLANERAM MANI EFFORT SUNDAY**
DrawDate on:02/04/23

DAY - NALLANERAM SERIES Dr No:180
1st Prize Rs.50000/- 641927
2nd Prize Rs.7000/- 55796
3rd Prize Rs.3500/-
17804 24949 37108 44838 64760
65517 66494 74352 83828 98834
4th Prize Rs.200/-
0747 3768 4879 5305 5820 6219 6370
8801 9620 9850
5th Prize Rs.100/-
0939 2675 3865 4905 5070 5130 8259
8975 9004 9788
6th Prize Rs.50/-
0016 1256 2918 4331 5687 7579 8751
0264 1447 2974 4333 5725 7609 8788
0354 1552 3006 4403 5763 7644 8793
0411 1764 3150 4529 5842 7819 8929
0421 1849 3386 4642 5871 7843 8995
0434 1992 3458 4708 5905 8009 9035
0624 2068 3728 4982 6189 8034 9113
0652 2075 3795 5227 6345 8231 9365
0715 2164 3809 5242 6511 8255 9609
0782 2224 3866 5316 6597 8279 9721
0936 2319 3869 5381 6964 8342
0971 2370 3906 5446 7129 8356
1065 2584 4017 5506 7168 8487
1122 2671 4050 5553 7251 8561
1195 2878 4300 5599 7445 8613

DAY - MANI SERIES Dr No:39
1st Prize Rs.50000/- 393815
2nd Prize Rs.7000/- 25838
3rd Prize Rs.3500/-
09768 23420 30227 43997 47305
50051 50896 52900 77667 81061
4th Prize Rs.200/-
1740 1809 2045 2057 2438 3195 7215
7670 8119 8286
5th Prize Rs.100/-
0635 1315 1660 5980 6515 7008 8058
9085 9532 9924
6th Prize Rs.50/-
0021 2013 3596 4461 6010 7015 8394
0049 2052 3942 4554 6031 7022 8685
0117 2245 3964 4714 6057 7079 8694
0163 2248 4148 4908 6161 7152 8828
0204 2312 4178 4941 6231 7188 9113
0371 2633 4242 5080 6335 7480 9217
0436 2727 4254 5295 6336 7754 9337
0440 2746 4262 5304 6584 7867 9430
0735 2843 4341 5376 6653 7922 9649
0796 2896 4348 5440 6747 7950 9797
0810 3074 4357 5525 6810 8013
0906 3320 4364 5600 6834 8109
1067 3362 4380 5607 6879 8191
1778 3365 4426 5916 6930 8289
1814 3453 4436 5958 7012 8388

**KUMARAN VISHNU THUNDER SUNDAY**
DrawDate on:02/04/23

DAY - KUMARAN SERIES Dr No:180
1st Prize Rs.50000/- 934258
2nd Prize Rs.7000/- 55443
3rd Prize Rs.3500/-
04245 13664 43649 53490 57594
57596 58036 66094 70984 99431
4th Prize Rs.200/-
0193 0980 1070 2201 3411 3890 6847
7395 8893 8968
5th Prize Rs.100/-
1736 2070 3358 3579 3650 5868 5923
6620 7767 9338
6th Prize Rs.50/-
0095 0825 2803 4108 5824 7157 8757
0133 0846 2856 4134 5828 7546 8763
0237 0959 2971 4188 5836 7614 8801
0307 1092 3179 4516 5882 7688 8908
0323 1107 3249 4580 6160 7717 8913
0479 1152 3446 4702 6179 8068 8944
0484 1157 3482 4825 6385 8085 9033
0538 1550 3648 4833 6464 8289 9495
0555 2153 3706 5285 6502 8322 9902
0602 2168 3743 5331 6515 8336 9931
0617 2331 3746 5359 6569 8342
0652 2342 3747 5437 6633 8348
0733 2475 3825 5570 6647 8383
0775 2625 4018 5604 6760 8588
0780 2794 4065 5668 6853 8724

DAY - VISHNU SERIES Dr No:180
1st Prize Rs.50000/- 468976
2nd Prize Rs.7000/- 38491
3rd Prize Rs.3500/-
13712 19945 34206 34718 53180
58073 64190 66415 85894 99583
4th Prize Rs.200/-
2084 2301 3995 4699 5526 6143 7580
8841 9205 9937
5th Prize Rs.100/-
1556 2196 2343 3229 4475 5183 5661
5949 7405 9262
6th Prize Rs.50/-
0002 1187 2384 4174 5664 7261 9181
0025 1199 2494 4235 5736 7315 9203
0092 1213 2599 4490 5899 7522 9284
0207 1284 2995 4722 5900 7548 9373
0268 1417 2998 4858 6196 7769 9492
0333 1437 3128 4871 6225 7904 9550
0514 1692 3130 4874 6241 7932 9598
0543 1762 3151 4940 6301 8412 9687
0673 1830 3383 5053 6361 8561 9873
0688 1836 3713 5245 6431 8847 9970
0695 1923 3781 5319 6540 8857
0803 1980 3861 5489 6754 8876
0888 2179 3863 5498 6946 9036
1039 2245 3901 5556 7009 9158
1109 2352 3908 5615 7123 9165

**SWARNALAXMI LION RUBY SUNDAY**
DrawDate on:02/04/23

SWARNALAXMI SERIES Dr No:180
1st Prize Rs.50000/- 258354
2nd Prize Rs.7000/- 96458
3rd Prize Rs.3500/-
15764 24784 32423 45895 53798
56088 64409 74261 80943 89456
4th Prize Rs.200/-
0122 1309 1813 3738 6121 6588 6668
7110 8040 9311
5th Prize Rs.100/-
1857 3234 4589 4794 4847 4861 6884
7665 9155 9182
6th Prize Rs.50/-
0149 1376 3312 5264 6361 7859 9161
0209 1514 3399 5291 6480 7924 9295
0297 1525 3455 5293 6652 8114 9416
0385 1910 3470 5388 6849 8139 9429
0455 2040 3617 5510 6854 8272 9499
0628 2059 3818 5580 6858 8552 9646
0660 2090 4045 5590 7086 8593 9787
0695 2349 4331 5660 7095 8689 9829
0713 2475 4459 5726 7115 8710 9909
0783 2514 4547 5838 7137 8867 9973
0900 2740 4606 6057 7219 8877
1155 3034 4711 6089 7353 8884
1165 3155 4833 6108 7392 8975
1338 3196 5001 6155 7491 9002
1343 3231 5192 6233 7624 9041

DAY - LION SERIES Dr No:39
1st Prize Rs.50000/- 824179
2nd Prize Rs.7000/- 48947
3rd Prize Rs.3500/-
13645 28528 31568 42268 51321
67752 72383 84507 96504 98535
4th Prize Rs.200/-
1043 1489 1558 3438 5340 5351 5841
6641 6804 9391
5th Prize Rs.100/-
0496 4258 5591 5864 7232 7672 8027
8460 8465 8512
6th Prize Rs.50/-
0082 1256 2670 3932 6547 7596 8992
0139 1259 2839 4017 6711 7769 9092
0141 1290 2946 4397 6725 7835 9110
0321 1292 3221 4494 6729 7876 9420
0360 1394 3238 4533 6805 7892 9512
0471 1508 3286 4545 6851 7978 9680
0579 1581 3330 4734 6866 8053 9743
0607 1610 3401 4748 7033 8159 9892
0740 1664 3564 4900 7071 8227 9918
0888 1668 3576 5234 7166 8327 9922
0905 2032 3638 5437 7261 8411
0934 2307 3646 6042 7271 8470
1107 2332 3753 6162 7293 8894
1148 2407 3754 6342 7433 8896
1229 2568 3879 6479 7465 8945

# అరసవిల్లి చేరుకున్న అమరావతి రైతుల పాదయాత్ర



## సూర్యభగవానునికి మొక్కులు తీర్చుకున్న రైతులు

## వైఎస్‌జగన్ మొండివైఖరి విడనాడాలంటూ నినాదాలు

## బ్రహ్మరథం పట్టిన జిల్లా టిడిపి శ్రేణులు, అభిమానులు

**శ్రీకాకుళం, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** రాష్ట్ర వికేంద్రీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన అమరావతి రైతుల పాదయాత్ర శ్రీకాకుళం జిల్లా అరసవిల్లి చేరుకుంది. ఆదివారం అమరావతి రైతులు పాదయాత్రగా రథంతో వచ్చి అరసవల్లి సూర్యభగవానుని దర్శించుకుని రైతు కుటుంబాలు, మహిళలు తమ మొక్కులు తీర్చుకున్నారు. జై అమరావతి, జైజై అమరావతి అంటూ సూర్యనారాయణ స్వామి దేవాలయం ఎదుట నినదించి తమ గోడును స్వామివారికి చెప్పుకున్నారు. ఏకైక రాజధాని అమరావతి లక్ష్యంగా గత ఏడాది సెప్టెంబర్ ఒకటిన అమరావతి నుండి అరసవిల్లి వరకు రైతుల మహాపాదయాత్రను ప్రారంభించిన సంగతి విదితమే. అనివార్య కారణాలవల్ల గత ఏడాది అక్టోబర్ 23న పాదయాత్ర నిలిచిపోయింది. తాజాగా శుక్రవారం నుండి పాదయాత్రను ప్రారంభించి శనివారం సాయంత్రానికి అరసవల్లి చేరుకున్నారు. ఆదివారం స్వామి వారిని రైతులంతా దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. పాదయాత్రగా వచ్చిన అమరావతి రైతులకు శ్రీకాకుళం జిల్లా టిడిపి శ్రేణులు, అభిమానులు పెద్దఎత్తున బ్రహ్మరథం పడుతూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రైతాంగం మాట్లాడుతూ దాదాపు 1202 రోజులు కావస్తుందని మొదటి పాదయాత్రగా తిరుపతి వెంకటేశ్వరస్వామిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకుంటే హైకోర్టు న్యాయస్థానం ద్వారా దేవుని తీర్పు రావడం తమకు కాస్త ఊరట కలిగిందని రైతులు చెబుతున్నారు. అయినా కోర్టు తీర్పును కూడా గౌరవించకుండా అమరావతిని రాజధాని చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కాలం వెళ్లబుచ్చడం అన్యాయమన్నారు. తాము తలపెట్టిన పాదయాత్ర రామచంద్రాపురం వద్ద అడ్డుకట్ట పడిందని, ప్రభుత్వ వ్యతిరేక చర్యలతో రైతులపైన, తమకు మద్దతు తెలిపిన వారిపైన దాడులు జరిపించిన కారణంగా పాదయాత్ర నిలిచిపోయిందన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలకు తమకు మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు ఇక్కడి నాయకులు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికీ జరుగుతోందన్నారు. అయినా తమ గోడును విన్నవించుకుని ఏకైక రాజధాని అమరావతి వల్ల కలిగే ప్రయోజనాలను తెలిపేందుకే తాము ఈ పాదయాత్ర చేసినట్టు రైతులు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ వికేంద్రీకరణకు వ్యతిరేకంగా తాము చేస్తున్న ఈ పాదయాత్రద్వారా ఈ ప్రభుత్వాన్ని గద్దెదింపడమే లక్ష్యంగా తాము ఉన్నామన్నారు. 2019 డిసెంబర్ 18వ తేదీన అమరావతికి చెందిన సుమారు 29 గ్రామాల ప్రజలు ఈ పాదయాత్రను ప్రారంభించారు. అన్ని ప్రాంతాల వారు, అన్ని సంఘాల వారి మద్దతుతో తమ డిమాండ్లతో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ నేపథ్యంలో అనేక అవరోధాలు ఎదుర్కొని ముందుకు సాగారు. గతంలో న్యాయస్థానం నుండి దేవస్థానం వరకు పాదయాత్రను చేసి తిరుపతి పాదయాత్రను సఫలం చేశారు. మరింత ప్రజల్లోకి తీసుకువెళ్లే భాగంగా అమరావతి నుండి అరసవల్లి వరకు మరలా పాదయాత్రతో పాటు రథాన్ని కూడా నడపసాగారు. ఎలాగైనా ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు, అవరోధాలుచేసినా రథాన్ని అరసవల్లి వరకు నడిపి పాదయాత్రను సాగించాలని ముందుకు వచ్చిన వారికి అడుగడుగునా అవరోధాలు ఏర్పడ్డాయి. అప్పట్లో తూర్పుగోదావరి జిల్లా రామచంద్రాపురం ఘటన ద్వారా మరలా కోర్టు ఇచ్చిన తీర్పును శిరసావహించి పాదయాత్రను నిలుపుదల చేశారు. మరలా తమ మొక్కులు తీర్చుకునేందుకు శ్రీకాకుళం జిల్లాకు వచ్చి అరసవల్లి సూర్యనారాయణ స్వామికి తమ మొక్కులు తీర్చుకుని ఇప్పటికైనా ముఖ్యమంత్రి మనసు మారాలని, ఆ సూర్యభగవానుడు మార్చాలని మొక్కుకున్నారు.

న్యాయం తమవైపే వుందని ఎప్పకైనా అమరావతి ఏకైక రాజధానిగా నిలుస్తుందని వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం విచ్చేసిన అమరావతి రైతులకు అనువనువునా అనూహ్య స్పందన లభించింది. ముఖ్యంగా రాజధానికి భూములు ఇచ్చిన రైతాంగానికి జేజేలు పలికారు. శ్రీకాకుళం నియోజకవర్గం టిడిపి యువనాయకుడు, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు గొండు శంకర్‌తో పాటు జిల్లా టిడిపి నాయకులు, అభిమానులు పెద్దఎత్తున స్వాగతం పలికి సంఘీభావం వ్యక్తం చేశారు. అలాగే పాలకొండకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు చౌదరినాయుడు రచించిన అమరావతి కవితల పుస్తకాన్ని వారి సమక్షంలో అరసవల్లి సూర్యనారాయణ స్వామి దేవస్థానం వద్ద విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఉమ్మడి శ్రీకాకుళం కార్యదర్శి బుడితి అప్పలనాయుడు, పాలవలస రామినాయుడు, వండాన కూర్మారావులతో పాటు పలువురు టిడిపి నాయకులు, దాదాపు 200 మంది అమరావతి రైతులు పాల్గొన్నారు.



కోదండరామాలయాన్ని పరిశీలిస్తున్న అధికారులు

## ఏప్రిల్ 5 న ఒంటిమిట్ట కోదండరాముని

# కల్యాణానికి విస్తృత ఏర్పాట్లు

## ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించనున్న సిఎం

**ఒంటిమిట్ట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** ఒంటిమిట్ట కోదండరామాలయం శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లోభాగంగా ఏప్రిల్ 5న జరగనున్న సీతారాముల కాల్యాణానికి జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టామని టిటిడి ఇఒ ధర్మారెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన జిల్లా కలెక్టర్ విజయరామరాజు, రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకటమల్లికార్జునరెడ్డితో కలిసి ఏర్పట్లు ను పరిశీలించారు. విభాగాల వారిగా జరుగుతున్న ఏర్పాట్లు పై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్యాణం రోజున ముఖ్యమంత్రి జగన్‌మెహన్‌రెడ్డి ప్రభుత్వం తరుపున ముత్యాల తలంబ్రాలు పట్టు వస్త్రాలు సమర్పించనున్నట్లు తెలిపారు. కల్యాణ వేదిక వద్ద భక్తులకు గ్యాలరీల్లోకి ప్రవేశంచే ముందే ముత్యంతో కూడిన పసుపు కుంకుమ అన్నప్రసాదం ప్యాకెట్ అందిస్తామని, భక్తులు ఎలాంటి తొందరపాటు లేకుండా వీటిని స్వీకరించి సంతృప్తికరంగా కల్యాణాన్ని వీక్షించాలన్నారు. భక్తుల కోసం తగినన్ని మజ్జిగ ప్యాకెట్లు తాగునీరు అందుబాటులో ఉంచుతామన్నారు. జిల్లా కలెక్టర్ విజయరామరాజు మాట్లాడుతూ కల్యాణం రోజున పెద్ద సంఖ్యలో భక్తులతో పాటు ప్రముఖులు వచ్చే ఆవకాశం ఉన్నందున అన్ని రకాల ఏర్పాట్లును ప్రణాళికాబద్ధంగా సిద్ధం చేయాలాన్నారు. రాముల వారి కాల్యాణాత్సోవాన్ని తిలకించేందుకు కల్యాణ వేదిక ముందు ఏర్పాటు చేసిన ఒక్కో గ్యాలరీకి ఒకరిని ఇన్‌చార్జిగా నియమించామని, వారందరూ తమకు అప్పగించిన విధులను చిత్తశుద్ధితో నిర్వర్తించాలన్నారు.

కడప, రాజంపేట వైపు నుంచేఆర్టీసీ బస్సులకు పార్కింగ్ అలాగే ఇతర జిల్లా నుంచిఎన్ని బస్సులు వస్తున్నయో తెలుసుకుని పక్కాగా ప్లాన్ రూపొందించుకొని పార్కింగ్ ఏర్పాట్లు చేసుకోవాలని ఆర్టీసీ ఆదికారులను ఆదేశించారు. పార్కింగ్ స్థలం నుంచి కల్యాణ వేదికవద్దకు భక్తులను తీసుకువచ్చేందుకు ఉచిత బస్సులను ఏర్పటు చేయాలన్నారు. స్వామివారి కల్యాణం ముగిసిన తరువాత భక్తులు తమ గమ్యస్ధానాలకు వెళ్లెందుకు వీలుగా తగినన్ని బస్సులను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు కావాల్సిన అన్ని రకాల మౌలిక కనీస వసతులను ఎలాంటి లోటు పాట్లు లేకుండా పూర్తి చేయాలాన్నరు. భద్రతా ఏర్పట్లు శానిటేన్ తాత్కాలిక మరుగుదొడ్డు తాగు నీరు భక్తులకు అన్న ప్రసాదాలు విద్యుత్ సరఫరా ట్రాఫిక్ కంట్రోల్, ఆర్టీసీ రవాణా సౌకర్యాం సూయిక బోర్డులు కంట్రోల్ రూం ఏర్పట్లు సిసి కెమెరాలు ఆగ్నిమాపక వాహనాలు, ఎస్డీఆర్‌ఎఫ్ సిబ్బంది, 108 సిబ్బంది ఆత్యవసరమందులు వైద్య ఆరోగ్య సిబ్బంది, తాత్కాలిక మెడికల్‌క్యాంపులు ఆక్కడక్కడ హెల్ప్ డెస ్కలు మొదలైన అన్ని ఆంశాలను ఎలాంటి కోరత లేకుండా చేయాలని సింబందిత ఆదికారులను ఆదేశించారు. ఆంతకు ముందుగా ముఖ్యమంత్రి పర్యటనకు సంబందించిన ఆలయ పరిపాలన భవనం వద్ద గత వి శ్రాంతి భవనం, ఆలయ పరిసరా ప్రాంతాలు కాల్యాన వేదిక వద్ద చేపట్టిన ఏర్పాట్లు వారు పరిశీలించారు.

ఈ కార్యక్రమంలోజెసి సాయికాంత్ వర్మ, టిటిడి జెఈవో వీరబ్రహ్మం, ట్రైనీ కలెక్టర్ రాహుల్‌మీనా, డిఆర్ఓ గంగాధర్‌గౌడ్, ఆర్డీవోలు ధర్మచంద్రారెడ్డి, వెంకటరమణ, డ్వామా పిపడి యదుభూషన్‌రెడ్డి, ఆదనరసు ఎస్పీ కృష్ణారావు, డియస్‌పి వెంకటశివారెడ్డి, సమగ్రశిక్ష ఏపిసి ప్రబాకర్‌రెడ్డి, డిఎంహెచ్‌ఓ నాగరాజు, సమాచార శాఖ ఏడి వేణుగోపాల్‌రెడ్డి, ఒంటిమిట్ట ఎంపిపి గడ్డంజనార్ధన్‌రెడ్డి, టిటిడి పిఆర్ఓ రవి, డిపిఓ ప్రబాకర్‌రెడ్డి, జెడ్ సిఈవో సుదాకర్‌రెడ్డి, పంచాయితీ రాజ్ ఎస్‌ఈ శ్రీనావాస రెడ్డి, ఆర్టీసీ ఆర్ఎం గోపాల్‌రెడ్డి, నోడల్ ఆదికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పలు నియోజకవర్గాల్లో టిడిపికి అభ్యర్థులే లేరు

### మాజీ మంత్రి పేర్ని నాని

**విజయవాడ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లోని అనేక నియోజకవర్గాల్లో పోటీ అభ్యర్దులను పెట్టలేని స్దితిలో తెలుగుదేశం పార్టీ ఉందని మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) వ్యాఖ్యానించారు. 175 నియోజకవర్గాలో తమ పార్టీని ఓడిస్తామని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అంటున్నారన్నారు. అంత దమ్ము ఆయనకు ఉందా? అని ప్రశ్నించారు. 10పార్టీలను కలుపుకుంటేగాని ఎన్నికల్లో పోటీచేసే ధైర్యం చంద్రబాబుకు లేదని విమర్శించారు. వైనాట్ పులివెందుల అంటున్న చంద్రబాబు ధైర్యం ఉంటే ఆయన అక్కడ పోటీ చేయాలన్నారు. లేదంటే ఆయన దత్తపుత్రుడిని పెట్టాలని సవాల్ చేసారు. ఆదివారం మీడియాతో మాట్లాడిన పేర్నినాని పవన్‌తో కలిసి సినిమా డైలాగులు కొట్టడంకాదని ఉత్తర కుమార ప్రగల్బాలు పలకడం చంద్రబాబు మానుకోవాలన్నారు. సిపిఐ తీరు చూసి అసలైన కమ్యూనిస్టులు తల్లడిల్లుతున్నారని తెలిపారు. సిపిఐ నారాయణ, రామకృష్ణ ఎందుకు చంద్రబాబు కోసం ఆరాటపడుతున్నారో అర్ధంగాని పరిస్ధితి అన్నారు. ఎన్ని పార్టీలను కలుపుకొని పోయినా, తలకిందులుగా తపస్సు చేసినా చంద్రబాబు అధికారంలోకి రారని స్పష్టం చేసారు.

# కొత్త బడ్జెట్‌లోనూ ఊసేలేని 'బాలాజీ రిజర్వాయర్'!

**ప్రభాతవార్త ప్రతినిధి, తిరుమల:** కలియుగ ప్రత్యక్షదైం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం రోజూ తిరుమలకు విచ్చేస్తున్న లక్షమంది భక్తులకు తాగునీటి సరఫరా కోసం తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిపాదించిన "బాలాజీ రిజర్వాయర్"కు ఈఏడాది బడ్జెట్‌లోనూ కేటాయింపులు ఊసే లేకపోవడం విశేషం. గత నాలుగుసంవత్సరాలుగా దేవదేవుని కరుణాకటాక్షాలతో పుష్కలంగా వర్షాలు కురిసి తిరుమలలోని ఐదు ప్రధాన జలాశయాలకు వరదనీరు చేరింది. దీంతో ఏడాదివరకు తాగునీటి సమస్య ఎదురుకాదు. ఈ నేపథ్యంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి టిటిడి ప్రతిపాదించిన బాలాజీ రిజర్వాయర్ పనులకోసం నిధులు 2023-24 వార్షిక బడ్జెట్‌లోనూ కేటాయించక పోడంతో ఈ రిజర్వాయర్ ఎక్కడవేసిన గొంగడి అక్కడే అన్నచందంగా తయారైంది. దప్పికవేసినప్పుడే మంచినీటి బావిని తవ్వుతారా!అనే ప్రశ్నలు టిటిడి వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి. శేషాచలం కొండల్లోని తిరుమల పుణ్యక్షేత్రానికి శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి "బాలాజీ రిజర్వాయర్" చేపట్టాల్సిన అవసరం ఉందని 2018లోనే అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోని టిటిడి పాలకమండలి చర్చించి సుమారు 350కోట్ల రూపాయల అంచనాతో ప్రతిపాదనలు సిద్ధం చేసింది.



తిరుపతి కరకంబాడి వద్ద ఈ రిజర్వాయర్‌ను 3.082 టిఎంసిల నీటిసామర్థ్యంతో నిర్మిస్తే 1 టిఎంసి తిరుమల తాగునీటి అవసరాలకు మరో 2 టిఎంసిల నీటిని మల్లెమడుగు ప్రాజెక్టుకు పంపి అటు తాగునీరు ఇటు 55వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించే అవకాశం ఉంటుందని సమాచారం. తిరుమలకు లక్షమందికి పైగా భక్తులు చేరినా, 1టిఎంసి నీరు నిల్వఉంటుందని, అవసరమైన సమయంలో పంపింగ్‌చేసుకునేందుకు వీలుగా ఉంటుందని ఆలోచన.

రిజర్వాయర్ చేపట్టేందుకు 2018లో కొంతవరకు పనులు మొదలయ్యాయి. 2019లో ప్రభుత్వం మారడంతో ఈ రిజర్వాయర్ పనులు ఎక్కడవి అక్కడే ఆగిపోయాయి. 2021, 2022లోనూ ఈ రిజర్వాయర్ చేపట్టాల్సిన అవసరాన్ని టిటిడి పాలకమండలి గుర్తించింది. ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి, ప్రభుత్వ ఇంజనీరింగ్ అధికారులు రిజర్వాయర్‌ను పరిశీలించారు. ఈ నేపథ్యంలో 2023-24 టిటిడి వార్షిక బడ్జెట్‌లోనూ బాలాజీరిజర్వాయర్‌కు నిధులు మాటే లేకపోడం కొసమెరుపు.

ప్రపంచ హిందూ పుణ్యక్షేత్రం తిరుమలకు దేశ విదేశాల నుంచి లక్షమందికిపైగా భక్తులు రోజువారీగా వస్తుంటారు. 2015సంవత్సరంలో వర్షాభావ పరిస్థితుల్లో నీటిఎద్దడి టిటిడి ఎదుర్కొంది. తిరుమలకు భవిష్యత్తులో నీటి సమస్య తలెత్తకుండా, శాశ్వత పరిష్కారానికి ప్రత్యామ్నాయంగా బాలాజీరిజర్వాయర్ ప్రధానమని భావించారు. 1టిఎంసి నీటిని తిరుమల తాగునీటి అవసరాలకు వినియోగించుకోవాలనేది టిటిడి అధికారుల ఆలోచన. అందుకు తగ్గట్లు కూడా సిద్ధం చేశారు. అయితే గత నాలుగేళ్ళుగా వరుసగా ప్రతి ఏడాది వరదలు, బలమైన వర్షాలతో తిరుమలలోని ఐదు ప్రధాన జలాశయాలు గోగర్భండ్యామ్, పాపవినాశనం, ఆకాశగంగ, కుమారధార, పసుపుధార తీర్థాలు పూర్తిస్థాయి నీటిసామర్థ్యంతో ఉంటున్నాయి. ప్రస్తుతం ఈ ప్రధాన రిజర్వాయర్లలోని నీరు ఏడాది వరకు సరిపోతుంది.

# వేసవిసెలవులకు ముందే కొండ కిటకిట

## వెంకన్న సర్వదర్శనానికి 30గంటలు

**తిరుమల, ఏప్రిల్ 2 ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతంకావడంతో ఆదివారం ఉదయానికి తిరుమలకొండ భక్తులతో కిటకిటలాడుతోంది. సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్ భక్తులకు 5గంటలు దర్శనం సమయం కేటాయిస్తుండగా సాధారణ సర్వదర్శనానికి 30గంటలు సమయం నిరీక్షించాల్సి వస్తోంది. దివ్యదర్శనమ్ టోకెన్లు కూడా ఉదయం 10గంటలకే 15వేలు జారీ చేసేశారు. వేంకటేశ్వరస్వామి దర్శనార్థం ఆదివారం ఉదయానికే లక్షమంది భక్తులు తిరుమలకు చేరుకోవడంతో కొండ కిటకిటలాడుతోంది. వేసవిసెలవులకు ముందే ఈ రద్దీ కనిపించడంతో గదుల కోసం సిఆర్ఓ కార్యాలయం వద్ద సామాన్యభక్తులు వర్షంలో తడుస్తూనే నిరీక్షించారు. సాధారణ సర్వదర్శనం కోసం 30గంటలు సమయం పడుతోంది. ఆదివారం రాత్రివరకు 65మంది భక్తులకు మహాలఘులో దర్శనం చేయించారు.

## మోసగాడు మళ్లీ మభ్యపెడుతున్నాడు

# నమ్మారో ఇక అంతే..

## చంద్రబాబుపై నిప్పులు చెరిగిన శ్రీకాళహస్తి ఎంఎల్ఎ

**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** రాష్ట్రాన్ని ఇష్టారాజ్యంగా పరిపాలించి అప్పుల పాల్జేసిన ఘనుడు మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు మళ్లీ అధికారదాహంతో కల్లబొల్లి మాటలు చెబుతూ మీ వద్దకు వస్తున్నారు. ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పరిపాలిస్తున్న జగనన్నపై అపోహలు కల్పిస్తూ కల్లబొల్లి కబుర్లు చెబుతూ మభ్యపెట్టడానికి వస్తున్నాడు. నమ్మారో ఇక అంతే సంగతులు రాష్ట్రంలో కరువు కాటకాలు తప్పవని శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి శివమెత్తారు. ఆదివారం ఇక్కడ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సచివాలయ కన్వీనర్ల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.

**మనం చేసిన మంచిని జనానికి చెప్పాలి**

మోసగాళ్లు అందరూ కలసి జగనన్నను రాబోవు ఎన్నికల్లో ఓడించటానికి గుంపుగా జత కడుతున్నారు. అందరు కలసివచ్చినా మీ ఆదరణ, సహకారం ఉన్నంత కాలం జగనన్నను ఎవ్వరూ ఏమి చేయలేరని ఎంఎల్ఏ బియ్యపుమధుసూధనరెడ్డి అన్నారు. మనం నాలుగేళ్లలో ఒక్కొక్క కుటుంబానికి రూ.10లక్షల ఆస్తి(ఇంటి స్థలం) అలాగే వివిధ పథకాల ద్వారా సుమారు మరో పది లక్షలు ఒక్కొక్క ఇంటికి ఏడాదికి అందించిన మహానుభావుడు జగనన్న ఈ విషయాన్ని ప్రతి ఒక కన్వినర్ జనానికి అవగాహన కల్పించాలన్నారు. అందుకే 'మానమ్మకం నువ్వు' జగన్ కార్యక్రమాలను రూపొందించాము. జనంలోకి వెళ్లటానికి ముఖ్యమంత్రి ఆదేశించారని మధుసూధనరెడ్డి అన్నారు.

అలాగే చంద్రబాబునాయుడు పాలనలో ఇచ్చిన మోసపు హామీలు, వైఫల్యాలు జగనన్న పాలనలో జరుగుతున్న అభివృద్ధిని వివరిస్తూ కరపత్రాలను అందించారు. ప్రస్తుతం జగనన్న పాలనలో రాజకీయాలకు అతీతంగా అర్హత ప్రమాణికంగా వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ఎక్కడికి వెళ్ళినా జగనన్న పరిపాలనపై హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఏ గ్రామానికి వెళ్ళినా బ్రహ్మరథం పడుతున్నారన్నారు. జనంలో స్పందన లేకుంటే ఎందుకు స్వాగతిస్తారన్నారు.

శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశలో పయనింపజేస్తున్నామన్నారు. స్వర్ణముఖి ఆధునీకరణ, అలాగే శివా టు శివా రోడ్డు రూ.33కోట్లతో చేపట్టనున్నామన్నారు. కైలాసగిరి పర్వత పంక్తుల అభివృద్ధి రోడ్డు గురించి తాము బాధ్యతలు చేపట్టిన తరువాత రూ.18కోట్లతో కైలాసగిరి రోడ్డు నిర్మించామన్నారు.

# శివయ్య సన్నిధిలో ఎటుచూసినా భక్తజనమే



## శివనామస్మరణతో ఆలయం పునీతం

## రికార్డు స్థాయిలో రాహుకేతు పూజలు

**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. అంతేకాకశనివారం కావటంతో శనీశ్వరుని ఆలయం వద్ద, అభయ వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. వేదపండితులు, అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడశాభిషేకాలు జరిపారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. ఇటీవల కాలంలో శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ పెరిగింది. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. శనివారం ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిథులతో కళ కళ లాడింది.

**అనూహ్యంగా పెరిగిన రద్దీ:**

నాలుగైదు రోజులుగా పరిమితంగా ఉన్న భక్తుల సంఖ్య ఆదివారం ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. సుమారు పాతికవేల మంది ఆదివారం స్వామి అమ్మవార్లును దర్శనం చేసుకున్నారని ఆలయాధికారులు చెబుతున్నారు. రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిగినట్లు వివరించారు.

**శివానందైక నిలయం జనంతో కిట కిట:**

దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయం ఆదివారం భక్తులతో కిట కిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయులింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిధుల తాకిడితో ఆలయం కిటకిటలాడింది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు ఆదేశాలతో వారి సిబ్బంది పరుగులు తీసారు. తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది. ఒక్కసారిగా జనం తండోపతండాలుగా కదలి తరంగాల్లా కదలి వచ్చారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది. ఏలాడ్జిలో చూసినా ఏ హోటల్‌లో పరిశీలించినా, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో చూసినా జనమే జనం. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయం. తిరుమలేశుని సన్నిధికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం కావటంతో సమీపంలోని ముక్కంటీశుని దర్శనానికి విచ్చేస్తున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ ఎఇఓ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం, వెంకటముని వారి సహచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

**నామమాత్రంగా మారిన నిబంధనలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చేభక్తులు ఆలయంలో రోజుకొక నిబంధనలతో సతమతమౌతున్నారు. ఇక్కడ అధికారులు తీసుకుంటున్న నిర్ణయాలుల మొక్కుబడిగా మారాయి. నిబంధనలు రూపకల్పన చేసిన అధికారులు వాటి ఆచరణలో ఎందుకో కఠినంగా వ్యవహారించలేకపోతున్నారు. ముఖ్యంగా అంతరాలయ దర్శనానికి ఆంక్షలు. సెల్‌ఫోన్లు తీసుకురాకూడదనే నిబంధనలతో ఇక్కట్లు పడ్డారు. సినీ సంగీతానికి బారల్లా తెరచిన దేవస్థానం భక్తుల సెల్‌ఫోన్ల మీద ఆంక్షలేమిటనే విమర్శలు చోటు చేసుకున్నాయి. ఇక పిఆర్ఓ కార్యాలయం నుంచి కొందరు విఐపిల ముసుగులో అంతరాలయ దర్శనానికి తీసుకెళ్లటంతో భక్తుల్లో అసహనం చోటు చేసుకుంది. దేవుని ముందు అందరూ సమానులే అంటారు. కానీ శ్రీకాళహస్తీశ్వరాలయంలో 'పలుకుబడికే' పెద్ద పీట అన్నట్లుమారింది. ఇక్కడ చట్టాలు కొందరికి చుట్టాలుగామారి కనకవర్షం కురిపిస్తుంది. ఇక కొన్ని గేట్ల వద్ద సెక్యూరిటి సిబ్బందేదళారుల అవతారమెత్తుతున్నారు. ఈ నేపథ్యంలో కౌంటర్ల సమీపంలో సినిమా టిక్కెట్లును బ్లాక్‌లో అమ్మినట్లు అమ్మటం గమనించదగ్గ విషయం. దిశ దేశ నిర్దేశంలేని నిబంధనలతో స్వామి అమ్మవార్ల ఆలయాల వద్ద ఉన్న సిబ్బంది ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు.

**రికార్డు స్థాయిలో రాహుకేతు నివారణ పూజలు..**

శ్రీకాళహస్తీశ్వ రాలయంలో ఆదివారం రికార్డు స్థాయిలో పూజలు, అభిషేకాలు జరిగినట్లు ఇఓ వి.కె.సాగర్‌బాబు తెలిపారు. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా సిబ్బంది పర్యవేక్షించారని తెలిపారు. ఆదివారం సుమారు పాతికవేల మంది భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. కాగా రాహుకేతుదోష నివారణ పూజలు 4541 జరిగినట్లు తెలిపారు. కాగా అభిషేకాలు 12 జరిగాయని సాయంత్రం మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 30 జరిగాయి. అర్చనలు 170, శనీశ్వరాభిషేకాలు 12 జరిగాయని హోమాలు 95 జరిగినట్లు ఇఓ సాగర్‌బాబు వివరించారు.

## ఉపాధి కల్పనలో అల్లూరి జిల్లాకు 5వస్థానం



జిల్లా డ్వామా పిడి రమేష్‌రామన్

**రాజవొమ్మంగి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉపాధిహామీ పనులకల్పన లక్ష్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా డ్వామా పిడి రమేష్‌రామన్ అన్నారు. కనీస దినసరి వేతనంలో రాష్ట్రంలో 4స్థానంలో ఉన్నట్లు ఆదివారం ప్రభాత వార్తకు తెలిపారు. అల్లూరి జిల్లాలో ఉపాధిహామీ పనుల కల్పనలో రాజవొమ్మంగి మండల 101 శాతంతో ప్రథమస్థానంలో నిలిచిందన్నారు. రాజవొమ్మంగి మండలంలో 5లక్షల 91 వేల 759 మంది వేతనదారులకు పనుల కల్పన లక్ష్యంలో 5లక్షల 98 వేల మంది ఉపాధిని ఇచ్చి 101 శాతం లక్ష్యం దాటిందన్నారు. రాజవొమ్మంగి మండలంలో 9002 జాబ్‌కార్డుల్లో 15వేల 731 మంది ఉన్నారన్నారు.

రాజవొమ్మంగి యంపిడిఓ కోసు బాపన్నదొర, ఏపిఓ సురేష్‌కుమార్, క్షేత్రస్థాయి సిబ్బందిని పిడి రమేష్‌రామన్ అభినందించారు. అల్లూరిజిల్లా హుంకుంపేట మండలంలో 9లక్షల 43వేల 474 పని దినాలను వేతనదారులకు కల్పించి రెండో స్థానంలో నిలిచిందని వివరించారు. హుంకుంపేట మండలంలో 14వేల 667 జాబ్‌కార్డులు ఉన్నాయన్నారు. 10 లక్షల 37 వేల మందికి ఉపాధిహామీ పని కల్పనలో లక్ష్యం కాగా 9 లక్షల 43 వేల 474 పని కల్పించినట్లు పిడి అన్నారు. అల్లూరి జిల్లాలో కోటి 16 లక్షల లక్ష్యానికి 1కోటి 18 లక్షల 33 వేల 857 మందికి పని కల్పించి రూ.275 కోట్ల 18 లక్షల 89 వేలు వేతనాలను ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలో లక్షా 92 వేల 318 కుటుంబాలకు చెందిన 4లక్షల 32వేల 862మంది వేతనదారుల్లో 3లక్షల 53వేల 558 వేతనదారులు పనులకు వస్తున్నారని పిడి రమేష్‌రామన్ వివరించారు. జిల్లాలో 100 రోజులు ఉపాధిహామీ పనిని 22 వేల 664 మంది పూర్తి చేసుకున్నట్లు తెలిపారు.

వార్త

ఎవరి బాధ్యతలు వారు సక్రమంగా నిర్వర్తిస్తేచాలు. దేశం ఆర్థికంగా ప్రగతిపథాన ఉంటుంది.

-అరిస్టాటిల్

# చైనాకు చెక్‌పెట్టేందుకే అమెరికాతో దోస్తీ!

తైవాన్‌పై పట్టుకోసం పరిపరివిధాలుగా తపిస్తున్న చైనాకు ఇపుడు తైవాన్ అధ్యక్షురాలు త్సాయ్‌ఇంగ్‌వెన్ అమెరికాలో పర్యటించడం డ్రాగన్‌కు ఎంతమాత్రం మింగుడుపడ టంలేదు. చైనా ప్రత్యక్షంగానే హెచ్చరికలు జారీ చేసినా తైవాన్ అధ్యక్షురాలు తన పర్యటనను విరమించుకోలేదు. ఇప్పటికే తైవాన్ తమ భూభాగం అని సైనిక చర్యతో అయినా తాము స్వాధీనం చేసుకుంటామంటూ హెచ్చరికలు చేసిన చైనా పలుపర్యాయాలు తన యుద్ధవిమానాలతో తైవాన్ గగనతలంలో విన్యాసాలకు సైతం తెగబడింది. దీనితో తైవాన్‌కు ముందునుంచి అండదండలందిస్తున్న అమెరికా ఈ విషయంలో మరో అడుగు ముందుకేసి దక్షిణ చైనా సముద్రజలాల్లో తన యుద్ధనౌకలను మొహరింపచేయడం, అక్కడినుంచే విన్యాసాలకు దిగడంతో చైనా కలవరపాటుకు గురై వెనుకంజవేసింది.అయినా కూడా అప్పటినుంచి తైవాన్‌ను తనలో విలీనం చేసుకునేందుకు చైనా చేయని ప్రయత్నం అంటూ ఏదీలేదు. ఈక్రమంలో తైవాన్ దౌత్యబంధాలను పటిష్టం చేసుకుంటున్నది. తనకు పొరుగుననే ఉన్న హోండురాస్ దశాబ్దాలపాటు కొనసాగించిన బంధాన్ని తెగతెంపులు చేసుకుని చైనాతో దోస్తీకి తహతహలాడుతుండటంతో ఎప్పటికైనా ఆవైపునుంచి తమకు ముప్పు తప్పదని భావించిన తైవాన్ ప్రపంచదేశాలతో సంబంధాలను దౌత్యపరంగా మరింత పెంచుకుంటూ వస్తోంది. ఇందులోభాగంగానే తైవాన్ అధ్యక్షురాలు అమెరికాలో పర్యటించారు. అక్కడినుంచి గ్వాటెమాలాను కూడా సందర్శించిన ఆమె అటుగా మధ్య అమెరికా దేశం బెలిజ్‌లో కూడా పర్యటించారు. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు తైవాన్ చేపట్టిన కృషిని ప్రపంచ దేశాలకు తెలియజేయాలన్న క్రమంలోనే త్సాయ్ ఈ పర్యటన చేస్తున్నట్లు తెలుస్తోంది. అమెరికా ప్రతినిధుల సభ కెవిన్‌మెక్‌కార్తీని కూడా కలిసి ఆమె చర్చలు జరిపారు. ఒకచిన్న దేశానికి సంబంధించిన అధ్యక్షురాలికి అమెరికా ఇంతటి ప్రాధాన్యత ఇచ్చిందంటే ఆదేశంపై చైనా ఒత్తిడి, ప్రాబల్యం పెరుగుతున్నదనే చెప్పుకోవచ్చు. ఇప్పటికే తైవాన్‌తో సంబంధాలను కేవలం హోండురాస్ మాత్రమే కాకుండా మరికొన్ని దేశాలు నిలిపివేసుకున్నాయి. అలా తెగతెంపులు చేసుకున్న దేశాల్లో నికరాగ్వా, ఎల్‌సాల్వడార్, డొమినికన్ రిపబ్లిక్, పనామా, కోస్టారికా దేశాలు ఉన్నాయి. ఈదేశాలకు భారీ ఎత్తున ఆర్థికసాయం, పెద్దమొత్తంలో పెట్టుబడుల ప్యాకేజీలు ఆఫర్ చేయడం, భారీగా రుణపరపతిని కల్పించి తమ వైపునకు తిప్పుకోవడంతో తైవాన్‌కు ఈ దేశాలు దూరం జరిగాయి. మొత్తంగా చూస్తే తైవాన్‌ను ఏకాకిని చేయాలన్న చైనా వ్యూహం ఇపుడు మరింత కార్యాచరణకు వస్తున్నట్లుగా కనిపిస్తోంది. లాటిన్ అమెరికా దేశాలపై దృష్టిసారించిన చైనా ఇపుడు ఆదేశాల్లో వాణిజ్యం, పెట్టుబడులు, రుణసాయం వంటి వాటితో అన్నింటినీ తమవైపునకు మలుచుకోగలుగుతోంది. లాటిన్ అమెరికా ప్రాంతంలోనే చైనా ఇప్పటివరకూ 130 బిలియన్ డాలర్లకుపైగా పెట్టుబడులు పెట్టిందని అంచనా.2035 నాటికి ఈదేశాలతో చైనా వాణిజ్యం సుమారు 700 బిలియన్ డాలర్లకుసైతం పెరుగుతుందని ఆర్థికరంగ నిపుణులుచెపుతున్నారు. తైవాన్‌తో తెగతెంపులు చేసుకున్న తర్వాత ఇపుడు 13 దేశాలు మాత్రమే తైవాన్‌తో జతకడుతున్నాయి. లాటిన్ అమెరికాలో కరీబియన్, బెలిజ్, గ్వాటెమాలా, పరాగ్వే, హైతీ, సైయింట్‌కిట్స్,నెవీస్, సెయింట్ లూసియా, సెయింట్ విన్సెంట్, గ్రెనడైన్స్ వంటి దేశాలు మాత్రమే ఇపుడు తైవాన్‌తో సంబంధాలు నెరపుతున్నాయి. వీటన్నింటినీ అధిగమించడంకోసమే ఇపుడు తైవాన్ అధ్యక్షురాలు ఇంగ్‌వెన్ అమెరికా, మెక్సికో వంటి అగ్ర రాజ్యాల్లో పర్యటించి మద్దతును కూడగడుతున్నారు. ఈదేశాల్లో అమెరికా తన వ్యయాలను తగ్గించుకోవడంతో ఇపుడు చైనా వీటన్నింటినీ తనవైపునకు తిప్పుకుంటున్నది. తైవాన్ ఎప్పటికీ మాదేనని చెపుతున్న డ్రాగన్ కంట్రీ ప్రస్తుత అధ్యక్షురాలు త్సాయ్‌ఇంగ్‌వెన్‌ను వేర్పాటు వాద ప్రభుత్వం నడుపుతున్నారన్న ముద్రకూడా వేసింది. అయినా కూడా తైవాన్ వెనక్కి తగ్గకుండా తనవంతుగా తన మద్దతను కూడగట్టే ప్రయత్నాల్లో ఉంది. ఇప్పటికే క్వాడ్‌కూటమి పరంగా అమెరికా, భారత్, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్ దేశాలు దక్షిణచైనా సముద్రజలాల్లో చైనా పట్టును సడలింపచేసే శక్తివంతమైన ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈప్రాంతం తైవాన్ పరిధిలోకి వస్తుండటమే ఇపుడు ఆ దేశంపై చైనా తన పట్టును పెంచుకోడానికి కారణం అవుతోంది. ఈ ప్రాంతం మీదుగానే అంతర్జాతీయ జలరవాణా జరుగుతుంది. ఈ ప్రాంతం తమ ఆధీనంలోకి తీసుకోవ డం ద్వారా మొత్తం జలరవాణాపై ఆధిపత్యం చేయాలని చూస్తోంది. అందుకు తైవాన్‌ను దారిలోకి తెచ్చుకోవాలని భావిస్తోంది.అసలు ఈదేశం తమ దేశంలో అంతర్భాగం అని చెపుతూ సైనిక చర్యకైనా వెనుకాడబోమని చెపు తోంది. ఈ చర్యలను ప్రతిఘటించేందుకే ఇపుడు తైవాన్ ప్రపంచ దేశాల మద్దతును కూడగట్టేందుకు శతవిధాలా ప్రయత్నాలు చేస్తోంది. ఆ దిశగా కొంత సఫలీకృతం అయినట్లేనని భావించాలి. ఎందుకంటే తైవాన్‌నేత పర్యటించిన ప్రతి చోటా కూడా ఆమె ఆశించిన విధంగా మద్దతు లభించింది. తమదేశాన్ని ఏకాకిని చేయాలన్న చైనా పావులను ఆదిలోనే తిప్పికొట్టేందుకు ఈ దౌత్య బంధాల పటిష్టత ఏకైకమార్గంగా భావించింది. అందుకోసమే ఇరుగుపొరుగున్న చిన్న లాటిన్ అమెరికా దేశాలతోపాటు ప్రపంచంలోని అగ్రరాజ్యాలను ప్రసన్నం చేసుకోవడం ద్వారా ఇపుడు తైవాన్ తన స్వతంత్ర ఉనికిని చాటుకునేందుకు తపనపడుతోంది. ఆ దిశగా ముందుకుపోతున్న తైవాన్ అధ్యక్షురాలికి అమెరికా ఇపుడు ఎంతమేర అండదండలందిస్తుందో వేచిచూడాల్సిందే.

బాధ్యతలను గుర్తించి, వాటిని సంపూర్ణంగా నిర్వర్తించిన వారికే హక్కు గురించి పోరాడే అధికారం ఉంటుంది.



మహాత్మాగాంధీ

మనిషికి మనిషికి మధ్య ఉన్న అసమానత్వమే బాధలన్నింటికి కారణం.



అంబేద్కర్

## ప్రజావాక్కు



### టోల్‌ప్లాజాల రుసుము

దేశంలో రోడ్లు నిర్మించినందుకు తిరిగి రావలసిన పెట్టుబడిని లాభంతోసహారాబట్టుకోవడానికి టోల్‌పన్నులను వసూలు చేసే విధానంలో భాగంగా వాహనాల నుండి టోల్ పన్ను వసూలు చేస్తున్నాయి.అయితే ఈఏప్రిల్‌నుండి దేశంలో అన్ని టోల్‌ప్లాజాల రుసుము 20శాతం పెంచాలన్న ప్రభుత్వ నిర్ణయం అసమంజసంగాఉంది. ఇందువలన అన్ని వాహనసర్వీసుల ధరలు పెరిగి, పేద, మధ్యతరగతి ప్రజలపై ఆర్థిక భారం పడుతుంది. వాస్తవానికి రోడ్డు,మౌలికసదుపాయాల అభివృద్ధి సెస్ పేరుతో ప్రతి లీటర్ పెట్రోల్‌పైన రూ.5, ప్రతి లీటరు డీజిల్‌పైన రూ. 2అదనంగా వసూలు చేస్తున్నారు. మౌలిక వసతులు అభివృద్ధి సెస్ వసూలు చేసిన తర్వాత మరలా టోల్‌పన్ను వసూలు చేయడం ఏ విధంగా న్యాయమో అర్థంకావడం లేదు. ఎన్ని సంవత్సరాలు లాభంతో కూడిన పెట్టుబడిని టోల్ పన్ను ద్వారా తిరిగి వసూలు చేసుకోవాలి అన్న అంచనా వేసి టోల్ చార్జీలు నిర్ణయించాలి. నిర్దిష్ట కాలపరిమితి తర్వాత టోల్ పన్ను వసూళ్లను నిలిపివేయాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పేట్రేగిపోతున్న అరాచక శక్తులు!

అమరావతిలో బిజెపి నేతలపై దాడి రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితికిఅద్దంపడుతున్నది.చట్టసభల్లో,బయట కూడా అధికార పార్టీ నేతలుదౌర్జన్యాలుశృతిమించిపోతున్నాయి.అసలు రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా అన్న అనుమానం ప్రతి ఒక్కరికి కలుగుతుంది. నిశితంగా పరిశీలిస్తే ఈ పరిణామాలకు కేంద్ర పెద్దలులాలూచీ రాజకీయం అనిచెప్పకతప్పదు. మూడు సంవత్సరాల క్రితం అమరావతిలోనే మహిళలపై పోలీసులు జులుం ప్రదర్శిస్తే మహిళా కమిషన్ చైర్‌పర్సన రేఖాశర్మ స్వయంగా అమరావతి వచ్చి వాస్తవాలు తెలుసుకుని కూడా ఎటువంటి చర్యలు తీసుకోకుండా మిన్నకుండిపోయారు. ప్రధాన మంత్రి రాష్ట్ర పర్యటనలో అమరావతిలో జరుగుతున్న అరాచకాలు పట్టించుకోలేదు. మరి ఎవరు పట్టించుకోవాలి?

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### విద్యాహక్కు చట్టం

ఆరు నుంచి పధ్నాలుగు సంవత్సరాలుగల పిల్లలకు ఉచిత నిర్బంధ విద్యను అందించడం కోసం విద్యాహక్కు చట్టం అమలులోకి వచ్చింది.చట్టం అమలులోకి వచ్చిపధ్నాలుగు సంవత్సరాలు అవుతున్నా నేటికీ పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదు.బడుల మంజూరు చేయాలని చట్టంలో ఉంటే హేతుబద్ధీకరణ పేరుతో బడులు మూసివేయడం చేస్తున్నారు.

-రావుల రామ్మోహన్‌రెడ్డి, హైదరాబాద్

### మందుల ధరలను తగ్గించాలి

కొవిడ్ తర్వాత నిత్యావసర ధరలు ఆకాశాన్ని తాకేలా పెరిగి పేద, మధ్యతరగతి ప్రజల బతుకులు దుర్భరమవుతున్నాయి. మూలిగే నక్కపై తాటిపండు పడిన చందాన మొన్న ఏప్రిల్ ఒకటినుంచి మందుల ధరలు ఏకంగా 12.12 శాతం పెరగటం మరింత బాధాకరం.ఏకంగా 800 మందుల ధరలు పెరిగాయి. పెరిగిన పట్టికలో జ్వరం, ఇన్ఫెక్షన్లు, గుండె జబ్బులు, బిపి, చర్మవ్యాధులు, అనీమియా తదితర చికిత్సల్లో వినియోగించే మందులతోపాటు పెయిన్‌కిల్లర్లు, యాంటిబయాటిక్స్, యాంటీ ఇన్ఫెక్టివ్స్ కూడా ఉన్నాయి.విదేశాల నుంచి దిగుమతి చేసుకునే ముడిపదార్థాలు ప్రధానంగా ఈ ధరల పెంపునకు కారణమని జాతీయ ఔషధ మండలి ప్రకటించింది. అయినా ధరల పెరుగుదలను నియంత్రించడం లేదా ప్రభుత్వమే భరించడం చేయాలి కానీ ప్రజలపై భారం మోపడం భావ్యంకాదు.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

### మంచిని పెంచి చూడు

వెన్నవంటి మనసు,వెన్నెలవంటిచిరునవ్వుమంచితనానికి మారుపేరు.కానినేడు అవిఎక్కడా కనిపించడంలేదు. ఎక్కడ చూసినా స్వార్థం, స్వలాభం. స్వార్థం లేకుండా ప్రవర్తించే మనుషులను చూడలేకపోతున్నాం. మనసువిప్పి మాట్లాడుకునేందుకు మంచి మనసు దొరకడంలేదు.మనుషులలో మార్పురావాలి. హృదయంలో పరివర్తన రావాలి. సంఘంలో చైతన్యం రావాలి. నలుగురి మంచికోసం పోరాటం చేస్తున్న వారిని చెడ్డవారిగా ప్రచారం చేసే మనస్తత్వం మారాలి. చెడును ఎదుర్కొని ఆశయాన్ని నిలబెట్టుకోవడంలోనే నిజమైనగొప్పతనం ఉందని తెలుసుకోవాలి. మంచితనం పెరగాలంటే ప్రతి మనిషిలో ఆత్మీయత, అనురాగాలుఉండాలి. మంచితనం, మానవత్వం అలవరుచుకోవాలి. మనుసులో పుట్టే ప్రేమ, కరుణ, మమకారం జీవనదులాంటివి. అవి ఎప్పుడూ ప్రవహిస్తూ ఉండాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### దేవుడి పేరుతో రాజకీయాలు

దేవుడిమీద ఉన భక్తిని ప్రదర్శించవలసిన అవసరం లేదు. దానికి తోడు స్పీకర్లు హంగు ఆర్భాటం, వీధుల్లోకి వచ్చి హడావిడి చేయడమూ అవసరం లేదు. కాని ఈ మధ్య కొన్ని రాజకీయ పార్టీల వారు ఇలాంటి పనులనే చేస్తున్నారు. పండగలని, దేవుడి ఊరేగింపులని ఎన్నికల ప్రచారంలా మారుస్తున్నారు. దేవుడి పేరుమీద పొలిటికల్ గేమ్‌ఆడుతున్నారు. ప్రజల సెంటిమెంట్‌నుపార్టీ ప్రయోజనాలకోసం ఉపయోగించుకుంటున్నారు. ఇలా చేయడం భావ్యం కాదు.

-మిథునం, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆర్థిక అసమానతలను తొలగించేదెవరు?

నాటి నాయకులు సర్వం త్యాగం చేసి దేశానికి స్వాతంత్ర్యం తెస్తే ఆ తర్వాత డాక్టర్ అంబేద్కర్ దేశ ప్రజలందరికీ సమానమైన ఓటు హక్కును కల్పించారు. ఆనాడే వారు స్వేచ్ఛ సమానతలు సాధించాల్సిన బాధ్యత నేటి పాలకులపైనే ఉందని నొక్కి చెప్పినారు. కానీ అవి యేవి సంపూర్ణంగా అమలు జరగడం లేదు. ప్రజలు నేటి పాలకుల వైఫల్యాలు, స్వార్థ విధానాల మూలంగా దాపురించిన అనుభవాల నుండి చైతన్యం పొందాలి. లేదంటే మళ్లీ రాజకీయ పార్టీ వలలో పడి మోసపోతే చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే లాభం లేదని గమనించాలి.



మేకిరి దామోదర్

భారతదేశంలో గతంలో పరాయి పాలన మూలంగా దేశ సంపద దోపిడీ జరిగిందని, ఆనాటి నాయకులు ఈ దేశ స్వాతంత్ర్యానికై నిస్వార్థంగా రెండు శతాబ్దాలకు పైబడిన పోరాటాన్ని చేశారు. చివరికి స్వాతంత్ర్యాన్ని సాధించి దశాబ్ద కాలంలోనే అన్ని రంగాలను అన్ని విధాలుగా ప్రాధాన్యతల వారీగా సమానతను సాధించాలనే లక్ష్యంతో నాటి మన పాలకులు ప్రణాళికలు వేసుకొని ముందుకు సాగినారు. ఆ తరం నిస్వార్థ నాయకుల త్యాగాలు, విధానాలతో భారత జాతిలో ఎంతో నమ్మకం ఏర్పడింది. కానీ ఆ తదనంతరం గత మూడు దశాబ్దాలుగా పాలకుల విధానాలు ప్రపంచ పరిణామాలమూలంగా త్యాగాలు ఆవిరైపోయి స్వేచ్ఛ, సమానత్వాలు కనుచూపుమేరలో కనబడని పరిస్థితులను చూస్తున్నాం. అత్యంత ప్రమాదకరంగా రాజకీయ అవినీతి, బంధుప్రీతి, ప్రజల్లో ఆర్థిక అసమానతలు పూడ్చలేనిస్థాయికి చేరినాయి. ఇది పాలకుల విధానాల లోపం కాదా! జాతి సంపద కేంద్రీకృతం, స్వేచ్ఛ సమానతలను హరించడం, అధికారాన్ని అడ్డుపెటుకొని రాజకీయ పార్టీలు వంతుల వారీగా పంచుకుతింటున్నారు. ఫలితంగా అప్పుల భారం పేదలపై మోపుతున్నారు. కుబేరులకు జాతి సంపదను దోచిపెట్టుతున్నారు. అలా ప్రపంచస్థాయి అత్యధిక ధనవంతుల జాబితాలోకి మనవాళ్లు చేరడంతోపాటు మనదేశంలోని వందమందికి పైబడిన అత్యంత ధనవంతుల ఆస్తులు పెరిగిపోవడం జరుగుతుంది.కానీ పేదప్రజలు మాత్రం ఎన్నో బాధలు ఇబ్బందులు పడుతున్నారు. ఇలా భారత దేశంలో ఆర్థిక అసమానతలు అధికంగా ఉన్నాయని అనేక అధ్యయనాలు వెల్లడించినాయి.ఈ మధ్య హక్కుల సంఘం ఆక్స్‌ఫామ్ ఇంటర్నేషనల్ తన వార్షిక నివేదిక వివరాల మేరకు వస్తుసేవల కోసం ధనికులకంటే పేదలే అధిక మొత్తంలో పన్నులు చెల్లిస్తున్నట్లు తెలిపింది.మనదేశంలోని మొత్తం సంపదలో 40 శాతం కంటే అధిక సంపద ఒక్క శాతం జనాభాకు సమానమైన కుబేరుల చేతిలో ఉంది. పేదరికంలోని 50శాతం మందిదగ్గర కలిపి మొత్తం సంపదలో మూడుశాతం మాత్రమే ఉంది.భారత్‌లోని అగ్రభాగంలోని పదిమంది కుబేరుల సంపదనపై ఐదు శాతం పన్ను లేదా 100 మందికి పైబడిన కుబేరుల సంపదపై రెండున్నర శాతం పన్ను విధిస్తే దేశ ఆర్థిక పరిస్థితులు ఎంతో మెరుగుపడతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. కుబేరులు, కార్పొరేట్ వ్యాపార దిగ్గజాల సంపాదనపై పన్నులు వేసి ఆర్థిక అసమానతలను పూడ్చాల్సిన పాలకులు సవతి తల్లి ప్రేమను ప్రదర్శిస్తున్నారు. సంపన్నులకు రాయితీలు ఇస్తూ పేదలకు పన్నులు వేస్తూ ముక్కుపిండి వసూలు చేస్తున్న తీరు చూస్తున్నాం.ఈ ద్వంద్వ విధానాలు మారాలి. పాలకుల ప్రోత్సాహకాలు, రాయితీలతో రికార్డుస్థాయిలో కరోనా సంక్షోభంలో సైతం లాభాలు సంపాదించిన కుబేరులపై పన్నులు విధించాలనే ప్రజల న్యాయమైన డిమాండ్‌ను వెనువెంటనే పాలకులు పరిగణనలోకి తీసుకోవాలి. అలా ఆర్థిక వనరులు పెంచుకొని పేదరికాన్ని, ఆర్థిక అసమానతలను రూపుమాపడంతో పాటు అదేసమయంలో ప్రజల సామాజిక భద్రత,ఆరోగ్యం, విద్య, వైద్యం తదితర రంగాల్లో బడ్జెట్ కేటాయింపులను పెంచాలని నిపుణులు సూచించారు. ఇలా అనేక నివేదికలు పేర్కొంటున్నాయి.40 శాతం సంపద ఒక శాతం మంది కుబేరుల చేతిలో, 50



శాతం జనాభా వద్ద కలిపి మూడు శాతం సంపదనే అని ప్రపంచ ఆర్థిక నివేదిక సదస్సుల్లో భారత్‌పై ఆక్స్‌ఫామ్ నివేదిక తెలిపింది. ఇలాంటి నిర్దిష్టమైన, ఖచ్చితమైన, విశ్వసనీయ నివేదికల నుండి పాలకులు గుణపాఠం నేర్చుకోవాలి.వారి విధానాలను మార్చుకోవాల్సి ఉంది. అలా కాకుండా ప్రభుత్వాలు ప్రచార పటాటోపంతో అర్థసత్యాలు, అసత్యాలతో, వెలిగిపోతుందని, ప్రపంచంలో ఆర్థికంగా అభివృద్ధిలో దూసుకుపోతుందనే గోబెల్స్ ప్రచారాలు చేస్తున్నారు. కుబేరులకు పన్నులు వేయడం వదిలేసి పేద జనాలను రక్తం పీల్చే జలగల్లా ఎడాపెడా పన్నుల భారంమోపుతూ అమానవీయంగా వ్యవహరిస్తున్నారు. అంతేకాదు మరోవైపు ఆర్‌బిఐ ప్రపంచ బ్యాంకుల్లో దొరికిన చోటల్లా అప్పులు తీసుకురావడానికి ఎగబడుతున్నారు. ఇలా అప్పులు చేయడంలో కేంద్రం, రాష్ట్రాలు పోటీపడుతున్నాయి. కేంద్రప్రభుత్వం అప్పు రూ. 155.8 లక్షల కోట్లకు చేరిందని, దీనికి వడ్డీ రూపేణా రూ. 9.4 లక్షల కోట్లు అవుతుందని పాలకులు చెప్పున్నారు.2022-23 సవరించిన బడ్జెట్ అంచనాల్లో కేంద్రప్రభుత్వం అప్పు రూ.155.8 లక్షల కోట్లు కాగా అందులో రూ.148.8 లక్షల కోట్లు దేశీయ అప్పు.రూ.7 లక్షల కోట్లు విదేశీ అప్పుని తెలిపినారు. ఇలా అప్పుల కుప్పలు ఏ యేడాదికి ఆ యేడాది భారీగా పెరుగుతుంది. దేశ స్థూల ఉత్పత్తి జిడిపిలో అప్పుల వాటా 2017-18లో 48.5శాతం, 2018-19లో 49 శాతం, 2019-20లో 52.4 శాతం, 2020-21లో 58.7 శాతం, 2022-23లో(సవరించిన బడ్జెట్లో)57.3 శాతంగా ఉంది. దీన్నిబట్టి చూస్తే జిడిపిలో అప్పుల వాటా కూడా యేడాదియేడాదికి పెరిగిపోతుంది.అలాగే డాలర్‌తో పోలిస్తే దేశీయ కరెన్సీ రూపాయి విలువ రూ.82కు పడిపోయింది. అలాగే గత ఐదేళ్లలో మనదేశంలో కుబేరులకు రూ.8.72 లక్షల కోట్లు మాఫీ చేశారు. ఇది పాలకుల వివక్షకాదా! దీన్ని ప్రజాసేవా అంటారా,ఓట్లు వేసిన ప్రజలకు శఠగోపం? కుబేరులకు కనక వర్షమా! ఇది భావ్యమా? దీని నుండి ప్రజలు చైతన్యవంతులు కావాల్సి ఉంది. వాస్తవాలు తెలుసుకోవాల్సి ఉంది. మనదేశంలోని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతో అప్పులకుప్పలు పేరుకుపోతున్నాయి.ఆర్థిక క్రమశిక్షణ పాటించడం లేదని మరోవైపు నీతులు బోధిస్తున్నారు. ఇంకోవైపు ప్రభుత్వ ఆస్తులు, సంస్థలను వ్యాపార ధోరణితో కార్పొరేట్లకు కట్టబెడుతున్నారు.దేశ ప్రజలకు రుణభారం పెరిగిపోతుంది. ప్రభుత్వ సంస్థలు, ఆస్తులు తరిగిపోతున్నాయి. ఇలా ప్రజాప్రభుత్వాలు ప్రజలకు సేవలందించాల్సిన బాధ్యతలను విస్మరించి ఆర్థిక అసమానతలు రుణభారం పెంచడం భావ్యమా! ఎన్నికలవేళ ప్రజల సమస్యలను ఏకరువు పెట్టి, ఓటు బ్యాంకు పథకాల వల విసిరి, మరోవైపు భావోద్వేగాలను రెచ్చగొడుతూ ప్రజలను ఓట్ల కోసం మతాలుగా, కులాలుగా, ప్రాంతాలు విభజన రేఖలు గీసి, పూటకో మాటతో విద్వేష పూరిత సందేశాలను ఆత్మగౌరవం పేరుతో రెచ్చగొడుతూ అధికారంలోకి వస్తున్నారు. ఆ తరువాత వారి సొంత ఎజెండాలను అమలు చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరిస్తున్నా రు. ప్రజలు ప్రస్తుత సమకాలీన పరిస్థితులు, పరిణామాల నుండి చైతన్యవంతులు కావాల్సి ఉంది. నాటి నిస్వార్థ జాతీయోద్యమంలోని ప్రజా నాయకుల త్యాగాలను విస్మరిస్తున్న తీరును, రాజ్యాంగబద్ధ పాలన సాగించని విధానాల నుండి పాఠం నేర్చుకోవాల్సి ఉంది. నాటి నాయకులు సర్వం త్యాగం చేసి దేశానికి స్వాతంత్ర్యం తెస్తే ఆ తర్వాత డాక్టర్ అంబేద్కర్ దేశ ప్రజలందరికీ సమానమైన ఓటు హక్కును కల్పించారు. ఆనాడే వారు స్వేచ్ఛ సమానతలు సాధించాల్సిన బాధ్యత నేటి పాలకులపైనే ఉందని నొక్కి చెప్పినారు. కానీ అవి యేవి సంపూర్ణంగా అమలు జరగడం లేదు. ప్రజలు నేటి పాలకుల వైఫల్యాలు, స్వార్థ విధానాల మూలంగా దాపురించిన అనుభవాల నుండి చైతన్యం పొందాలి. లేదంటే మళ్లీ రాజకీయ పార్టీ వలలో పడి మోసపోతే చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే లాభం లేదని గమనించాలి. ●

# 'మహా' గోసకు పరిష్కారం లభించేదెలా?

సంపత్ గడ్డం

నిజాం ఆధ్వర్యంలో హైదరాబాద్ సంస్థానంగా కొనసాగిన తెలంగాణ, మహారాష్ట్రలోని ఆరు జిల్లాలు, ఇటు కర్ణా టక ఉన్నాయి.అయితే నిజాం అనంతరం ఏర్పడిన ఆయా రాష్ట్రాలవల్ల హైదరాబాద్ సంస్థానంలోని మహారాష్ట్ర ప్రాంతాలు ఆ పరిధి లోకి కర్ణాటక ప్రాంతాలు చేరాయి. కాగా తెలంగాణను బలవంతం గా ఆంధ్రలో విలీనంచేయడంతో దాదాపు ఏడుదశాబ్దాలు ఈ గడ్డ పడ్డ గోస అందరికి తెలిసిందే. అయినప్పటికీ తెలంగాణ విముక్తి కోసం ఏ నాయకుడు బలంగా కొట్లాడిన దాఖలాలు లేవు. మరో వైపు తెలంగాణకు రావలసిన వాటాపై నిలదీసిన నాయకుడు లేక పోవడంతో తెలంగాణ తరతరాలుగా అన్యాయానికి గురవుతూనే వచ్చింది.తెలంగాణ రాష్ట్రం ఏర్పడితేనే సబ్బండ వర్గాల బతుకులు బాగుపడతాయని ఉద్యమ రథసారధి కెసిఆర్ బలమైనసంకల్పంతో రాష్ట్రాన్ని సాధించుకొని నేడు కేవలం9ఏళ్ల కాలంలోనే దేశానికే మార్గదర్శకంగా నిలిచేలా ప్రస్తుతం తెలంగాణ గడ్డ నిలుస్తుంది. తెలంగాణ రాష్ట్ర ఉద్యమం ఆరంభం రాజకీయ ఉద్యమంతో నాంది పలికింది. ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక సీట్లు సాధించి సత్తానుచాటింది. ఆ ఎన్ని కలతో తెలంగాణ ఉద్యమం ఓ శక్తిగా రూపుదిద్దుకున్నదని చెప్ప వచ్చు. ప్రస్తుతం ఉద్యమ రథసారధి కెసిఆర్ దేశంలో గుణాత్మక మార్పు కోసం కిసాన్ సర్కారును నిర్మించడానికి బిఆర్‌ఎస్‌ను ఏర్పాటు చేశారు. కాగా బిఆర్‌ఎస్ ఏర్పాటుతో మహారాష్ట్ర వాసుల్లో నూతన ఉత్సాహం నెలకొంది.ఆదిలాబాద్‌కు ఆనుకొని ఉన్న మహా రాష్ట్రకు చెందిన అనేక పల్లెలు తమ గ్రామాలను తెలంగాణలో కలపాలని ఆనాడే తీర్మానాలు చేశాయంటే అప్పటి నుంచే అక్కడి ప్రజలకు కెసిఆర్ నాయకత్వం పట్ల సుదీర్ఘమైన విశ్వాసం ఉన్న దన్న సంగతి గమనించవచ్చు. ఇటీవల బిఆర్‌ఎస్ ఆవిర్భావ సభ అనంతరం రెండో సభమహారాష్ట్రలోని నాందేడ్‌లో నిర్వహించారు. దీంతో అక్కడి ప్రాంత వాసుల నుంచి విశేష ఆదరణ వచ్చింది. తమ గోసలు తీర్చే నాయకుడు కెసిఆర్ అనే నమ్మకాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం భారతదేశంలోనే రైతులు ఆత్మహత్యలు అధికంగా ఉండే రాష్ట్రం మహారాష్ట్రనే ఉండడం బాధాకరం.మహారాష్ట్ర మీదుగా తెలంగాణకు వచ్చే గోదావరి, మంజీర నదుల వంటివి ఉన్న ఆ వనరులను రైతాంగానికి అందించడంలో పాలకుల నిర్లక్ష్యం తీవ్రంగా కనిపిస్తుంది.దీంతో దశాబ్దాలుగా మహా రాష్ట్రలోని ప్రజల బతుకులు మారడం లేదు. మరోవైపు ఇటు తెలంగాణ నుంచి అధిక సంఖ్యలో ముంబాయికి వలసలు ఉండేవి. అయితే ఆయా ప్రాంతాల్లో తెలుగు వారు వివిధ ప్రాంతా ల్లో వ్యాపారాలతో నివాసాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ప్రస్తుతం ఇది కూడా బిఆర్‌ఎస్ పార్టీకి అనుకూలంగా కలిసి వచ్చే అవకాశం ఉంది. సిఎం దూరదృష్టితో మహారాష్ట్రలోని గోసను విముక్తి చేయడానికి పక్కా ప్రణాళికలతో కృషిచేయడంతో మహారాష్ట్ర వాసులకు కెసిఆర్ మహా ఆశాకిరణంలా మారారు. దేశవ్యాప్తంగా రైతు సంక్షే మమే ఏకైక ఎజెండాగా ముందకు వస్తున్న కెసిఆర్ మొదటగా కిసాన్ సెల్ బాధ్యులను ఆయా రాష్ట్రాకు నియమిస్తూ వస్తున్నారు. అందులో భాగంగా మహారాష్ట్ర బిఆర్‌ఎస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షునిగా మాణిక్ కదమ్‌ను నియమించారు. దీంతో అక్కడ రైతులు, ఇతర వివిధ ప్రముఖులు బిఆర్‌ఎస్‌లో చేరి కిసాన్ సర్కారుతో బతుకులను బాగుపరుచుకోవడానికి ముందుకు వస్తున్నారు. పాత హైదరాబాద్ సంస్థానంలోని ఔరంగాబాద్, బీడ్, నాందేడ్, పర్బనీతో వివిధ ప్రాంతాల్లోని ప్రజలు సైతం కలిసిరావడం శుభపరిణామం. మరోవైపు మహారాష్ట్ర నలువైపులా ఇటు కర్ణాటక ప్రాంతాల నుంచి చేరికలు జరుగుతూ బిఆర్‌ఎస్ పార్టీ వేగంగా విస్తరిస్తోంది.అందుకు ప్రధాన కారణం కెసిఆర్ నాయకత్వమనే చెప్పవచ్చు. ఇటీవల మహారాష్ట్ర ఆప్ పార్టీ ఉపాధ్యక్షు నితోపాటు మరెంతో మంది బిఆర్‌ఎస్‌లో చేరుతున్నారు. అంటే మహారాష్ట్ర వాసులకు బిఆర్‌ఎస్ ప్రస్తుతం ప్రత్యామ్నాయంగా కన్పి స్తున్నది. సహజవనరులు ఉన్నా మహారాష్ట్రలోని ప్రజల రైతుల బతకులు బాగుపడలేకపోయాయి. దీంతో మహారాష్ట్రవాసులకు బిఆర్‌ఎస్ మహా ఆశకిరణంలా నిలుస్తుంది.బిఆర్‌ఎస్ అధినేత సిఎం కెసిఆర్ సైతం మహారాష్ట్రపై ప్రత్యేక దృష్టిసారించారు. అందుకు బిఆర్‌ఎస్ ఏర్పడిన తరువాత మొదటిసారిగా అక్కడ స్థానిక సంస్థల ఎన్ని కల్లో పోటీ చేయడానికి నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయాన్ని చూస్తుంటే తెలంగాణ రాష్ట్రం సాధన క్రమంలో ఇక్కడ స్థానిక సంస్థల్లో పోటీచేసి గెలుపొంది ప్రభావం చూపినట్లు మహారాష్ట్ర లోను స్థానికసంస్థల ఎన్నికలలో సత్తాచాటి దేశానికి ఓ సందేశాన్ని ఇవ్వడానికి సిద్ధమైందని భావించ వచ్చు. అబ్ కీ బార్ కిసాన్ సర్కార్‌తో కెసిఆర్ కదిలితే దేశంలోని బిజెపి సంపన్నుల తో దోస్తీ చేస్తుంది.ఏదిఏమైనా తెలంగాణ ఉద్యమ రథసారధి మరోసారి దేశం కోసం తీసుకుంటున్న నిర్ణయాలకు మెజారిటీ ప్రజలు హర్షవ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వడివడిగా విస్తరి స్తున్న భారత రాష్ట్రసమితికి మహా రాష్ట్ర మణిహారంగా నిలువ నున్నది. బిఆర్‌ఎస్ ఆవిర్భావం తరువాత నాందేడ్‌లో తొలి సభనిర్వహించగా ఇప్పుడు నిర్వహిస్తున్న కందార్‌సభ మహాప్రభావం చూపిదేశ నలుమూలల బిఆర్‌ఎస్ వేగంగా విస్తరించనుందని చెప్పవచ్చు. ●

# నోట్ల రద్దు ఎవరికి లాభం?

మోటె చిరంజీవి

నోట్ల రద్దు పూర్తిగా మతిలేని చర్య. అనేక మంది పౌరులు నోట్లరద్దు కారణంగా కష్టాలుపడుతున్నారు. గంటల కొద్దీ ఎటిఎంల ముందు నిలబడి కొత్త కరెన్సీ కోసం అవస్థలు, మితంగా డబ్బులు ఇవ్వడం, ట్రాన్సక్షన్ తగ్గించడం జరిగింది. నోట్లరద్దు వల్ల బ్లాక్ మనీ, ఫేక్ కరెన్సీ మనుగడలో లేకుండాపోతుందని ప్రభుత్వం చెప్పింది.కానీ ఆ లక్ష్యం మాత్రం నెరవేరలేదు. సాధారణంగా ఆర్బీఐ బోర్డు రికమెండ్ చేస్తే నోట్లరద్దు జరుగుతుంది. కానీ ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయంతో నోట్లను రద్దు చేసింది. డీమానిటైజేషన్ విషయంలో ఇంత మెరుపు వేగంతో ఎందుకు వ్యవహరించారు?నోట్లరద్దు వల్ల కలిగే లాభనష్టాలపై అసలు చర్చించారా అన్న విషయాన్ని ఇప్పటివరకు తెలుపలేదు. నవంబర్ 7న రాసినలేఖ, ఆర్బీఐ బోర్డు అజెండాను ఇంతవరకు పార్లమెంటు ముందు పెట్టలేదు.ఏ పబ్లిక్ డొమైన్‌లో కూడా అదుబాటులో లేవు. దీన్ని బట్టే కేంద్రప్రభుత్వం ఈ విషయంలో ఎలా వ్యవహరించిందో అర్థం చేసుకోవచ్చు. దేశంలోని నల్లడబ్బు దొంగలను పట్టుకునేందుకు అవసరమైనదిగా కేంద్రప్రభుత్వం దీన్ని భావించింది. అది అట్టర్ ఫ్లాప్‌యింది. పెద్దనోట్ల రద్దువల్ల నల్లడబ్బును నియంత్రించకపోగా సామాన్య ప్రజలు అనేక కష్టాలకు గరవుతున్నారు. అంతే కాకుండా బడా కంపెనీలకు బాసట అయింది పెద్దనోట్ల రద్దు. పెద్దనోట్ల రద్దు విషయం జరిగి ఆరేళ్లు దాటిపోయినా, అనుకున్న లక్ష్యాలను సాధించలేకపోయింది కేంద్రప్రభుత్వం.అప్పుడురద్దయిన పెద్దనోట్లు 1000, 500 రూపాయల తాలూకు మొత్తం విలువ 15.41 లక్షల కోట్ల రూపాయలుగా రిజర్వుబ్యాంకు గణాంకాలు చెప్పింది.నోట్ల రద్దు జరిగిన సమయంలో చెలామణిలో ఉన్న కాగితపు కరెన్సీ మొత్తం విలువ 17.74 లక్షల కోట్ల రూపాయలు కాగా 2022 డిసెంబరు 23 నాటికి రిజర్వుబ్యాంకు గణాంకాల ప్రకారం ఈ మొత్తం 32.42 లక్షల కోట్ల రూపాయలుగా ఉంది. ఆశించినంత డిజిటల్ లావాదేవీలు పెరగకపోవడం,ఆన్‌లైన్ లావాదేవీలలో సుంకంపెంచడం, ఆన్‌లైన్ లావాదేవీలను నెలలో కొంత మేరకు మాత్రమే వాడుకోవాలని నియమ, నిబంధనలు పెట్టడం జరిగింది. అయినప్పటికీనీ ప్రైవేట్ యాప్‌ల ద్వారా లావాదేవీలు బాగానే జరిగాయి. జరుగుతున్నాయి కూడా. రద్దయిన 1000, 500 రూపాయల నోట్లస్థానంలో వెలువడిన 2000 రూపాయల నోట్లు నేడు సాధారణ చెలామణిలో కనబడడం లేదు. ఈ నోటు బడా బాబులు, బడా కంపెనీలు, రాజకీయనేతలు, రియల్‌ఎస్టేట్ వ్యాపారులు, కార్పొరేట్ దిగ్గజాలకు చేతుల్లోమాత్రమే కనిపిస్తున్నాయి. నోట్ల రద్దు లక్ష్యాలు ఏమైనప్పటికీ దాన్ని అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అనుసరించిన విధానం చట్ట విరుద్ధంగా ఉందని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.పెద్దనోట్ల ద్వారా రూపా



యి విలువ కూడా తగ్గిపోయింది. ఒక డాలర్‌కు 82 రూపాయల పైగా పెరిగింది. దీనికి కారణం కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వాలు అనే మాట వాస్తవం. పెద్ద నోట్ల రద్దు అంటూ ఆరున్నరేళ్ల కిందట ప్రధానమంత్రి నరేంద్రమోడీ తీసుకున్న ఏకపక్ష నిర్ణయంతో దేశ ఆర్థిక వ్యవస్థకు రూ.ఐదు లక్షలకోట్ల వరకూ నష్టంవాటిల్లింది. దేశ జిడిపి వృద్ధికి కీలకంగా పరిగణించే వ్యవసాయం, రియల్ ఎస్టేట్, నిర్మాణరంగం,హెల్త్‌కేర్, టూరిజం, హాస్పిటాలిటీ, మ్యానుఫాక్చరింగ్, బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసులు, యేవియేషన్, ఆటోమొబైల్ తదితర పదికిపైగా రంగాలు కుదేలయ్యాయి. ఈ ప్రభావంతో దాదాపు 62లక్షలమంది కార్మికులు,ఉద్యోగులు ఉపాధి కోల్పోయారు. మాన్యుఫ్యాక్చరింగ్, ఆటోమొబైల్, ఏవియేషన్, టెలికం ఇలా మరికొన్ని రంగాలపై కూడా పెద్దనోట్ల రద్దు నిర్ణయం తీవ్ర ప్రభావాన్ని చూపించింది. నగదు చెలామణిలో లేకపోవడం ఒకవైపు, డిజిటల్ చెల్లింపులపై అప్పట్లో అంతగా అవగాహన లేకపోవడంతో ఉద్యోగులకు వేతనాలు చెల్లించలేక పలువురు కంపెనీలను మూసివేశారు. దీంతో లక్షలాది మంది ఉపాధి కోల్పోయారు.ఆటోమొబైల్ సేల్స్ 70శాతం వరకు పడిపోయాయి.మొత్తం రూ.1.36 లక్షల కోట్ల వరకు ఆర్థిక వ్యవస్థకు నష్టం వాటిలినట్లు ఆర్థికరంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. పెద్దనోట్ల రద్దు ప్రకటనతో ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక దుకాణదారులు పాత రూ.500 రూ.1000 నోట్లను తీసుకోవడానికి నిరాకరించారు. డిజిటల్ పేమెంట్ల వాడకం అప్పటికీ పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాకపోవడంతో రైతన్నలు యాసంగి కాలాన్ని కోల్పోవల్సి వచ్చింది. నేషనల్ సీడ్ కార్పొరేషన్ దగ్గర 1.38 లక్షల క్వింటాళ్ల గోధుమ విత్తనాలు అలాగే ఉండిపోయాయంటే పరిస్థితి ఏ స్థాయిలో అదుపుతప్పిందో అర్థంచేసుకోవచ్చు.మరోవైపు అప్పటికే పంట వేసిన రైతన్నలు కూలీలకు నగదు ఇవ్వలేక కోతలను నిలిపేశారు. దీంతో వేలాది మంది రైతు కూలీలు ఉపాధి కోల్పోయారు. ఇక అప్పటికే చేతికొచ్చిన పంటను విపణిలో విక్రయించడానికి చిన్న, సన్నకారు రైతులు అరిగోసలు పడ్డారు. ఇలా మొత్తంగా పెద్దనోట్ల రద్దు నిర్ణయం వల్ల రెండేళ్లపాటు సాగురంగం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. భారత స్థూల విలువ జోడింపు (జిడిపి)లో సగభాగంగా పరిగణించబడే వ్యవసాయం, తయారీ, నిర్మాణం వంటి రంగాలు నోట్ల రద్దుతో కుదేలయ్యాయి. దేశంలో ఉద్యోగాలు సృష్టించడంలో ఈ మూడు రంగాలదే కీలకపాత్ర. జీవిఏనుమొత్తం ఉత్పత్తుల విలువ, అందించిన సేవల ఆధారంగా లెక్కిస్తారు. జివిఏ గణాంకాలను విశ్లేషిస్తే ఈ మూడు రంగాలు కొన్నేళ్లుగా ఎనిమిది శాతం వృద్ధిరేటుతో ముందుకు వెళుతున్నాయి. ఈ గణాంకాలు నోట్ల రద్దుకు ముందు నమోదయ్యాయి. కానీ నోట్ల రద్దు తర్వాత గణాంకాలను విశ్లేషిస్తే తర్వాతి రెండు త్రైమాసికాల్లో ఈ రేటు 8 శాతం నుంచి 4.6 శాతానికి పడిపోయింది. పెద్దనోట్ల రద్దు ద్వారా కార్మికులు, కర్షకులు, బడుగు బలహీన వర్గాల ప్రజలు, చిరు వ్యాపారులు, దినసరి కూలీలు, రైతులు, వివిధ రంగాలలో పనిచేసేటువంటి కార్మికులు. సబ్బండ జాతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. నోట్ల రద్దు ద్వారా సామాన్య జనంపైన కూడా ప్రభావం పడి, వివిధరకాల పన్నుల రూపంలో కేంద్ర ప్రభుత్వానికి కట్టడం జరుగుతుంది. ●

# నితీష్‌కుమార్‌కు తలుపులు మూసేసిన బిజెపి

## కేంద్ర హోంమంత్రి అమిత్‌షా



**నవాడా(బీహార్), ఏప్రిల్ 2:** బీహార్‌ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌కు బిజెపి తలుపులు మూసేసిందని అలాగే ఆయన దేశ ప్రధాని కావాలన్న కలలు భ్రమగానే మిగిలిపోతాయని, ఎందుకంటే అక్కడ పోస్టు ఖాళీగా లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టంచేసారు. బీహార్‌లోని నివాడాలో జరిగిన ఒక బహిరంగసభలో ఆయన మాట్లాడుతూ ఈ బహిరంగసభనుంచే నేను స్పష్టంచేయాలని భావించానని, లలన్‌బాబు అంటే జెడియు జాతీయ అధ్యక్షుడు రాజీవ్‌రంజన్‌సింగ్ అలియాస్ లలన్‌సింగ్‌నుద్దేశించి అమిత్‌షా మాట్లాడుతూ బిజెపి మరెప్పటికీ కూడా నితీష్‌కుమార్‌కు తలుపులు మూసేసిందని గుర్తుంచుకోవాలని ఆయన ప్రకటించారు. ఇదేసభలో మాజీ నవాడా బిజెపి ఎంపి కేంద్ర మంత్రి గిరారాజ్‌సింగ్ కూడా ఉన్నారు. గత ఏడాదిసెప్టెంబరులో పూర్నియాలో జరిగిన బహిరంగసభలో కూడా అమిత్‌షా ఇదేవిధంగా ప్రకటించారు.

నితీష్‌కుమార్‌కు బిజెపి తలుపులు మూసేసిందని అప్పట్లో ప్రకటించారు. నితీష్‌కుమార్ పార్టీ జెడియు బిజెపితో గత ఏడాది ఆగస్టులో బంధం తెంచేసుకుని మహాఘటబంధన్‌ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఈ కూటమిలోజెడియుతోపాటు మరో ఆరు పార్టీలున్నాయి. వీటిలో రాష్ట్రీయ జనతాదళ్, కాంగ్రెస్ పార్టీలు కూడా భాగస్వాములే. మళ్లీ ఆదివారం నవాడా సభలో అమిత్‌షా నితీష్‌కుమార్‌నుద్దేశించి ఘాటు వ్యాఖ్యలుచేసారు. ఒకరు దేశానికి ప్రధాని కావాలని కలలు కంటున్నారని, మరొకరు రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని తపనపడుతున్నారని, అయితే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బీహార్‌ప్రజలు మాత్రం తప్పులుచేయరని, మొత్తం 40 లోక్‌సభ స్థానాల్లో ప్రధానిమోడీకోసం ఓటువేయాలని నిర్ణయించుకున్నారని అన్నారు. ఎప్పటికీ కూడా ఆయన లాలూప్రసాద్ తొడలమీదనే కూర్చునే దురదృష్టవంతుడని, ఆయన హయాం మొత్తం జంగిల్‌రాజ్‌గా నడిచిందని ఆయనకు తెలిసినా నితీష్ ఆయనతోనే పోతున్నారన్నారు. గతంలో నితీష్‌కుమార్‌ను తప్పుడు మామ, పాములాంటివాడని, మోసగాడు అని వ్యాఖ్యలుచేసిన తేజస్వి యాదవ్‌తోనే ఇపుడు నితీష్ అన్నీ మరిచిపోయి చేతులు కలిపారని ఎద్దేవాచేసారు. ఎన్నికల్లో ప్రజలు అన్ని గుర్తిస్తారని, ఈ మహాఘటబంధన్‌ను కూకటివేళ్లతో పెకలిస్తామని ఆయన అన్నారు. ఇదేరోజు ససారాంలో కూడా బహిరంగసభలో ప్రసంగించాల్సి ఉండగా ఉద్రిక్తవాతావరణం నెలకొనడంతో పర్యటన రద్దు చేసుకున్నారు. ససారామ్‌ను మరోసారి సందర్శిస్తానని, సామ్రాట్ అశోక్‌పై గౌరవభావంతో పర్యటిస్తానన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దాడులుచేసే ఆందోళన కారులకు గుణపాఠం చెపుతామని అన్నారు.

# ఎలాంటి పరిస్థితికైనా సాయుధ దళాలు సన్నద్ధం కావాలి

### కమాండర్ల ముగింపు సమావేశంలో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:** భారత్‌కు ఎదురవుతున్న సవాళ్లనుప్రతిఘటించేందుకు సన్నద్ధం కావాలని మిలిటరీ కమాండర్లకు ప్రధాని మోడీ పిలుపునిచ్చారు. జాతినిర్మాణంలోను, భద్రత కల్పించడంలోను, ప్రకృతి వైపరీత్యాల్లో అందిస్తున్న మానవతా సాయంపై మిలిటరీ కమాండర్లను మోడీ అభినందించారు. అలాగే మిత్రదేశాల్లో కూడా కమాండర్ల దళసేవలు ప్రశంసనీయంగా ఉన్నాయన్నారు. ఎదురయ్యే సవాళ్లను ప్రతిఘటించేందుకువీలుగా సాయుధ దళాలకు అవసరమైన ఆయుధాలు, టెక్నాలజీని కూడా అందిస్తున్నట్లు ఆయన అన్నారు. మిలిటరీ కమాండర్ల సదస్సు ముగింపు రోజున ఆయన త్రివిధదళ కమాండర్ల సమావేశంలో పాల్గొనిప్రసంగించారు. కమాండర్ల సదస్సులోనే ప్రధానమంత్రి సాయుధదళాల సన్నద్ధతను సమీక్షించారని, భద్రతపరిస్థితిని కూడా పరిశీలించారన్నారు. సిడిఎస్ జనరల్ అనిల్‌చౌహాన్ ప్రధానిమోడీకి మొత్తం సాయుధదళాల భద్రతా సన్నద్ధతపై పూర్తి నివేదిక ఇచ్చారు. డిజిటైజేషన్, సైబర్ సెక్యూరిటీ, సోషల్‌మీడియా సవాళ్లు, రక్షణరంగంలో స్వయంసమృద్ధి, అగ్నివీర్‌లను మిలిటరీ దళాల్లోకి చేర్చుకోవడం వంటివాటిపై చర్చలుజరిగాయి. త్రివిధ దళాలనుంచి సైనికులస్థాయినుంచి కూడా ఈ సదస్సులో ముఖాముఖి జరిగింది. అండమాన్ నికోబార్ కమాండ్ సైతం ఈసారి సదస్సులో పాల్గొన్నట్లు రక్షణమంత్రిత్వశాఖ మోడీ ప్రసంగం అనంతరం ప్రకటన విడుదలచేసింది. శరవేగంగా అభివృద్ధిచెందుతున్న భారత్‌కు భద్రతపరంగా తరచూ ముప్పు ఎదుర్కొంటున్నామని, సరిహద్దుల్లోనే కాకుండా త్రివిధ దళాలపరంగా ఎలాంటి పరిస్థితిని అయినా ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉండాలని ప్రధానిమోడీ సందర్భంగా కమాండర్ల సమావేశంలో పిలుపునిచ్చారు.



# అమెరికా టోర్నడోల వల్ల 26 మంది మృతి

**వియాన్నె,(యుఎస్),ఏప్రిల్ 2:** అమెరికా దక్షిణప్రాంతంలోను, మిడ్‌వెస్ట్‌ప్రాంతాల్లో ఏర్పడిన టోర్నడోలు సుమారు 26 మందిని పొట్టనపెట్టుకున్నాయి. చిన్న పట్టణాల నుంచి పెద్దనగరాలను సైతం ఈ టోర్నడోలు ముంచెత్తాయి. అర్కాన్సాస్ రాజధాని ఇల్లినాయిస్‌లో అత్యంత రద్దీగా జరుగుతున్న ఒక కార్యక్రమంపై ఇంటిపైకప్పుపడి అనేకమందిని గాయాలపాలుచేసింది. ఎనిమిది రాష్ట్రాల్లో టోర్నడోలు ఇళ్లు, వ్యాపారాలను ధ్వంసం చేసాయి. చెట్లను కూల్చివేసాయి. ఇరుగుపొరుగుప్రాంతాలపై చెట్లు కూలిపడ్డాయి. టెన్నెసీ కౌంటీలోనే తొమ్మిదిమంది చినపోయారు. మరో నలుగురు వియాన్నె, అర్కన్సాస్, సల్లివాన్, ఇండియానా, ఇల్లినాయిస్ వంటి పట్టణాల్లో చనిపోయారు. అలబామా, మిస్సిసిపీ, లిటిల్‌రాక్ వంటిప్రాంతాల్లో కూడా భారీ నష్టం సంభవించింది. సుమారు 2600కుపైగా భవనాలు దెబ్బతిన్నాయి. వియాన్నె పట్టణంలో సుమారు 8వేలమంది ప్రజలు నివసిస్తున్నారు. మెంఫిస్, టెన్నెసీకి పశ్చిమప్రాంతంలో ఈ పట్టణంఉంటుంది. ఒక హైస్కూలు పైకప్పు కూలిపడి తీవ్రనష్టం కలిగించింది. భారీవృక్షాలు నేలకొరిగాయి. బీటలువారిన గోడలు, కిటికీలు, పైకప్పులు అన్నీ దర్శనమిస్తున్నాయి మొత్తంగాచూస్తే టోర్నడోలు గతంలో ఎన్నడూలేనంత నష్టాని అమెరికాలోని దక్షిణప్రాంత ప్రజలకు కలుగచేసాయని స్పష్టం అవుతోంది.



# రాహుల్‌పై హరిద్వార్ కోర్టులో మరో పరువు నష్టంకేసు

**డెహ్రాడూన్, ఏప్రిల్ 2:** ఎఐసిసి మాజీ అధ్యక్షుడు, వాయనాడు మాజీ ఎంపి రాహుల్ గాంధీపై మరో పరువునష్టం కేసు దాఖలు అయింది. మొదటికేసు మోడీ ఇంటిపేరును అవమానించారని సూరత్‌లో పరువునష్టంకేసు దాఖలుకాగా ఈసారి ఆర్‌ఎస్‌ఎస్‌నుద్దేశించి కౌరవులని సంభోదించడంపై పరువునష్టంకేసు దాఖలు చేసారు. భారత్ జోడోయాత్రలో రాష్ట్రీయ స్వయంసేవక్‌సంఘ్‌నుద్దేశించి కౌరవ సమూహం అని సం భోదించడంపై న్యాయవాది అరుణ్ భదౌరియా పిటిషన్ వేయడంతో కేసు రిజిష్టరుచేసారు. ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్ కోర్టులో ఈమేరకు కేసు విచారణకు స్వీకరించారు. హర్యానాలో రాహుల్ తన జోడోయాత్రలో మాట్లా డుతూ ఆర్‌ఎస్‌ఎస్ 21వ శతాబ్దపు కౌరవ సమూహం అని వ్యాఖ్యానించినట్లు బదౌరియా ఆరోపించారు. ముఖ్యకూడలి సమావేశంల భారత్ జోడోయాత్ర సందర్భంగా హర్యానాలోని అంబాలాలో ఈ ఏడాది జనవరి 9వ తేదీ రాహుల్ గాంధీ మాట్లాడుతూ ఆర్‌ఎస్‌ఎస్‌సభ్యులు 21వ శతాబ్దపు కౌరవులని సంభోదించారని ఆయన ఆరోపించారు. కౌరవులు ఎవరని, 21వ శతాబ్దపు కౌరవులగురించి నేను చెప్పాలని భావిస్తున్నట్లు చెప్పిన రాహుల్ వారంతా ఖాకీ నిక్కర్లు తొడిగి, లాఠీ చేతబట్టినవారని, భారత్‌లోని ఇద్దరుముగ్గురు బిలియనీర్లు ఇపుడు ఈ కౌరవులతో కలిసి పయనిస్తున్నారని వ్యాఖ్యలుచేసినట్లు బదౌరియా ఆరోపించారు. విచారణకు స్వీకరించిన కోర్టు ఈనెల 12వతేదీకి వాయిదావేసింది. జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ శివసింగ్ ఈకేసును మిస్లేనియస్ కేసుగా పరిగణించి విచారణ చేస్తామని తెలిపారు. హరిద్వార్‌లోని కంఖల్ ప్రాంతానికి చెందిన రుద్రవిహార్ గ్రామస్తుడు అయిన కమల్ భదౌరియా ఆరెస్సెస్ సంఘ్ సభ్యునిగా పనిచేస్తున్న సంగతి తెలిసిందే. రాహుల్‌గాంధీ వ్యాఖ్యలవల్ల మొత్తం ఆర్‌ఎస్‌ఎస్ సభ్యులు ఎంతో మానసిక ఆందోళనకు గురయ్యారని ఆయన వ్యాఖ్యలు తనను కూడా ఎంతో బాధించాయని పిటిషన్‌లో పేర్కొన్నారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 3823, మృతి నాలుగు

### దేశంలో మొత్తం బాధితులు 4,47,22,605

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్2:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 3823 కేసులు నమోదయ్యాయి. మృతి నలుగురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తంబాధితులసంఖ్య 4,47,22,605కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,73,335 మంది కోలుకోగా 18,389 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,881కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.77 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,44,780కి చేరగా, 79,93,015మంది వరకు కోలుకున్నారు. 1,48,441మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,37,567కి చేరింది. అందులో 67,60,990 మంది కోలుకున్నారు. 71,624మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,77,636కి చేరింది. అందులో 40,36,053 మంది కోలుకున్నారు. 40,324మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,96,946కి చేరింది. అందులో 35,58,060 మంది కోలుకున్నారు. 38,050 మంది మరణించారు.

# అసోం వస్తే జైలుకు పంపిస్తామన్న వ్యాఖ్యలు సిఎం హోదాకు తగవు

### గువాహతిలో భారీ ఆప్ ర్యాలీలో ఢిల్లీ సిఎం కేజ్రీవాల్

**గువాహతి, ఏప్రిల్ 2:** అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ తనకు చేసిన హెచ్చరికలకు ధీటుగా కేజ్రీవాల్ ఆదివారం అస్సాం రాజధాని గువాహతిలో భారీ ర్యాలీ నిర్వ హించారు. బిశ్వశర్మ నాయకత్వంలో రాష్ట్రానికి ఒరగబెట్టిందేమీ లేదని, మురికి రాజకీయాలు చేస్తున్నారని, గడచిన ఏడేళ్లుగా రాష్ట్రానికి మంచిచేసిందేమీ లేదన్నారు. అస్సాం ముఖ్యమంత్రి భార్య నడుపుతున్న కంపెనీకి ఢిల్లీలో పిపిఇ కిట్ల సరఫరాకకు కాంట్రాక్టు ఇవ్వాలని సిఎం ఒత్తిడితెచ్చారని గతంలో డిప్యూటీసిఎం మనిష్ సిసోడియా చేసిన వ్యాఖ్యలపై అస్సాం సిఎం అస్సాం కనుక వస్తే ఈ ఆరోపణలపై తాను వెంటనే జైలులో పెడతానని హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలపై గువాహతి పర్యటనకు వచ్చిన కేజ్రీవాల్ అస్సాం ప్రజలు ఎంతో సహృదయులని హిమంతబిశ్వశర్మలాంటివారు కాదని, ఇకనుంచి అయినా శర్మ అస్సాం ప్రజల సంస్కృతి సాంప్రదాయాలు తెలుసుకోవాలని సూచించారు. తాను అస్సాం ముఖ్యమంత్రిని ఢిల్లీకి ఆహ్వానిస్తానని, ఢిల్లీ మొత్తం పర్యటింపచేస్తానని, తన ఇంటికి ఆహ్వానించి తేనీటి విందు ఇస్తానని కానీ శర్మ తరహాలో హెచ్చరికలుచేయడం ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తులకు తగదని కేజ్రీవాల్ వెల్లడించారు. ఇప్పటికీ తాను మోడీ విద్యార్హతలపైనే ప్రశ్నిస్తున్నానని, విద్యావంతులు స్ఫూర్తిదాయకమైన యువతను తక్కువ విద్యార్హతలున్నవారు పాలించడాన్ని ఈ తరం అంగీకరించరని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఢిల్లీ మోడల్‌లో ఈశాన్యరాష్ట్రంలో అభివృద్ధిని తెస్తామన్నారు. ఏడేళ్లపాలనలో సుపరిపాలన పేరిట ఈశాన్యప్రాంత ప్రజలను పార్టీలు మోసం చేసాయని, నిలువుదోపిడీ చేసాయన్నారు. కాంగ్రెస్ పార్టీకి 52 ఏళ్లు పగ్గాలిచ్చారని, పదేళ్లపాటు అసోం గణపరిషద్, బిజెపికి ఏడేళ్లపాటు అధికారం ఇచ్చారని, వారినుంచి మీరు సాధించిందేమిటని కేజ్రీవాల్ పేర్కొన్నారు. అందుకోసమే ఢిల్లీ ఇపుడు అస్సాంకంటే అభివృద్ధితో నడుస్తోందని, అదే తరహా అభివృద్ధిని అసోంలో కూడా ప్రవేశపెడతామన్నారు. పంజాబ్‌లో కూడా ఇదే తరహా ప్రగతి ప్రాజెక్టులు నడుస్తున్నాయని, అస్సాంలో అవకాశం వస్తే ఇక్కడ సైతం మంచి పనులుచేస్తామని కేజ్రీవాల్ అన్నారు. పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌మాన్‌కూడా ఢిల్లీ సిఎం వెంట అస్సాం పర్యటనలో పాల్గొన్నారు. ఇదిలా ఉంటే అస్సాంలో కేజ్రీవాల్ పార్టీ మెగా భారీ ర్యాలీ నిర్వహించడంపై ముఖ్యమంత్రి హిమంతబిశ్వశర్మ



మాట్లాడుతూ ఒక పిరికిపంద అని కేసులనుంచి తప్పించుకుంటూ ఢిల్లీ అసెంబ్లీ మాటున అబద్ధాలు వల్లెవేస్తున్నారని ఎద్దేవాచేసారు. తనపై అవినీతికేసు ఉందని, పెండింగ్‌లో ఉందని ఢిల్లీ ముఖ్యమంత్రిని చెప్పుకోనీయండి మనీష్ సిసోడియాపై నమోదుచేసి జైలుకు పంపించినట్లే తాను కూడా కేజ్రీవాల్‌పై కేసువేసి చర్యలు తీసుకుంటానని అస్సాం ముఖ్యమంత్రి స్పష్టం చేసారు.

# 68.40 కోట్లకు పెరిగిన ప్రపంచ వైరస్‌కేసులు

### 68.32 లక్షలకు చేరుకున్న కరోనా మృతులు

**జెనీవా, ఏప్రిల్ 2:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు భారీ ఎత్తున పెరుగుతున్నాయి. కొత్తకొత్త వేరియంట్లు, ఉపవేరియంట్లు, ఇన్‌ఫ్లుయేంజాలతో ప్రపంచదేశాలు కల్లోలం అవుతున్నాయి. ఆదివారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.40కోట్లమందికిపైగా వైరస్‌బారినపడి 68.32 లక్షలమంది చనిపోయినట్లు తేలింది. మరో 39,908 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంటే రికవరీలు భారీగానే ఉన్నాయి. 65.69 కోట్లమంది కోలుకున్నట్లు తేలింది. మరో 2.02 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.79 కోట్లమంది కరోనాబారినపడి 20.30 లక్షలమంది చనిపోయారు. మరో 6427మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.35 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.51 లక్షలమంది ఇప్పటికీ



వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.56 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 16.22 లక్షలమందిచనిపోయారు. 7149 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.12 కోట్లకుపైగా నమోదుకాగా మరో 27.76 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.52 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 15.40 లక్షలమందిచనిపోయారు. మరో 15,551 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.98 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.83 కోట్లకుపైగా కరోనా కేసులునమోదు కాగా 13.52 లక్షలమందిచనిపోయారు. మరో 10,172 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5,76,237 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 2,58,663 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,71,395 మందిపరిస్థితి ఇప్పటికీ ఆందోళనగానే ఉంది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.40 కోట్లమందికి కరోనాసోకి వారిలో 26,702 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదు కాగా మరో 1,51,707 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు ఆదేశాలు హెల్త్ బులిటెన్లు విడుదలచేసాయి.



# లోయలో పడ్డ బస్సు, ఇద్దరు మృతి

**డెహ్రాడూన్, ఏప్రిల్ 2:** ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం జరిగింది. ముస్సోరీ నుంచి డెహ్రాడూన్ వెళ్తున్న ఓ బస్సు అదుపుతప్పి లోయలో పడిపోయింది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందగా, డ్రైవర్‌సహా మరో 20మందికి గాయాలయ్యాయి. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇండో టిబెటన్ బార్డర్ పోలీసుల సాయంతో గాయపడినవారిని సమీపంలోని ఆస్పత్రులకు తరలించామని ముస్సోరీ పోలీసులు తెలిపారు. ప్రమాదానికి గురైన బస్సు ఉత్తరాఖండ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌కు చెందింది. ప్రమాదసమయంలో 25మంది ప్రయాణీకులు బస్సులోఉన్నారు. శేర్‌ఘాటీ సమీపంలో అదుపుతప్పి లోయలో పడింది. సుమారు 70 అడుగుల లోయలో పడినట్లు తెలుస్తోంది.

# సుపారీ ఇచ్చిన వారి పేర్లు చెప్పండి

### విచారించే అవకాశముంటుంది ప్రధాని మోడీకి కపిల్ సిబల్ సూచన

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 :** తన ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని, అందుకోసం సుపారీ కూడా ఇచ్చారని ప్రధాని నరేంద్రమోడీ చేసిన వ్యాఖ్యలపై రాజ్యసభ సభ్యుడు కపిల్ సిబల్ స్పందించారు. సుపారీ ఇచ్చిన వారి పేర్లు చెప్పాలని, అలాంటి వారిని విచారించేందుకు అవకాశముంటుందని ప్రధాని మోడీకి సిబల్ విజ్ఞప్తి చేశారు. 'తన ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు కొందరు రకరకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. తన సమాధి కట్టేందుకు కూడా కొందరు సుపారీ ఇచ్చారని మోడీజీ ఆరోపించారు. 1 వ్యక్తులు 2 సంస్థలు 3 దేశాలు..అందులో ఎవరున్నా..వారి పేర్లు చెప్పండి. ఇది దేశ రహస్యం కాకూడదు. వారిని విచారిద్దాం' అని కపిల్ సిబల్ అన్నారు. శనివారం భోపాల్‌లోని రాణి కమలాపతి స్టేషన్‌లో వందేభారత్ రైలును ప్రారంభించిన అనంతరం మోడీ మాట్లాడ్తూ సుపారీ వ్యాఖ్యలు చేశారు. తన ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు దేశం లోపల, దేశం బయట కొందరు పని చేస్తున్నారని ప్రధాని ఆరోపించారు. భారత్‌లో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది అని లండన్‌లో కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ఇటీవల వ్యాఖ్యానించడం పట్ల బిజెపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఓ క్రిమినల్ పరువు నష్టం కేసులో రాహుల్‌ను దోషిగా స్థానిక కోర్టు తేల్చడం, ఆయన లోక్‌సభ సభ్యత్వం రద్దు కావడం గమనార్హం. ఈ సంఘటనలను



దృష్టిలో పెట్టుకొని భారత్‌లోని పరిణామాల్ని గమనిస్తున్నామని బ్రిటన్, జర్మనీ ప్రకటించిన నేపథ్యంలో ప్రధాని మోడీ వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి.

# ట్రంప్‌కు వెల్లువెత్తిన విరాళాలు

### 24 గంటల్లో రూ.33 కోట్లు



**వాషింగ్టన్, ఏప్రిల్ 2:** లైంగిక వేధింపుల కేసు ఎదుర్కొంటున్న అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు అభిమానుల నుంచి సానుభూతి వ్యక్తమవుతోంది. పోర్న్‌స్టార్ స్టార్మీ డేనియల్స్ వివాదంలో విచారణకు మాన్‌హట్టన్ గ్రాండ్ జ్యూరీ అనుమతి ఇచ్చినట్లు వార్త వెలువడిన 24గంటల్లోనే ఆయనకు 4 మిలియన్ డాలర్ల(సుమారు రూ.33 కోట్లు) విరాళాలను అభిమానులు పంపించారు. అందులో 25 శాతం మంది తొలిసారి ట్రంప్ పట్ల అభిమానంతో విరాళాలు పంపినవారే కావడం గమనార్హం. అమెరికాలోని 50 రాష్ట్రాల నుంచి విరాళాలు వచ్చాయి. ట్రంప్ ప్రచా రానికి వస్తున్న సగటు విరాళం34 డాలర్లే. దీన్నిబట్టి ఎంతమంది సాధారణ ప్రజలు విరాళాలు ఇస్తున్నారో గుర్తించండి. న్యాయవ్యవస్థను ఆయుధంగా వాడుకోవడాన్ని అమెరికన్లు తిరస్కరిస్తున్నారని క్షేత్రస్థాయిలో వస్తున్న విరాళాలను బట్టి తెలుస్తోంది అని ట్రంప్ ప్రచార బృందం పేర్కొంది. 2024 అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి ట్రంప్ ఇప్పటికే ఆసక్తి చూపిన విషయం తెలిసిందే.

### డేనియల్స్‌కూ పెరిగిన ఇమేజ్..!

ట్రంప్‌పై ఆరోపణలు చేసిన పోర్న్‌స్టార్ స్టార్మీ డేనియల్స్‌కూ కలిసొస్తోంది. ఆమె ఫొటోలు, సంతకంతో కూడిన మర్చెండైజ్‌ను కొనేందుకు జనం ఎగబడుతున్నారు. డేనియల్స్ బికినీ ధరించిన చిత్రంలోపాటు ఆమె సంతకం ఉన్న టీ షర్టులకు ఆర్డర్లు పెరుగుతున్నాయి. ఒక్కోటీషర్ట్‌ను రూ.1600 నుంచి1700 వరకు విక్రయిస్తున్నారు.

# ఐఐటి మద్రాస్‌లో పిహెచ్‌డి స్కాలర్ ఆత్మహత్య

### ఈ యేడాదిలో మూడో ఘటన

**చెన్నై, ఏప్రిల్ 2 :** ఐఐటి మద్రాస్‌లో మరో విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సచిన్‌కుమార్‌జైన్(32) అనే పిహెచ్‌డి విద్యార్థి చెన్నైలోని వేలాచెరిలో తాను అద్దెకుంటున్న నివాసంలో ఉరేసుకొని ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. మృతుడు పశ్చిమబెంగాల్‌కు చెందిన విద్యార్థి. ఈ యేడాది ఐఐటి మద్రాస్‌లో ఇది మూడో ఆత్మహత్య కాగా, 2018 నుంచి 11 మంది విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారు.




పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆత్మహత్యకు పాల్పడిన సచిన్..మార్చి 31న 'ఐయామ్ సారీ..అంత మంచిగా ఏమీ లేదు అని వాట్సాప్ స్టేటస్ పోస్ట్ చేశాడు. దాంతో, మిత్రులు కొందరు అతని నివాసానికి వెళ్లి చూడగా..గదిలో ఉరేసుకొని కనిపించాడు. అం బులెన్స్‌లో ఆస్పత్రికి తరలించగా..అప్పటికే అతడు మృతి చెందినట్లు నిర్ధారించారు. సచిన్ మృతిపట్ల ఐఐటి మద్రాస్ ఓ ప్రకటనలో సంతా పం తెలిపింది. సచిన్ ఆత్మహత్యకు పాల్పడటం తమను తీవ్ర ఆందోళనకు గురి చేసిందని, ఉన్నత ప్రతిభావంతుడైన విద్యార్థిని కోల్పోవడం తీరని లోటని పేర్కొంది. అతని ఆత్మకు శాంతి చేకూ రాలని ప్రార్థించింది. ఈ యేడాది మార్చి 14న బిటెక్ మూడో సంవత్సరం విద్యార్థి వాయిపు పుష్పక్‌శ్రీసాయి(20) కూడా ఐఐటి మద్రాస్ క్యాంపస్‌లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్ప డ్డాడు. ఇతడు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విద్యార్థి. ఫిబ్రవరి 14న మహారాష్ట్రకు చెందిన రీసెర్చ్ స్కాలర్ కూడా అదే క్యాంపస్‌లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

# బిజెపిలో చేరిన జెడిఎస్ ఎమ్మెల్యే ఎటి రామస్వామి

**బెంగళూర్, ఏప్రిల్ 2:** జెడిఎస్ ఎమ్మెల్యే ఎటి రామస్వామి(71) బిజెపిలో చేరారు. గత ఎన్నికల్లో జెడిఎస్ తరఫున ఎమ్మెల్యేగా ఎన్నికైన రామస్వామి శుక్రవారమే తన శాసన సభ్యత్వానికి రాజీనామా చేశారు. శనివారం కేంద్రమంత్రి అనురాగ్‌ఠాకూర్ సమక్షంలో కాషాయం కండువా కప్పుకున్నారు. ఆర్కల్‌గూడు నుంచి రామస్వామి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. గతంలో కాంగ్రెస్‌లోనూ ఆయన పని చేశారు. వక్కలిగ వర్గానికి చెందిన రామస్వామి..డబ్బులతో నడుస్తున్న రాజకీయాల్లో తాను ఇముడలేనంటూ ఇటీవల వ్యాఖ్యానించారు. ఆయన ప్రాతినిధ్యం వహించిన ఆర్కల్‌గూడు స్థానాన్ని గతంలో తనకు ప్రత్యర్థిగా నిలుచున్న ఎ.మంజుకు జెడిఎస్ కేటాయించడం రామ స్వామికి ఆగ్రహం తెప్పించింది.

దాంతో, ఆయన బిజెపి లో చేరినట్లు భావిస్తున్నారు. ఎన్నికల షెడ్యూల్ విడు దలైన తర్వాత జెడిఎస్‌ను వీడిన రెండో ఎమ్మెల్యే రామ స్వామి. గుబ్బి నియోజకవర్గం ఎమ్మెల్యే ఎస్‌ఆర్ శ్రీనివాస్ జెడిఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. బిజెపికి చెందిన కుడ్లిగి ఎమ్మెల్యే కూడా శాసన సభ్యత్వానికీ, పార్టీకి రాజీనామా చేశారు. బిజెపి నుంచి ఈసారి ఆయ నకు టికెట్ రాకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.



# చత్తీస్‌గఢ్‌లో గ్రామస్థులను భయపెట్టిన కింగ్ కోబ్రా

### పట్టుకొని అడవిలో వదిలేసిన ఫారెస్ట్ సిబ్బంది

**రాయ్‌పూర్, ఏప్రిల్ 2:** చత్తీస్‌గఢ్‌లో ఓ కింగ్ కోబ్రా హల్‌చల్ చేసింది. కోర్బా జిల్లా పవన్‌ఖేడ్ గ్రామంలోని ఓ వ్యక్తి ఇంటి పెరట్లో 11 అడుగుల పొడవున్న కింగ్‌కోబ్రాను చూసి స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. ఈ విషయాన్ని వెంటనే అటవీ అధికారులకు తెలియజేశారు. ఘటనాస్థలికి చేరుకున్న ఫారెస్ట్ అధికారులు జనాలను దానికి దూరంగా పంపించారు. అనంతరం జితేంద్రసారథి నేతృత్వంలోని అటవీ బృందం కోబ్రాను చాకచక్యంగా పట్టుకొని సమీపంలోని అడవిలో వదిలేసింది. దాంతో, గ్రామస్థులు ఊపిరి పీల్చుకున్నారు. కింగ్ కోబ్రాను స్థానిక భాషలో పహార్ చిట్టి అని పిలుస్తారు. సాధారణంగా ఇలాంటి కింగ్‌కోబ్రాలు 20 నుంచి 21 అడుగుల వరకూ పెరుగుతాయి. ఈ జాతి కింగ్ కోబ్రాలు అరుదుగా కనిపిస్తాయి. ఇది ప్రపంచంలోనే అత్యంత పొడవైన, ప్రమాదకరమైన పాములలో ఒకటని జితేంద్రసారథి తెలిపారు.



# మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

## జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను




షేర్‌మహ్మద్‌పేట చెరువులోకి లక్షా డెబ్బై ఐదువేల చేప పిల్లలను, జగ్గయ్యపేటలో వైఎస్ఆర్ ఆసరా పథకం రుణమాఫీ చెక్కును మహిళలకు అందజేస్తున్న జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను.

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా మత్స్యకారుల సంక్షేమం కోసం పడవలు, వలలు ఏర్పాటు, చెరువుల అభివృద్ధి, చేప పిల్లల విడుదల కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టిందని ఏపి ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని షేర్ మహ్మద్‌పేట చెరువులోకి ఆదివారం లక్షా డెబ్బై ఐదువేల చేప పిల్లలను మత్స్యశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వవిప్ ఉదయభాను విడుదలచేశారు. ఈసందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ గ్రామీణప్రాంతాల్లోని చెరువులను అభివృద్ధి చేస్తూ చేప పిల్లలను పెంపకం దారులకు అందజేస్తూ, వారికి అవసరమైన సామగ్రిని కూడా ఏర్పాటుచేస్తూ మత్స్య సంపద ఎగుమతుల్లో దేశంలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలుపుతున్న ఖ్యాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి దక్కుతుందన్నారు. మత్స్య పరిశ్రమను మరింతగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. జగ్గయ్యపేట మండలంలోని గండ్రాయి గ్రామ చెరువులో కూడా 55 వేల చేప పిల్లలను వదిలినట్లు చెప్పారు. కాగా కార్యక్రమంలో కెడిసిసి చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, వైఎస్ఆర్‌సిపి నాయకులు, చేపల సొసైటీ అధ్యక్షులు సిరంశెట్టి రాఘవ, మత్స్యశాఖ డిడి అయ్యా నాగరాజు, శ్రీనివాసనాయక్, ఏడి సౌభాగ్య చక్రాణి, సహాయ ఇన్‌స్పెక్టర్ శ్యామ్ లెనిన్‌బాబు, ఎస్ఎం రంగారావు, విఎస్ఏ గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

**మహిళల ఆర్థిక స్వాలంబనకు జగన్మోహనరెడ్డి సంక్షేమ పథకాలు:** ఆంధ్రప్రదేశ్‌లో మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించాలనే తలంపుతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలుపరుస్తున్నారని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలోని ఉక్కు కళావేదిక సమావేశ మందిరంలో ఆదివారం సాయంత్రం వైఎస్ఆర్ ఆసరా మూడో విడత పథకం రుణ మాఫీ చెక్కులను ఉదయభాను పంపిణీచేశారు. సభలో ఉదయభాను ప్రసంగిస్తూ జగ్గయ్యపేట నియోజకవర్గ వ్యాప్తంగా రూ.48 కోట్ల లబ్ధి జరిగితే జగ్గయ్యపేట పట్టణంలో 7,317 పొదుపు సంఘాలకు 6 కోట్ల 14 లక్షల రూపాయిల లబ్ధి అక్కచెల్లెమ్మలకు సమకూరిందన్నారు. జగ్గయ్యపేట మండల పరిధిలో 1623 పొదుపు సంఘాలకు 16,230 మంది అక్కచెల్లెమ్మలకు రూ.13 కోట్ల 77 లక్షల ఆసరా నిధులు పంపిణీచేసినట్లు చెప్పారు. అలాగే శ్రీనిధి ఉన్నతి కింద 860 మంది సభ్యులకు రూ.4 కోట్ల 30 లక్షలు పంపిణీచేసినట్లు తెలిపారు. గతంలో సున్నా వడ్డీ పథకాన్ని చంద్రబాబు నీరుగార్చారని, రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి అక్కచెల్లెమ్మలను మోసగించారని ఆరోపించారు. కాగా కార్యక్రమాల్లో సామినేని విమలాభాను ఫౌండేషన్ అధ్యక్షురాలు విమలాభాను, కెడిసిసి చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, హాఫీజున్నీసా, యార్డు వైస్ చైర్మన్ మానేపల్లి నాగబ్రహ్మం, పట్టణ సచివాలయాల కన్వీనర్ తుమ్మేపల్లి నరేంద్రరావు, దుర్గమ్మ గుడి ధర్మకర్తలు నంబూరి రవి, ఆలూరి కృష్ణవేణి, సిఎంఎం ఇన్‌ఛార్జి సుజాత, పట్టణ సమైక్య అధ్యక్షురాలు మునిహెర, సిఇఓలు, ఆర్పీలు, పొదుపు సంఘాలసభ్యులు పాల్గొన్నారు.

**ఆరునెలల శిశువు వైద్యానికి ఉదయభాను భరోసా**

వత్సవాయి మండలం కంభంపాడు గ్రామానికి చెందిన బేతంపూడి గోపి, సు ప్రియ దంపతుల ఆరునెలల కుమార్తె ఊపిరితిత్తుల వ్యాధితో బాధ పడుతున్న విషయం తెలుసుకున్న ప్రభుత్వవిప్ ఉదయభాను గ్రామ పార్టీ నాయకులతో ఆదివారం వెళ్ళి వైద్యం నిమిత్తం రూ.30 వేలు ఆర్థికసాయం అందజేశారు. అలాగే చిన్నారికి మెరుగైన వైద్యం అందింపజేసేందుకు ప్రభుత్వ పరంగా తోడ్పాటు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు.

**పశువులకు నాణ్యమైన వైద్యం అందించాలి**

గ్రామీణ పశువైద్యశాలల్లోని వైద్యాధికారులు పశువులకు నాణ్యమైన వైద్యం అందించాలని ప్రభుత్వవిప్ ఉదయభాను సూచించారు. మండలంలోని గౌరవరంలో గ్రామీణ పశు వైద్యశాలకు వితరణతో ఏర్పాటుచేసిన బీరువాలు, కుర్చీలను స్వయంగా ఉదయభాను సిబ్బందికి అందజేశారు.

**షేర్‌మహ్మద్‌పేట వైసిపి అధ్యక్షుడిగా సతీష్‌శర్మ**

జగ్గయ్యపేట మండలంలోని షేర్‌మహ్మద్‌పేట గ్రామ వైఎస్ఆర్‌సిపి అధ్యక్షునిగా జొన్నాభట్ల సతీష్‌శర్మను నియమిస్తూ ప్రభుత్వవిప్ ఉదయభాను ఆదేశాలను అందజేశారు. గ్రామంలో పార్టీని బలోపేతం చెయ్యాలని ఆకాంక్షించారు.

**దావుద్ షా దర్గా కమిటి చైర్మన్‌గా షేక్ ఖాజా**

ఎన్‌టిఆర్ జిల్లా వక్ఫ్‌బోర్డు నుండి దావుద్ షా దర్గా కమిటి చైర్మన్‌గా షేక్ ఖాజా నియమితులయ్యారు. నియామక ఉత్తర్వులను విప్ ఉదయభాను తన నివాసంలో అందజేశారు. కమిటి ఉపాధ్యక్షునిగా ఇదిర్స్, కార్యదర్శిగా షేక్ ఖాసిం, కోశాధికారిగా షేక్ మతిన్, కార్యవర్గ సభ్యునిగా అజిజ్ నియమితులు కాగా వారిని అభినందించారు.

# సొమ్ములు కోసం కుటుంబంపై దాడి
# భర్త మృతి, భార్య పరిస్థితి విషమం



కుటుంబం (ఫైల్)

**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త:** సొమ్ముల కోసం ఒక కుటుంబంపై కత్తితో దాడి చేసిన సంఘటన ఆదివారం తెల్లవారు జామున ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం మైసన్నగూడెం గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన తోణం శివ, భార్య చిన్ని, కుమారుడు మంగరాజులు పొగాకు బ్యారన్ వద్ద కూలీలుగా పనిచేస్తున్నారు. ఆదివారం తెల్లవారు జామున గుర్తు తెలియని వ్యక్తివచ్చి సొమ్ములు కోసం శివపై దాడి చేశాడు. అనంతరం అతని భార్య చిన్నిని తీవ్రంగా కొట్టి బెదిరించి బంగారం, కొంత నగదును కాజేశాడు. తీవ్రంగా గాయపడిన శివను తొలుత స్థానిక ప్రభుత్వాసుపత్రికి అక్కడ నుంచి గుంటూరు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. అతని భార్య చిన్ని పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. వారి కుమారుడు ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పేకాట మోజులో పడి నిందితుడు కొప్పాక రామకృష్ణ సొమ్ములు పోగొట్టుకోవడంతో పాటు మోటారు సైకిల్‌ను తాకట్టుపెట్టాడు. ఆ మోటారు సైకిల్ విడిపించుకోవడం కోసం ఈ దారుణానికి ఒడిగట్టినట్లు తెలుస్తోంది. జంగారెడ్డిగూడెం ఇన్‌ఛార్జ్ డీఎస్పీ కేవీ.సత్యనారాయణ ఆధ్వర్యంలో సీఐ బాలసురేష్, ఎస్సై సాగర్ బాబు దర్యాప్తు చేస్తున్నారు.

# 'షష్టిపూర్తి'-చిత్రం తెరకెక్కుతోంది

## సినీనటుడు రాజేంద్రప్రసాద్



**తిరుమల,ఏప్రిల్ 2 ప్రభాతవార్తప్రతినిధి:** త్వరలో షష్టిపూర్తిచిత్రం తెరకెక్కుతోందని, ఆగస్టులో చిత్రం విడుదలకావచ్చని సినీనటుడు రాజేంద్రప్రసాద్ తెలిపారు. శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు తెలుగుప్రజలకు కలగాలని ఆకాంక్షించారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్‌దర్శన సమయంలో నటుడు రాజేంద్రప్రసాద్ ఇష్టదైవమ్ వేంకటేశ్వరుని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మం డపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# వైఎస్ జగన్ రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తే
# నేను అంబేద్కర్ రాజ్యాంగం పట్టుకొచ్చా

## బత్తలపల్లి సభలో నారా లోకేష్ వెల్లడి



ఆదివారం బత్తలపల్లి బహిరంగ సభలో మాట్లాడుతున్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

**అనంతపురం, ఏప్రిల్ 2 ప్రభాతార్త బ్యూరో:** తాను మొదలు పెట్టిన పాదయాత్ర పూర్తయితే వైఎస్ఆర్ పార్టీ ఫ్యాన్ మాడిమసైపోతుందని, 58 రోజులకే 4మంత్రులు ప్యాకప్ అయ్యారట అని యువగళం పాదయాత్ర 58వ రోజున అనంతపురం జిల్లా బత్తలపల్లి బహిరంగసభలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ ఎద్దేవా చేశారు. ఆదివారం నారాలోకేష్ పాదయాత్ర బత్తలపల్లి మండలంలో కొనసాగింది ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగసభలో ఆయన మాట్లాడుతూ వైకాపా పార్టీ అధికారంలోకి వచ్చిన ఈ నాలుగేళ్లలో అభివృద్ధిలేక ప్రజలు అన్ని రకాలుగా మోసాలకు గురయ్యారన్నారు. రాష్ట్రంలో జగన్‌రెడ్డి రాజారెడ్డి రాజ్యాంగం తీసుకువస్తే తాను అంబేద్కర్ రాజ్యాంగం తీసుకువచ్చానన్నారు. నేను ముందే చెప్పినట్లు టెర్రరిస్టును కాదు ప్రజా రక్షణకు నిలబడే వారియర్‌ను జగన్‌రెడ్డి అని గుర్తు చేశారు. జగన్‌రెడ్డి చేసేవి అన్ని దొంగపనులే అని అందుకే చోర్‌మోహన్ అని పేరుపెట్టానన్నారు. కోడికత్తి, బాబాయ్ హత్య అని దొంగనాటకాలు ఆడడం జగన్‌రెడ్డికే చెల్లిందన్నారు. శ్రీకాళహస్తిలో మరో బడా చోర్ వున్నాడని, నోటికి ఏదివస్తే అది మాట్లాడే ఆయన జగన్‌ను ముఖ్యమంత్రిని కాకుండా చంద్రబాబు నరబలులు ఇచ్చారని వాగుతున్నాడన్నారు. అసలు నరబలి ఇచ్చింది ఎవరో రాష్ట్ర ప్రజలకు తెలుసున్నారు. టిడిపి అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు రద్దు చేస్తారంటూ జగన్‌రెడ్డి వాలంటీర్లతో ప్రచారం చేయిస్తున్నారని, రాష్ట్రానికి సంక్షేమ పాలన పరిచయం చేసిందే చంద్రబాబునాయుడన్నారు. జగన్‌రెడ్డి దగ్గర రెండు బటన్‌లు వుంటాయని ఒక బటన్ నొక్కితే మీ అకౌంట్‌కు రూ. 10లు పడుతుందని, అదే ఇంకో బటన్ నొక్కితే రూ. 100లు మీ అకౌంటు నుండి మాయవుతా యన్నారు. రాష్ట్రంలో అన్ని పన్నులు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నాడని, టిడిపి అధికారంలోకి వస్తే వాటన్నింటని తగ్గించి పేదవారికి అండగా నిలుస్తామన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి పబ్బం గడుపుతున్నారన్నారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ లేకుండా చేశారన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేయడంతో పాటు అనంతపురం విశాఖ, గుంటూరులో మూసివేసిన స్టడీ సర్కిళ్లను తెరిపిస్తామన్నారు. మధ్యం, అమ్మఒడి, ఇలా చెప్పుకుంటూ పోతే మోసాలు ఎన్నోవున్నాయన్నారు. రైతులను నట్టేట ముంచేందుకు మీటర్లు పెడుతున్నారన్నారు. నకిలీ మందులతో రైతులను ముంచుతున్నారన్నారు. మీటర్లు రాయలసీమ రైతులకు ఉరితాళ్లు అవుతాయన్నారు. పోలీసులకు టిఏ, డిఏలు ఎగొట్టడంతో పాటు జిపిఎఫ్ డబ్బులు లేపేశాడన్నారు. బిసిలు వెన్నుపోటు పొడిచి, పేరుకే బిసి కార్పొరేషన్లు ఏర్పాటు చేశాడన్నారు. బిసిలపై 26వేల అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నాడన్నారు. ముస్లింలను మోసం చేశాడన్నారు. ముస్లింలను వేదింపులకు గురిచేసి వారిపై అక్రమ కేసులు బనాయించి ఆత్మహత్యలు చేసుకునేలా వైకాపా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు.

తాము బిజేపితో పొత్తులో వున్నా ముస్లింలకు ఎటువంటి నష్టం చేకూర్చలేదన్నారు. అప్పర్‌భద్ర కోసం కేంద్రం రూ. 5300కోట్లు కేటాయించిందని, ఆ ప్రాజెక్టు పూర్తయితే రాయలసీమ ఎడారికాకతప్పదన్నారు. డ్రిప్ పరికరాలు రైతులకు అందించలేక పోయాడన్నారు. అన్నమయ్య ప్రాజెక్టు గేట్లు మరమ్మతులు మర్చిపోయాడని, తద్వారా ప్రాజెక్టు మొత్తం కొట్టుకుపోయి 81మంది చనిపోయారన్నారు. రాయలసీమలో ప్రాజెక్టులు రాకుండా చేసి నిరుద్యోగుల కడుపు కొట్టాడన్నారు. ధర్మవరం ఎంఎల్ఏ కేతిరెడ్డి కాదు నెంబరు టు కేడి అన్నారు. గుడ్‌మార్నింగ్ పేరుతో కలెక్షన్‌లు రాబడుతున్నాడన్నారు. నియోజకవర్గంలో ఎంఎల్‌కు కప్పం కట్టాల్సిందేనన్నారు. భూములుస్వాహా, గుర్రపు కోట, ఇలా చెపుకుంటూ పోతే ఎంఎల్ఏవి ఎన్నో అరాచకాలు వున్నాయన్నారు. ధర్మవరం మండలం గరుడంపల్లి వద్ద టిడిపి హయాంలో సోలార్ ప్రాజెక్టు కోసం 106 ఎకరాలు కేటాయిస్తే ఆ భూమిని తమ్ముడి పేరుమీద రాయించుకున్నాడన్నారు. పట్టణంలోని మున్సిపల్ రిజర్వుడు స్థలాలను అక్రమించుకున్నారన్నారు. ఇసుక దందాతో కోట్లు వెనకేసుకుంటున్నాడన్నారు. తాము అధికారంలోకి వస్తే చిత్రావతి ముంపు ప్రాంత రైతులకు అధిక మొత్తంలో పరిహారం అందిస్తామన్నారు. వైసిపి నాయకుల భూకబ్జాలు, అక్రమాలపై విచారణ చేయిస్తామన్నారు. పేదలకు టిడ్కో ఇల్లు పూర్తా చేసి ఇస్తామన్నారు. చేనేతలకు సంవత్సరానికి రూ. 24వేలు ఇస్తానని పాదయాత్రలో హామీ ఇచ్చిన జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన సంవత్సరం తర్వాత చేనేత నేస్తం అని పథకం ప్రారంభించాడన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే చేనేత వస్త్రాలకు జిఎస్టీ నుండి మిహాయింపు ఇస్తామన్నారు. ధర్మవరం తిరిగి అభివృద్ధి చెందాలన్నా పరిశ్రమలు వచ్చి మీ పిల్లలకు ఉద్యోగాలు రావాలి అన్నా టిడిపిని బారీ మెజారిటీతో గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. లోకేష్ పాదయాత్రకు బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ, ధర్మవరం మండలాలతో పాటు చుట్టుపక్కల మండలాల నుంచి భారీగా జనం తరలివచ్చారు. పాదయాత్ర పొడవునా బాణాసంచా కాల్చుతూ టిడిపి శ్రేణులు ఉత్సాహంగా కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరాం, మాజీమంత్రి పరిటాల సునీత, టిడిపి నాయకులు కందికుంట వెంకటప్రసాదు, బండారు శ్రావణి తదితులు పాల్గొన్నారు.

# తమ్ముడు చేసిన పాపం అన్నకు శాపం
# కారుతో సహా దహనం..సర్వత్రా దిగ్భ్రాంతి

**రామచంద్రాపురం/చంద్రగిరి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** వివాహేతర సంబంధం తమ్ముడు చేసిన పాపం అన్నకు శాపమై శత్రువులచే అగ్నికి ఆహుతి చేయబడిన విచాకర దుర్ఘటన శనివారం అర్ధరాత్రి మండల పొలిమేర గంగుడుపల్లి సమీపంలోని కురవకనం వద్ద చోటుచేసుకున్నది. పోలీసుల కథనం మేరకు చిత్తూరు జిల్లా, వెదురుకుప్పం మండలం, బ్రాహ్మణపల్లికి చెందిన జయరామయ్య, చెంచమ్మ దంపతులు ఇద్దరు కుమారులు నాగరాజు, పురుషోత్తం సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా బెంగుళూరులో పనిచేస్తున్నారు. గత కొంత కాలంగా బ్రాహ్మణపల్లి సర్పంచ్ చాణుక్య ప్రతాప్ తమ్ముడు రూపం జయ భార్యతో పురుషోత్తం సన్నిహితం కావడం, ఫోన్స్, వాట్సప్ మెసేజెస్, వీడియో కాల్స్ చేసుకునే స్థాయి నుండి వివాహేతర సంబంధానికి దారితీసింది. ఈ నేపధ్యంలో మహాశివరాత్రి రోజున తమ గ్రామ సమీపంలోని ఓ ఆలయం వద్ద పురుషోత్తం సదరు మహిళతో మాట్లాడటాన్ని రూపం జయ చూసి వార్నింగ్ ఇచ్చాడు. ఈ గొడవలు రెండు నెలలుగా జరుగుతున్నప్పటికీ ఒక పర్యాయం పురుషోత్తంను మట్టుబెట్టడానికి కత్తులతో వెళ్ళిన నిందితులను నాగరాజు సర్ధిచెప్పి పంపించాడు. ప్రమాదాన్ని పసిగట్టిన నాగరాజు తన తమ్ముడిని వెంటనే బెంగళూరుకు పంపించేశాడు. ఇది తెలుసుకున్న నిందితులు పలు విధాలుగా కక్షసాధింపు చర్యలకు పాల్పడ్డారు. నాగరాజు తిరుపతి సమీపంలోని అవిలాలలో నివశిస్తూ వర్క్ ఫ్రంహోమ్ పనిచేస్తున్నాడు. శనివారం ఉదయం రాజీ కోసం మాట్లాడేందుకు రమ్మని వెదురుకుప్పం మండలం, మొండి వెంగనపల్లికి చెందిన గోపి ఫోన్ చేసి నాగరాజును పిలిపించాడు. ఉయం నుండి రాత్రి వరకు తన భర్త ఎంతకీ తిరిగి రాకపోవడంతో నాగరాజు భార్య మధుమతి ఫోన్ చేయడంతో వస్తున్నానంటూ ఫోన్ కట్ చేశాడు. శనివారం రాత్రి రాజీ కోసమని వచ్చిన నాగరాజును నిందితులు తీవ్రంగా కొట్టడంతో పాటు కాళ్ళు చేతులు బంధించి కారులో వేసి కారుకు నిప్పంటించి సజీవ దహనం చేశారు. కారు మంటల్లో చిక్కుకోవడాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో హుటాహుటిన సంఘటనా స్థలికి చేసుకున్న పోలీసులు కారు అగ్నికి ఆహుతి కావడంతో దిగ్భ్రాంతికి గురయ్యారు. పరిసరాలను పరిశీలించిన పోలీసులకు ఒక బంగారు చైన్, చెప్పులు లభించడంతో తీసుకుని కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలికి చేరుకున్న మృతుడి తమ్ముడు, తల్లిదండ్రులు, భార్య కన్నీటిపర్యంతమయ్యారు. తమ్ముడు తప్పు చేస్తే నా భర్తను అన్యాయంగా చంపేశారంటూ మధుమతి గుండెలవిసేలారోధించడం



చూపరులను కంటతడికి గురిచేసింది. నా భర్తను పథకం ప్రకారం చాణుక్య ప్రతాప్, రూపంజయ, సుబ్రమణ్యంతో పాటు మరికొందరు హత్య చేసనట్లు మధుమతి పోలీసులకు ఫిర్యాదు చేశారు. జయరామయ్య, చెంచమ్మ కూలీనాలీ చేసి తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించడంతో పాటు ఇద్దరికీ పెళ్ళిళ్ళు చేసి మనస్సు కుదుట పడుతున్న వేళ ఇంతటి ఘోరం జరగడంతో దిగ్భ్రాంతికి లోనయ్యారు.

కారుతో సహా వ్యక్తి సజీవదహనంపై సమాచారం అందుకున్న ఏఎస్పీ వెంకట్రావ్, డిఎస్పీ నరసప్ప, సిఐ ఓబులష్, ఎస్ఐ వంశీధర్ పరిశీలించారు. సంఘటనా స్థలిలోని పోస్టుమార్టం నిర్వహించారు. కేసు నమోదు చేసి నిందితుల కోసం దర్యాప్తు చేపట్టారు.

# నా ప్రాణం ఉన్నంత వరకు రాప్తాడు నియోజకవర్గ ప్రజల కోసం పని చేస్తా!

**మంచి పని చేసే వారికి ఓట్లు వేస్తే పరిపాలన ఎలా ఉంటుందో చేసి చూపించాం..**

**రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి**




సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, ఆసరా చెక్కును అందజేస్తున్న దృశ్యం

**అనంతపురం, ఏప్రిల్ 2 ప్రభాతవార్త బ్యూరో :** నా ప్రాణం ఉన్నంత వరకు రాప్తాడు నియోజకవర్గం ప్రజలకు సేవ చేస్తానని, మంచి పని చేసే వారికి ఓట్లు వేస్తే పరిపాలన ఎలా ఉంటుందో చేసి చూపించామని, రేయ్ పప్పు.. నీకిదే వార్నింగ్. నిజాయితీగా ఉన్న వాడి జోలికి దయచేసి రావొద్దండి, నిజాయితీగా ఉండే వాడికి పొగరెక్కువ, దైర్యమెక్కువ, ఆత్మవిశ్వాసం ఎక్కువ, నేను తప్పు చేసే వాడినైతే ఎవరికైనా లొంగాలి, నా జన్మలో ఈ కట్టె కాలేదాకా నేను తప్పు చేయనంటే చేయను అని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం చెన్నేకొత్తపల్లిలో వైఎస్ఆర్ ఆసరా పథకాన్ని ఎమ్మెల్సీ మంగమ్మతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నా జీవిత కాలంలో నా సొంత డబ్బులతో పేద రైతులకు ఉచితంగా బోర్లు వేయించానన్నారు. దాదాపు 15 వేల మంది మహిళలకు గ్యాస్ కనెక్షన్లు ఇప్పించామని, 2వేల మందికి గొర్లు పంపిణీ చేశానన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో పరిటాల కుటుంబం 25 ఏళ్లలో చేయలేని పనులను నేను నాలుగేళ్లలో చేశానని గర్వంగా మీ ఎమ్మెల్యేగా, మీ అన్నగా, తమ్ముడిగా చెబుతున్నా.. చేసింది చెప్పుకునే అలవాటు లేదు, వారు సొంతంగా ఏమి చేయలేదు. ఒకవేళ ప్రభుత్వం ఏదైనా అంతో ఇంతో చేసిన పరిటాల కుటుంబం చేసిందని గొప్పలు చెప్పుకుంటారు. డబ్బాలు కొట్టుకోవడం వారికి అలవాటు అని ఎద్దేవా చేశారు. 15 కోట్ల రూపాయలు మా సొంత డబ్బు ఖర్చు చేసి మీ అందరి కోసం డెయిరీ నిర్మాణం చేసినా కూడా ఇంటింటికీ వచ్చి డబ్బా కొట్టుకోలేదన్నారు. మీ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశ్యంతో రోజుకు లక్ష లీటర్లపాలను సేకరించి విక్రయించేలా డెయిరీని నిర్మించానన్నారు. ఈ డెయిరీని ముఖ్యమంత్రితో ప్రారంభించాలని అడిగాం. అందులో భాగస్వామ్యం కావాలని 3700 మంది మహిళా పాడి రైతులు సంఘాలుగా ఏర్పాటు చేసుకుని వారి ఖాతాల్లోనే డబ్బులు పెట్టుకున్నారు. 3 కోట్ల 70 లక్షలతో డెయిరీ నిర్మాణం సాధ్యంకాదని భావించి ఆ డబ్బంతా సంఘాల ఖాతాల్లో నుంచి వెనక్కు తీసుకోవాలని ఏడాదిన్నర కిందటే చెప్పామన్నారు. దాదాపు అందరూ వెనక్కు తీసేసుకున్నారన్నారు. మా కుటుంబం దాతల సహకారంతో 15కోట్లు ఖర్చు చేసి డెయిరీని నిర్మించామన్నారు. దీనిపై మాకు ఎలాంటి హక్కులు ఉండవన్నారు. ఎవరైతే సభ్యత్వం పొందిన పాడి మహిళా రైతులందరికీ హక్కు ఉంటుంది. వారికే యాజమాన్యం వస్తుందన్నారు.

**పాడి రైతుల డబ్బు రోజుకు రూ.2కోట్లు తిన్న చంద్రబాబు:** రాష్ట్రంలో 1995 వరకు ప్రభుత్వ సహకార డెయిరీ ఉండేది. ఇందులో పాడి రైతులే భాగస్వాములు, చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే 1995లో రాష్ట్రంలో ఉన్న సహకార డెయిరీలన్నీ మూసేసి తాను ప్రైవేట్ హెరిటేజ్ డెయిరీని తీసుకొచ్చారన్నారు. లీటరుకు 12 చొప్పున రోజుకు 2 కోట్ల రూపాయలు పాడి రైతుల డబ్బును తిన్నోడు చంద్రబాబు అన్నారు. పరిటాల సునీ తమ్మ.. నీ మొగుడు కార్మిక మంత్రిగా ఉన్నప్పుడు రామగిరి బంగారు గనులు మూయించి కార్మికుల పొట్టకొడితే ఈ రోజు జగన్‌మోహన్‌రెడ్డి ఆ గనులు తెరిపించేందుకు చర్యలు తీసుకుం టున్నాడన్నారు. ప్రజలు మాకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మంచి పనులు చేస్తున్నాం, ఓటు వేసే టప్పుడు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలని సూచించారు. జాకీ గురించి దుర్మార్గంగా మాట్లాడు తున్నారు. ఏయ్ లోకేష్.. నువ్వేరా..జాకీ దొంగవు మాకు తెలుసు. ఇతగాడి బినామీ సంస్థకు 140 కోట్ల విలువైన 28ఎకరాల భూమిని 3కోట్లకు ఇచ్చాడు. ఆయనే మంత్రివాళ్ల నాయన ముఖ్యమంత్రి ఇక్కడ మహానటి మంత్రి, 2016 లో భూమి ఇచ్చారు. 2019జూన్‌దాకా అధికారంలో ఉన్నారు. మరి ఆ కంపెనీని ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నించారు. జలజీవన్ మిషన్ కింద చెన్నేకొత్తపల్లి మండలానికి రూ.30 కోట్లు నిధులు మంజూరయ్యాయి. మండల వ్యా ప్తంగా ప్రతి ఇంటికి తాగునీటికొళాయి ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం వైఎస్ఆర్ ఆసరా మూడో విడతకు సంబంధించి చెన్నేకొత్తపల్లి మండలంలో 9,271మంది లబ్దిదారులకు రూ.8.95 కోట్లమెగా చెక్కును ఎమ్మెల్యే చేతులు మీదుగా మహిళలకు అందజేశారు. కార్యక్రమంలో జడ్పిటిసిలు సర్పంచులు, ఎంపిటిసిలు కన్వీనర్లు, చైర్మన్లు నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# ఆంధ్రా సరిహద్దు గ్రామం జె అన్నవరంలో అబ్బురపర్చిన ప్రభుత్వ పాఠశాల బాలల భువన విజయం

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండల పరిధిలో ఆంధ్రప్రదేశ్ సరిహద్దు గ్రామమైన జె అన్నవరంలో గల ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవ వేడుకలో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అబ్బురపర్చాయి. 80 సంవత్సరాల పాఠశాల చరిత్రలో గడచిన ఐదేండ్ల కాలంలో మూడవ వార్షికోత్సవం శోభాయమానంగా జరిగింది. పాఠశాల హెచ్ఎం భూక్యా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభకు గ్రామ సర్పంచ్ మీగడ వెంకటేశ్వర్లు ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. సీనియర్ ఉపాధ్యాయులు కె వీరరాఘవయ్య పాఠశాల వార్షిక నివేదిక సమర్పించారు. ఉపాధ్యాయిని చల్లా శ్రీదేవి ఆధ్వర్యంలో భువన విజయం, పౌరాణిక, సోదెమ్మ, జాన పదం లెక్కల మాష్టారు సాంఘిక నాటకాలు, ఉషారాణి ఆధ్వర్యంలో ఆరు దశాబ్దా లనాటి పాట, ఉపాధ్యాయిన విజయలక్ష్మి ఆధ్వర్యంలో నృత్యాలు ప్రదర్శించిన చిన్నారులు ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేశారు. 1వ తరగతి నుండి 8వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులు తమ నృత్యాలతో ఉర్రూతలూగించారు.

కార్పొరేట్ స్థాయికి తగ్గకుండా లోకాస్ట్-నో కాస్ట్‌విధానంతో కార్యక్ర మాలను విజయవంతం చేసిన పాఠశాల సిబ్బందిని సర్పంచ్ వెంకటేశ్వర్లు అభినందించారు. పిఎంసి చైర్మన్ కృష్ణవేణి, గ్రామ పెద్దలు శివపాదం, చారుగుండ్ల భద్రయ్య, ఉపా ధ్యాయులు ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, వెం కట్రామ్, గోవిందన్, రాజ్యలక్ష్మి, జయసుధ, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



భువన విజయం ప్రదర్శిస్తున్న జె అన్నవరం ప్రభుత్వ పాఠశాల చిన్నారులు.

# వచ్చే ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులు వీరేనా?

● అభ్యర్థుల చేతులెత్తి లైన్ క్లియర్ చేస్తున్న నారా లోకేష్ ● ధర్మవరం నుండి పరిటాల శ్రీరామ్ పేరు ఓకే చేసినట్లేనా! ● కదిరిలో కందికుంట, పుట్టపర్తిలో పల్లెకు లైన్‌క్లియర్





**అనంతపురం, ఏప్రిల్ 2 ప్రభాతవార్త బ్యూరో:** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ యువగళం పేరుతో నిర్వహిస్తున్న పాదయాత్రలో రాబోయే ఎన్నికల్లో అభ్యర్థులుగా లైన్ క్లియర్ చేసే దిశలో ముందుకు అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. పాదయాత్రలోనే బాగా పనిచేయడంతో పాటు సర్వేనివేదికల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేసే దిశలో నారా లోకేష్ అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఆయా నియోజకవర్గాల్లో పర్యటించినప్పుడు ఒక నాయకుని చేతులెత్తడం ద్వారా పరోక్షంగా ఇతనికే టికెట్ అన్న దిశలో నారా లోకేష్ అభ్యర్థులను ప్రకటిస్తున్నట్లు తెలియవచ్చింది. పాద యాత్ర సందర్భంగా నారా లోకేష్ ఎవరి చేతు లెత్తాడోనని టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఆదివారం ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లిలో జరిగిన సభలో నారా లోకేష్ ప్రకటన చర్చనీయాంశమైంది. సభలో నారా లోకేష్ ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్‌ను ప్రజలకు చూపిస్తూ ఒక యువకుడు వున్నాడు ఇక్కడ, ఉత్సాహవంతుడు, కష్టపడే మనస్తత్వం వుంది నా పాద యాత్ర తరువాత మీ వద్దకు వస్తాడు మీరు ఆశీర్వదించండని నారా లోకేష్ ప్రకటించారు. ఈ ప్రకటనతో ధర్మవరం టిడిపి టికెట్ ఆశిస్తున్న పరిటాల శ్రీరామ్‌కు లైన్ క్లియర్ అయినట్లేనని టిడిపిలో చర్చ జరుగుతోంది. అదేవిధంగా కదిరి నియోజకవర్గం నల్లచెరువు మండలం జోగన్నపేటలో జరిగిన బహిరంగసభలో కదిరి టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్‌కు టికెట్ లైన్ క్లియర్ అయ్యే రీతిలో కందికుంట చేతిని నారా లోకేష్ పైకెత్తించి టిడిపిని గెలిపించండి వైసిపిని ఓడించండి అంటూ పిలుపునిచ్చారు. నారా లోకేష్ ఈ ప్రకటన ద్వారా కందికుంట అభిమానుల్లో హర్షం వ్యక్తమవుతోంది. అదేసభలో కదిరి మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాష వున్నప్పటికి ఆయనకు తగిన ప్రాధాన్యత నారా లోకేష్ ఇవ్వక పోవడాన్ని బట్టి రాబోవు ఎన్నికల్లో కందికుంటకే టిడిపి టికెట్ దక్కే అవకాశం వుందని టిడిపి వర్గాలు చెబుతున్నాయి. అలాగే పుట్టపర్తి శాసన సభ నియోజకవర్గం ఓడిసి మండల కేంద్రంలో నారా లోకేష్ పాదయాత్ర సందర్భంగా జరిగిన బహిరంగసభలో నారా లోకేష్ వ్యాఖ్యలు చర్చకు దారి తీస్తున్నాయి. నారా లోకేష్ తన ప్రసంగంలో రోజు మీకు అందుబాటులో వుండే పల్లె రఘునాథరెడ్డి కావాలా వారానికి ఒకసారి కనబడే వైసిపి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి కావాలా తేల్చుకోండని నారా లోకేష్ చెబుతూ మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి చేయి పైకెత్తి టిడిపిని గెలిపించండని ప్రజలను కోరడం చర్చనీయాంశంగా మారింది. పుట్టపర్తిలో కూడా పల్లె రఘునాథరెడ్డికి టిడిపి టికెట్ ఖరారైనట్లేనని ఇందుకు నారా లోకేష్ మాటలే ఉదాహరణ అని టిడిపి వర్గాలు చెబుతున్నాయి.

ఇదే సమయంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో నారా లోకేష్ పాద యాత్ర చేసినప్పుడు అక్కడ కూడా అభ్యర్థులను దాదాపు ఖరారు చేసే రీతిలో నారా లోకేష్ వ్యవహరించినట్లు సమాచారం. పలమనేరులో మాజీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి, శ్రీకాళహస్తిలో బొజ్జల సుధీర్, సత్యవేడులో హెలెన్, నగరిలో భానుప్రకాష్, చంద్రగిరిలో పులివర్తి నాని, పీలేరులో నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డిలను వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని యువనేత నారా లోకేష్ పాదయాత్రలో భాగంగా పరోక్షంగా క్యాడర్‌కు తెలియచేసినట్లు సమాచారం. ఈ విధంగా వచ్చే ఎన్నికల్లో వైసిపి ఓటమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ అడుగులు వేస్తోందని పాదయాత్రలోనే ముందస్తుగా అభ్యర్థులకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారని టిడిపి వర్గాలు చెబుతున్నాయి. ఏది ఏమైనా యువగళం పేరుతో నిర్వహించే పాద యాత్రలో నారా లోకేష్ ప్రత్యేకంగా మొగ్గు చూపే నాయకుని చేయి పట్టుకుని ప్రజలకు తెలియచేయడం చర్చనీయాంశంగా మారింది. నారా లోకేష్ పాదయాత్ర సందర్భంగా అభ్యర్థులను ప్రకటించే దిశలో ముందుకెళుతుంటే కొందరిలో సంతోషం మరికొందరిలో నిరాశ ఎదురవుతోంది.

# సీమాంధ్రలో పట్టాలు తప్పిన గూడ్స్ రైలు

## ఆలస్యంగా తిరుగుతున్న ప్రయాణికుల రైళ్లు

**గుంతకల్లు రైల్వే, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** ఆంధ్ర ప్రదేశ్‌లోని, అనంతపురం జిల్లా కల్లూరు రైల్వే స్టేషన్లలో ఆదివారం తెల్లవారు జామున ఓ గూడ్స్ రైలు పట్టాలు తప్పడంతో న్యూ ఢిల్లీ-



అనంతపురం జిల్లాలో పట్టాలు తప్పిన గూడ్స్ రైలు

బెంగుళూరు-తిరువనంతపురం ప్రధాన రైలు మార్గానికి అంతరాయం ఏర్పడింది. దీంతో ఈ మార్గంలో తిరిగే పలు రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయని రైల్వే వర్గాల తెలిపాయి. కర్ణాటకలోని నడవంద రైల్వే స్టేషన్ నుంచి గుజరాత్‌లోని సబర్మతి రైల్వే స్టేషన్‌కు సరుకు రవాణాతో వెళ్తున్న ఎస్‌బిటి బిసిఎసిఎం 3134 నెంబర్ గల రైలు, దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్, గుత్తి-ధర్మవరం సెక్షన్లలోని కల్లూరు రైల్వే స్టేషన్‌లో ఆదివారం తెల్లవారు జామున 1:40 గంటల సమయంలో కల్లూరు రైల్వే స్టేషన్లలోని రోడ్ నెంబర్ 3 దాటుతుండగా, గూడ్స్ రైలుకు చెందిన గార్డ్ 18వ బోగీ నెంబర్ 35261910430కు చెందిన వెనక భాగం ట్రాలీ ట్రక్, 19వ బోగీ నెంబర్ 34261910136 బోగీకి చెందిన రెండు ట్రాలీల ట్రక్కులు 20వ, బోగీలకు చెందిన నెంబర్ 34261910167 బోగీకి చెందిన ముందు భాగం ట్రాలీ ట్రక్కులు పట్టాలు తప్పాయి. అదృష్టవశ్శాత్తు సదరు రైలు లోకో పైలట్ డివిఆర్ రెడ్డి సకాలంలో స్పందించి సమయస్ఫూర్తితో చాకచక్యంగా వ్యవహరించి రైలును నిలపడంతో ఘోర ప్రమాదం తప్పింది. ప్రమాద సమాచారం డివిజనల్ కేంద్రానికి తెలియగానే రైలు మార్గాన్ని పునరుద్ధరణకై గుత్తి, గుంతకల్లుల నుంచి ప్రత్యేక ఎఆర్‌టి రైళ్లను ఘటన స్థలానికి తరలించి రైలు మార్గం పునరుద్ధరణ చర్యలు చేప ట్టారు. డిఆర్‌ఎం కె.వెంకటర మణరెడ్డి, ఆయా కీలక విభాగాల సం బంధిత ఉన్నతాధికారులతో డివిజనల్ కంట్రోలు కార్యక్రమంలో నుంచి రైలు మార్గం పునరుద్ధరణ పనులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, సమీక్షిస్తూ తగు సలహా సూచన లిస్తూ పర్యవేక్షించారు. అదనపు డిఆర్‌ఎం (ఆపరే షన్స్) సూర్యనారాయణ ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు, సీనియర్ సబార్డినేట్లు, కార్మికులతో కలిసి ప్రమాద స్థలానికి చేరుకుని రైలు మార్గాన్ని పునరుద్ధరించే చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంతో ఎగువ రైలు మార్గానికి ఏర్పడిన అంతరాయం కారణంగా, బెంగుళూరు నుంచి ముంబై వెళ్లే నెంబర్ 11302 ఉద్యాన్ ఎక్స్‌ప్రెస్, తిరువనంతపురం నుంచి ముంబై వెళ్లే నెంబర్ 16332 త్రివేంద్రం ఎక్స్‌ప్రెస్, యశ్వంతపూర్ నుంచి ఢిల్లీ వెళ్లే నెంబర్ 12213 దురంతో ఎక్స్‌ప్రెస్, మైసూర్ నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 16592 హంపి ఎక్స్‌ప్రెస్, బెంగుళూరు నుంచి నాందేడ్ వెళ్లేనెంబర్ 16593 నాందేడ్ ఎక్స్‌ప్రెస్, లాతూర్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 16584 లాతూరు ఎక్స్‌ప్రెస్ రైళ్లను గార్లదిన్నే, తాటిచెర్ల, అనంతపురం, ప్రసన్నాయ పల్లె, ఖాదర్ పేట్ రైల్వే స్టేషణ్లలో నిలిపివేశారు. రైలు మార్గం పునరుద్ధరణ అనంతపురం ఈ రైళ్లను నిర్ణీత వేగ నియంత్రణతో రైలు సర్వీసుల ను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపారు.

# వైఎస్సార్సీ పాలనలో ఎస్సీ, ఎస్టీ చట్టం దుర్వినియోగం: కన్నా ధ్వజం

**తెనాలి (గుంటూరుజిల్లా), ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** ఎపి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన వైసిపి పార్టీ దురుద్దేశ్యంతో ఏర్పడిన పార్టీ అని మోసపూరితమైన విధానాలే అమలవుతున్నాయని, ఎస్టీ ఎస్సీ చట్టాన్ని సైతం నేటి పాలకులు దుర్వినియోగం చేస్తున్నారని ఆదివారం తెనాలిలో టిడిపి కౌన్సిలర్ దేసు యుగంధర్‌ను పరామర్శించిన క్రమంలో మాజీ మంత్రి , తెదేపా నేత కన్నా లక్ష్మీనారాయణ విమర్శించారు. ఇటీవల మున్సిపల్ కౌన్సిల్ హాలులో జరిగిన ఉదంతం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరూ గమనించారని, సింగిల్ టెండర్ విధానం ద్వారా నిధులు దోపిడికి గురి అవుతున్నాయని ప్రశ్నించిన కారణంగానే ఆర్యవైశ్యుడైన దేసు యుగంధర్‌పై భౌతిక దాడికి పాల్పడ్డారని కన్నా లక్ష్మీనారాయణ మీడియాకు వివరించారు. జగన్ విధానం స్వంత వ్యాపారాలు, స్వంత ఏజెండా వీటిని ఎవరూ విమర్శించినా వైసిపి నాయకులు, కార్యకర్తలు దాడులకు తెగబడుతున్నారని అన్నారు. దోపిడి అనేది సిఎం నుండి గ్రామ సర్పంచ్ వరకు కొనసాగుతుందని ఆరోపించారు. ప్రశ్నించిన వారిపై అధికార పార్టీ దాడులు చేస్తే, దాడికి గురైన బాధితుడిపై పోలీసులు కేసులు పెట్టి అరెస్టుచేయడం విడ్డూరమే అన్నారు. కొన్ని జిల్లాల్లో వైసిపిగుండాలు కల్తీ విత్తనాలు అమ్ముతున్న పరిస్థితి ఈ విషయంపైనష్టపోయిన రైతులు ప్రశ్నిస్తే కేసులు పెట్టే పరిస్థితి ఉందన్నారు. వైసిపి దనదాహానికి రాష్ట్ర ప్రజలు బ్రతికే పరిస్థితి లేదన్నారు. కౌన్సిలర్ యుగంధర్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మరో మాజీమంత్రి పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు మాట్లాడుతూ కౌన్సిల్ హాలులో అధికార పార్టీ చేస్తున్న అక్రమాలపై ప్రశ్నిస్తే తమ కౌన్సిలర్‌పై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి అధికార మదంతో దాడులు యద్దేచ్ఛగా చేస్తుందన్నారు. సిఎం పర్యటన అంటేనే నాయ కులు వసూళ్ళకు తెగబడుతున్నారన్నారు. రాష్ట్ర సంపద సింగిల్ టెండర్ రూపంలో తావే దారులకు దోచి పెడుతున్నారని, అధికార పార్టీ చేస్తున్న ఆగడాలకు త్వరలోనే తగు మూల్యం చెల్లిం చుకోక తప్పదని అన్నారు. మాజీ మంత్రి ఆలపాటి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఇక్కడి ఎమ్మెల్యే ప్రోత్సాహంతోనే ఈ దమన కాండలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఆవు చేలోమేస్తే దూడ గట్టున మేస్తుందా అన్న సామెతె తీరుగా ముఖ్యమంత్రి జగన్‌నుండి క్రిందిస్థాయి వరకు దోపిడియే పరమావధిగా కొనసాగుతుందని తమ కౌన్సిలర్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని దీనిపై తమకు న్యాయం జరిగేవరకు పోరాటాలకు సిద్ధమేనన్నారు. ఈ క్రమంలో దేసు యుగంధర్ ఆరోజున కౌన్సిలర్ హాలులో చోటుచేసుకున్న పరిస్థితులను నాయకు లకు వివరించారు. యుగంధర్‌ను పరామర్శించిన వారిలో పార్టీలోని వివిధస్థాయి నాయకులు ఉన్నారు.



ఆదివారం తెనాలిలో మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ

# సమసమాజమే ధ్యేయంగా 'ప్రజాసేవ అంకిత్ పార్టీ'

## వ్యవస్థాపక అధ్యక్షుడు పివిఎస్‌ఎస్‌ఎస్ మూర్తి

**విజయవాడ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా ప్రతి కుటుంబానికి వసతులు కల్పించాలని, ఎస్సీ, బిసి, ఓసి సామాజిక వర్గాల వారిని ముఖ్యమంత్రులను చేయడం ద్వారా రాజ్యాధికారం కల్పించాలనే ఉద్దేశ్యంతో స్వార్థ రహితంగా ప్రజాసేవ అంకిత్ పార్టీని స్థాపించడం జరిగిందని వ్యవస్థాపక అధ్యక్షుడు పివిఎస్‌ఎస్ మూర్తి అన్నారు. ఆదివారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో జోనల్‌వారీగా పార్టీ సమన్వయ కార్యకర్తలను ఏర్పాటు చేసి, వారికి నియామక పత్రాలను అందించారు. ఆ క్రమంలో ఆయన మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం ఉద్యోగం లేని ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం, తినడానికి తిండి, కట్టుబట్ట కల్పించే ఉద్దేశ్యంతో మూడు సంవత్సరాల్లో ఇల్లులేని ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు ఏర్పాటు, మునుపటిలా రైతేరాజుగా చేస్తామని, ఉచిత వైద్యం, విద్య కల్పించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో పార్టీని స్థాపించామన్నారు. ఆ క్రమంలో పార్టీ మేనిఫెస్టో విడుదల చేశారు. బివెచ్ సుమిత్రానందన్‌ను పర్వపు పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాల సమన్వయ కర్తగాను, డి.నరేంద్రసాయిని కృష్ణ, గుంటూరు, ప్రకాశం జిల్లాల సమన్వయ కర్తగాను, ఎం. భరద్వాజని రాయలసీమ జిల్లాల సమన్వయ కర్తగా, షేక్ సుబాని'ని గుంటూరు పార్టీ రాష్ట్ర మైనారిటీ విభాగం ప్రెసిడెంట్‌గాను, కె.బులెయ్య మైలవరము నియోజకపార్టీ వైస్ ప్రెసిడెంట్‌గా, యు.రామకృష్ణను విజయనగరం జిల్లా గజపతి నగరం నియోజకవర్గ ఇన్‌చార్జిగాను నియమించి వారికి నియామక పత్రాలు అందచేశారు. కార్యక్రమంలో వివిధ జిల్లాల నుండి పార్టీ సభ్యులు, పార్టీ శ్రేయోభిలాషి ఫణికుమార్ పాల్గొని వారి అమూల్యమైన సలహాలు అందచేయడం జరిగింది.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ప్రజాసేవ అంకిత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు పివిఎస్‌ఎస్ఎస్ మూర్తి

# ధర్మరక్షణకు ఐక్యమత్యం అత్యవసరం: కంచి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి స్వామి



ఆదివారం భక్తుల నుద్దేశించి అనుగ్రహభాషణం చేస్తున్న విజయేంద్ర సరస్వతి స్వామి

**తెనాలి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** ధర్మరక్షణకు ఐక్యమత్యం అత్యవసరమని, మంచి పది మందికి పంచడం ఈ దేశం ఆచారమని హైందవ సనాతన ధర్మంలో ఉపనిషత్తులు ఈ విషయాన్నే చెబుతున్నాయని కంచి పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామివారు వాసవి మాత ఆలయంలో భక్తులనుద్దేశించి అనుగ్రహా బాషణ చేశారు. ఆదివారం రాత్రి బోసురోడ్డులోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో స్వామి నగరేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. తొలుత రామలింగేశ్వరపేటలోని పుచ్చా విజయ్ కుమార్ నివాసాన్ని సందర్శించిన స్వామిజీ, అనంతరం శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయానికి వేంచేశారు. ఆలయ సత్రం కమిటీ ఛైర్మన్ నూకల వేణుగోపాలరావు, ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్‌లు స్వామిజీకి పూర్ణకుంభ స్వాగతం పలికారు. విశేషంగా భక్తులు హాజరైన కార్యక్రమంలో స్వామిజీ శ్రీవాసవి మాతను దర్శించుకుని నగరేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీరమాసహిత సత్యనారాయణ స్వామివారి ఆలయంలో పూజలు చేసి భక్తులనుద్దేశించి అనుగ్రహాబాషణ చేశారు. లోకహితం కోసం పని చేయమని ధర్మం చెబుతుందని, అధికారంలో భాగస్వామ్యం, ఫలితాల్లో భాగస్వామ్యమే కాకుండా బాధ్యతల్లో కూడా భాగస్వామ్యం వహించడం ధర్మప్రతిష్టలో ఒక బాగమన్నారు. ప్రధానంగా మంత్ర ఉచ్చారణకు స్వరం ముఖ్యమని నాటి వేద పాఠశాలల్లో వేద అధ్యయనం, నేటి పరిస్థితుల్లో చోటు చేసుకుంటున్న అధునాతన విషయాలు మధ్య తేడాను వివరించారు. సనాతన ధర్మంలో అగ్ని ఉపాసనకు ఎంతో ప్రాధాన్యం ఉందన్నారు. అగ్ని దేవుడి ద్వారానే సమస్త దేవతలకు ఆహుతులను సమర్పించే వేద విద్య విశేషాన్ని భక్తులకు వివరించారు. వ్యక్తి జీవంలో చోటు చేసుకునే సంస్కరణలు వాటి ప్రాధాన్యతను వివరించారు. ఆర్థిక, సామాజిక, ధార్మిక వ్యవస్థలను మరింతగా బలోపేతం చేసుకోవాల్సిన అవసరం, ఇందు కోసం ఆలయాలు, అర్చక వ్యవస్థ, వేదాధ్యయనం అవసరాన్ని వివరించారు. గురుముఖంగా శ్రాస్తాన్ని తెలుసుకోవడం ద్వారా సత్‌ఫలితాలు చేరువవుతాయన్నారు. గురోపదేశం, మంత్రోపదేశం, వేదాధ్యయనం, నాడు నేడు ఉన్న పరిస్థితులు వివరించారు. అందరికి సమానమైన అవసరం ధర్మమని, ధర్మాన్ని కాపాడుకోవడం అంటే మనచుట్టూ ఉన్న సమాజాన్ని కాపాడుకోవడమేనన్నారు. త్రిలోక సంచారి అయిన నారద మహర్షి ద్వారా మానవజీవన విశేషాల్లో వికాసంలో ఉండాల్సిన మంచి లక్షణాలు వెలుగులోకి వచ్చాయని చెప్పారు. పుణ్యనధుల ప్రాధాన్యతను వివరించారు. నగరేశ్వరస్వామిని దర్శించుకోవడం ద్వారా తనకు కంచి క్షేత్రం మాడవీధుల్లో ఉన్న నగరేశ్వరస్వామి ఆలయం తలంపుకు వచ్చిందన్నారు. మన దేశం మొత్తం మీద 51శక్తి పీఠాలు ఉన్నాయని, అమ్మవారి శక్తి దేశమంతటా నిబిడీకృతమై ఉందన్నారు. ఆలయ సత్రం కమిటీ సభ్యులు, ప్రముఖ ఆర్యవైశ్యులు కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# టీనా చౌదరికి ఎన్టీఆర్ పురస్కారం



ఎన్టీఆర్ పురస్కారాన్ని అందజేస్తున్న దృశ్యం

**తెనాలి,(గుంటూరుజిల్లా), ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** శకపురుషుడు శత జయంతి మహోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం పెన్షనర్స్ అసోసియేషన్ హాలులో నిర్వహించిన సమావేశంలో రాజకీయ మార్గదర్శకుడిగా ఎన్టీఆర్ అనే అంశంపై సమీక్ష నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకురాలు పరుచూరి రమ్య, కవి ఆళ్ళ నాగేశ్వరరావును ఈ అంశంపై సుదీర్ఘ ఉపన్యాసం చేశారు. ఎన్టీ రామారావు సినీ నటుడిగా ప్రజల్లో విశేష అభిమానాన్ని చొరగొని తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పుడు అప్పటి అధికార పక్షం నాయకులు హేళన చేసిన అంశం, తద్వారా ప్రజలు ఇచ్చిన తీర్పు గమనిస్తే అప్పటి వరకు రాజకీయాల్లో పెను మార్పులకు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారని తెలిపారు. ప్రజలందరికి రాజకీయం అంటే ఏమిటో విడమరచి చెప్పిన నాయకుడు ఎన్టీఆర్ అని తెలుగుదేశం పార్టీ ద్వారా ఎంతోమంది నాయకులను ఎన్టీఆర్ తయారు చేశారని, రాజకీయ మార్గదర్శకుడిగా ఎన్టీఆర్ తయారుచేసిన నాయకులనే నేడు మనం చూస్తున్నా మన్నారు. అనంతరం నృత్య కళాకారిణి సినీ, టివి మన్నె టీనాచౌదరిని ఎన్టీఆర్ పురస్కారంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, దేవరపల్లి భవాని, ఎన్టీఆర్ జగన్, ముప్పానేని రాఘవరావు, దేవిశెట్టి భాస్కర్, వేముపల్లి మల్లిఖార్జునరావు, వెలగా సుభాష్‌చంద్ర బోస్, గుమ్మడిప్రసాద్, కనపర్తి మధుకర్, పినపాటి సురేష్, బొల్లినేని జ్యోతి, గడ్డిపాటి సీతారత్నం, మన్నెసత్యనారాయణ, శివకుమార్ పాల్గొన్నారు.

# అమూల్ పాల ధరలు పెంపు

**హైదరాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** అమూల్ పాల ధరలు మరోసారి పెరిగాయి. అమూల్ మార్కెటర్ గుజరాత్ కో ఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్ (జిసిఎంఎంఎఫ్) పాల ధరలలో లీటరుకు 2 రూపాయల చొప్పున పెంచింది. ఈ పెంచిన ధరలు వెంటనే అమల్లోకి వచ్చినట్లు సంస్థ ప్రకటించింది. ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో గుజరాత్ మినహా దేశం అంతటా లీటరుకు 3 రూపాయలు పెంచింది. ప్రస్తుతం అమూల్ గోల్డ్, అమూల్ తాజా, అమూల్ ఆవు, అమూల్ గెదె పాలకు ఈ పెరిగిన ధర వర్తిస్తుంది.

పెంపు తర్వాత ఫుల్ క్రీమ్ అముల్ గోల్డ్ ధర లీటరుకు 64 రూపాయలు, అ మూల్ శక్తి 58 రూపాయలు, అమ ఊల్ తాజా లీటరుకు 52 రూపా యలు, అమూల్ టీ స్పెషల్ 58 నుండి 60 రూపా యలుగా ఉంటుంది.

# రావణ వాహనంపై శ్రీ గంగా సమేత దుర్గామల్లేశ్వర స్వామివార్లు

## దుర్గమ్మను దర్శించుకున్న శ్రీ కైలాస ఆశ్రమ మహాసంస్థాన పీఠాధిపతి




ఆశీర్వచన మండపంలో శ్రీ కైలాస ఆశ్రమ మహాసంస్థాన పీఠాధిపతి జయేంద్రపురి మహా స్వామీజీ, పిటి ఉష

**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో చైత్రమాస బ్రహ్మోత్సవాల్లో 2వ రోజు సందర్భంగా మంగళవాయిద్యాలు కోలాటాలు మరియు ఇతర సాంస్కృతిక కార్యక్రమాల నడుమ రావణ వాహనంపై శ్రీ గంగా సమేత దుర్గామల్లేశ్వర స్వామివార్లు మల్లిఖార్జున మహా మండపం నుండి బయలుదేరి రథం సెంటర్, బ్రాహ్మణ వీధి, శ్రీనివాస మహల్ కోమల విలస్ సెంటర్, సామారంగం చౌక్, మెయిన్ రోడ్డు, రథం సెంటర్ మీదుగా రథం ఊరేగింపు మహా మండపాన్ని చేరుకుంది. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, ఈవో దర్బముళ్ల భ్రమరాంబ, పాలక మండలి సభ్యులు బుద్ధా రాంబాబు, బచ్చు మాధవీకృష్ణ, ఆలయ వైదిక మరియు అర్చక సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**శ్రీ స్వామి అమ్మవార్ల సేవలో ప్రముఖులు :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానమునకు బెంగుళూరు రాజరాజేశ్వరినగర్ శ్రీ కైలాస ఆశ్రమ మహాసంస్థాన పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ జయేంద్రపురి మహా స్వామీజీ ఆలయానికి రాగా, స్వామివారిని ఆలయ మర్యాదలతో ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ స్వాగతించగా, స్వామీజీ అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. వేద పండితులు స్వామీజీ వారికి వేదస్వస్తి పలుకగా స్వామీ వారు తన మంగళాశాసనములను అందచేశారు. అలాగే పద్మశ్రీ మరియు అర్జున అవార్డు గ్రహీత రాజ్యసభ సభ్యులు, ఐవోఏ ప్రెసిడెంట్ పిటి ఉష' రాగా వారిని ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, అమ్మవారి దర్శనానంతరం వేద పండితులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ వారికి ప్రసాదము, శేషవస్త్రము అందచేశారు.

# ముంబయి ఇండియన్స్‌పై రాయల్‌ఛాలెంజర్స్ ఘనవిజయం

**8వికెట్లతేడాతో ముంబయి జట్టు ఓటమి**

**16.2 ఓవర్లలోనే ఆర్సీబీని గెలిపించిన కింగ్‌కోహ్లీ**



**బెంగళూరు:** ఐపిఎల్ 16వ సీజన్‌లో రాయల్‌ఛాలెంజర్స్ నిజం గానే సవాల్ విసిరింది. పలుమార్లు టోర్నీ ఛాంపియన్‌గా నిలిచిన ముంబయి ఇండియన్స్‌పై ఎనిమిది వికెట్ల తేడాతో గెలుపొంది ఆరంభంలోనే విజయం బోణీ కొట్టింది. ముంబయి నిర్దేశించిన 172 పరుగుల లక్ష్యాన్ని ఆర్సీబీ కేవలం 16.2 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే నష్టపోయి ఛేదించింది బెంగళూరు జట్టులో ఓపెనర్లు కోహ్లీ 82 పరుగులుచేసాడు. 49 బంతుల్లోనే అర్థశతకాన్ని దాటేసాడు. కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ 43 బంతుల్లో 73 పరుగులుచేసి ఇద్దరూ హాఫ్ సెంచరీలు దాటేసి మెరుపులు మెరపించారు. తొలుత బ్యాటింగ్‌చేసిన ముంబయి నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 171 పరుగులుచేసింది. హైదరాబాదీ క్రికెటర్ తిలక్‌వర్మ ముంబయి ఇండియన్స్ స్కోరును పరుగులు పెట్టించాడు. 46 బంతుల్లోనే 84 పరుగులుచేసి వీర విహారంచేసాడు. టాస్‌గెలిచిన ఆర్సీబీ కెప్టెన్ ఫీల్డింగ్ ఎంచుకోవడంతో ముంబయి జట్టు తొలుత బ్యాటింగ్‌చేపట్టింది. ఇషాన్‌కిషన్ 13 బంతుల్లో పది పరుగులుచేసి ముంబయి ఇన్నింగ్స్‌ని కెప్టెన్ రోహిత్‌శర్మ ప్రారంభించాడు. కెప్టెన్ తన ఇన్నింగ్స్‌లో పది బంతుల్లో ఒకే ఒక్క పరుగుచేసాడు. కనీసం బంతిని మిడిల్‌చేయలేక తపనపడ్డాడు. ఆతర్వాత వచ్చిన కామెరూన్‌గ్రీన్ ఐదు, సూర్యకుమార్ యాదవ్ 15 పరుగులతో తక్కువ స్కోరుకే ఔట్ అయిపోయారు. ముంబయి జట్టు 8.5 ఓవర్లుముగిసేసరికి 48/4వద్ద నిలిచింది. దాంతో ముంబయి వందపరుగులు చేయడమే కష్టం అన్నట్లుగా ఉంది. అయితే ఐదోస్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన తిలక్‌వర్మ రెండోబంతినే సిక్స్‌గా మలిచి వీరవిహారంచేసాడు. స్వీప్, కట్‌షాట్స్ ఆడిన తిలక్‌వర్మ పేసర్ల బౌలింగ్‌లో ఫుల్, డ్రైవ్స్ తోపరుగులు రాబట్టాడు. ఆతనికి నీహాల్ వధీర 21పరుగులు, అర్షద్‌ఖాన్ 15 పరుగులతో మంచి సపోర్టు ఇచ్చారు. కాని టిమ్‌డేవిడ్ నాలుగు, హృతిక్ ఐదుపరుగులచేసి కీలక సమయంలో వికెట్‌నష్టపోయారు. చివరిబంతివరకూ క్రీజులో ఉన్న తిలక్ హెలికాప్టర్‌సిక్స్‌తో ముంబయి ఇన్నింగ్స్‌ను ముగించాడు. తర్వాత బ్యాటింగ్‌చేపట్టిన ఆర్సీబీ ఎనిమిది వికెట్లతేడాతో విజయం సాధించింది. కోహ్లీ, డుప్లెసిస్‌లు ఇద్దరే తొలివికెట్‌కు 148 పరుగులుజోడించి జట్టును విజయానికి చేరువచేసారు. తొమ్మిది ఓవర్లు ముగిసేసరికి ఆర్సీబీ వికెట్‌నష్టపోకుండా 80 పరుగులుచేసింది. 12ఓవర్లు ముగిసేసరికి 113పరుగులవద్దకు చేరింది. కామెరూన్‌గ్రీన్‌వేసిన 15.3 ఓవర్‌కు దినేశ్‌కార్తిక్ పరుగులు లేకుండానే తిలక్‌వర్మకు క్యాచౌట్ అయ్యాడు. 149 పరుగులవద్ద ఆర్సీబీ రెండో వికెట్‌కోల్పోయింది. తర్వాత వచ్చిన మాక్స్‌వెల్ వరుసగా రెండు సిక్స్‌లు బాదాడు. 16 ఓవర్లకు 161/2గా నిలిచింది. కోహ్లీ, మాక్స్‌వెల్‌లు ఇద్దరూ క్రీజులో నిలిచి మ్యాచ్‌ను గెలిపించారు.

# నీతా ముఖేష్, అంబానీ కల్చరల్ సెంటర్ లాంచింగ్

## అందాలను ఆరబోసిన క్రేజీ బ్యూటీలు



'అతిలోకసుందరి' దివంగత శ్రీదేవి కి ఇద్దరు కూతుళ్లు ఉన్న సంగతి తెలిసిందే. వారిలో జాన్వీ కపూర్, ఖుషీ కపూర్.. అయితే శ్రీదేవికి ఉన్న అతిలోకసుందరి అనే బిరుదు వీరిద్దరిలో ఎవరికి చెందుతుందనే సందేహం వచ్చినపుడు ఆల్‌రెడీ ఇండస్ట్రీలోకి వచ్చిన జాన్వీ కీ అంకిత మిస్తే, ఇపుడు రెండో కూతురు ఖుషీని ఏమని పిలవాలంటే ఆమెను జూని యర్ స్వీర్ అతి లోక సుందరి అని పిల వాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ఆమేరకు ఆమెలో అంత అందం కన్పిస్తోందని అంటు న్నారు. ఇటీవల నీతా ముఖేష్, అంబానీ కల్చ రల్ సెంటర్ లాంచింగ్ వేడుకలో జాన్వీతోపాటు ఖుషీ చెలరేగిపోయింది.. వేదిక వద్ద ఇతర నట వారసు రాళ్లతో పోలిస్తే ఖుషీ తన అందచం దాలతో ఆకట్టుకుందనే కామెంట్లు విన్పించాయి. ఆమె తన అందాన్ని పదింతలు ఎలివేట్ చేసే డిజైనర్ లుక్‌తో ఖుషీ తళుక్కు మెరిసింది.. బంగారు ఛాయ ఛమ్కీల డిజైనర్ లెహంగాలో ఖుషీ ఎంతో అందంగా కన్పించింది. జాన్వీ కంటే ఎత్తులో అధికరంగా ఉన్న బ్యూటీ ఖుషీ స్ఫూరద్రూపం ఎంతో హాట్‌గా కన్పించింది.. ఆర్యన్‌ఖాన్, మహానా ఖాన్, అనన్యపాండే వంటి ఇతర భామాలతో పోటీపడుతూ అమ్మడు వేదిక వద్ద హైలెట్‌గా నిలిచింది.. కాగా ఎన్‌ఎంఏసిసి గాలాలో అందరి దృష్టిని ఆకర్షించిన బ్యూటీస్‌లో ఖుషీ పేరు ప్రముఖంగా విన్పించటం విశేషం. దేశపు అతి పెద్ద సాంస్కృతిక వేదిక అయిన నీతా ముఖేష్ అంబానీ కల్చరల్ సెంటర్ గ్రాండ్ లాంచ్ ఈవెంట్ సోషల్ మీడియాను అత్యంత ఆకర్షించిన సెలబ్రిటీ సిస్టర్స్‌గా జాన్వీ, ఖుషీ పేర్లు మార్మోగాయి.. రెండు రోజులపాటు జరిగిన ఈగ్రాండ్ ఈవెంట్‌కు హాలీవుడ్ సహా భారతీయ చలనచిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు.

## కూతురుతో కలిసి గ్లామర్‌షో

బాలీవుడ్ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా తనదైన ముద్రవేసు కున్న నటి కాజోల్ మాజీ బ్యూటీగా బాలీవుడ్‌లో చాలా మంది స్టార్ హీరోలతో నటిం చింది.. తర్వాత అజయ్ దేవగన్‌ను



ప్రేమించి పెళ్లిచేసు కుంది. పెళ్లి తర్వాత సినిమాలకు చాలా ఏళ్లపాటు గ్యాప్ ఇచ్చింది.. మరలా ఇపుడిపుడే నటిగా బిజీగా అయ్యే ప్రయత్నం చేస్తుంది.. కాగా కాజోల్ కూతురు నైషా కూడ టీనేజ్ లోకి వచ్చింది. కూతుళ్ల ను కూడ బాలీవుడ్ సెలబ్రిటీస్ హీరో యిన్లుగా ఇండస్ట్రీకి పరిచయం చేస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా కాజోల్ కూతురుతో నైషాతో కలిసి ఒక ఫ్యాషన్ ఈవెంట్‌కు హాజరైంది.. అక్కడ తన కూతురుని మీడియాకు పరిచ యం చేసింది.. మోడర్ అవుట్‌ఫిట్ తో ఆకట్టుకుంది.. తల్లీకూ తుళ్ల కలిసి ఫొటోలకుపోజులు ఇస్తున్న వీడియో ఇపుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.. ఈ వీడియోలో నౌషా ఒక్కసారి ఫొటోలకు ఫోజులు ఇచ్చింది.





# 'రావణాసుర' మామూలుగా ఉండదు: రవితేజ



రవితేజ క్రైమ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'రావణాసుర'.. సుధీర్‌వర్మ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని అభిషేక్‌పిక్చర్స్, ఆర్‌టి టీమ్ వర్క్స్ బ్యానపై అభిషేక్ నామా, రవితేజ గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఈచిత్రం ట్రైలర్, టీజర్‌తో ఇప్పటికే భారీ అంచనాలను పెంచేసింది.. హర్ష వర్ధన్, భీమ్స్ సిసిరోలియో ద్వయం సంగీతం అందిసున్నారు. ఏప్రిల్ 7న ఈచిత్రం రిలీజ్ కాబోతున్న నేపథ్యంలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.. రవితేజ మాట్లాడుతూ, ఈచిత్రంతో అందరూ ఎంజాయ్ చేస్తారన్నారు. రోజ్ డ్యాన్స్‌లను అందరూ ఎంజాయ్ చేస్తారన్నారు. మేఘా, దక్ష కాంబినేషన్‌కి బ్రైట్ ఫ్యూచర్ ఉంటుందన్నారు. చాలా నమ్మకంగా ఉన్నామన్నారు. ఈసినిమా అందరినీ ఎంతగానో అలరిస్తుందని అన్నారు.. ఏప్రిల్ 7న విజల్స్ పడతాయన్నారు. యూనిట్ సభ్యులు, అన్నిశాఖలు సమిష్టిగా పనిచేశాయని అన్నారు. ఈచిత్రం పెద్ద విజయం సాధించి అందరికీ మంచి పేరు తెస్తుందనే నమ్మకంతో ఉన్నామన్నారు.. సుధీర్ ఈచిత్రంతో నెక్ట్స్ లెవల కు వెళ్లాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈచిత్రం కచ్చితంగా హిట్ అవుతుందని, చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నామన్నారు.. ఈచిత్రం మామూలుగా ఉండదని, సౌండ్ దద్ధరిల్లుతుందన్నారు. జై సినిమా అని అన్నారు. దర్శకుడు సుధీర్‌వర్మ మాట్లాడుతూ, నా మొదటి చిత్రం స్వామిరారా తర్వాత నాకు వచ్చిన మొదటి ఫోన్‌కాల్ రవితేజగారిదే అన్నారు. అప్పటినుంచి ఆయనతో సినిమా చేయాలని అనుకున్నానని కానీ కుదరలేదని, ఇప్పటికీ ఆ కోరిక తీరిందన్నారు.. అద్భుతమైన కథ, ఇంత మంచి కథ డైరెక్టు చేయటానికి నన్ను ఎంచుకోవటం ఆనందంగా ఉందన్నారు. హీరోయిన్స్ అందరూ అద్భుతంగా చేశారన్నారు. సుశాంత్ మరో సర్‌ప్రైజ్ అన్నారు . ఆయన్నికొత్తగా చూపించానని భావిస్తున్నానని అన్నారు. శ్రీకాంత్ అద్భుతమైన కథ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో సుశాంత్, నిర్మాత అభిషేక్ నామా, హర్షవర్ధన్ రామేశ్వర్, భీమ్స్ సిసిరోలియో, పూజిత,దక్ష,మేఘా ఆకాష్, వంశీ, ఎస్కేఎన్, సురేష్‌బాబు, గోపీచంద్ మలినేని, హను రాఘవపూడి, వివేక్ కూచిభొట్ల, హైపర్ ఆది, శ్రీకాంత్ విస్సా, కాసర్ల శ్యామ్ తదితరులు

## తైవాన్‌లోనూ షూటింగ్

'లోకనాయకుడు' కమల్‌హాసన్ మూవీ 'ఇండియన్2 ' చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది.. ఇటీవలే వైజాగ్, చెన్నై షెడ్యూల్స్ కూడ పూర్తయ్యాయి. రెండు భారీ షెడ్యూల్స్ అయినా ఎక్కడా విరామం తీసుకోకుండా వాటిని పూర్తిచేసింది యూనిట్. ఇందుకు యూనిట్ రెయింబవళ్లు శ్రమించింది. కమల్‌హాసన్ సహా కీలక నటీనటులలపై కీలకసన్నివేశాలను చిత్రీకరించారు. ముఖ్యంగా వైజాగ్ షెడ్యూల్‌లో సేనాపతిపై చిత్రీకరించిన సన్నివేశాలు కర్షణగా నిలుస్తాయని మేకర్స్ చెబుతున్నారు.. అయితే తైవాన్ షెడ్యూల్ అంతకుమించిగా ఉండబోతుందని తెలుస్తోంది. ఇపుడు తైవాన్‌లో షూట్ ప్లాన్‌చేసినట్టు తెలిసింది.. కీలక యాక్షన్ సన్నివేశాలు కోసం యూనిట్ తైవాన్‌కు




వెళ్తున్నట్టు అధికారికంగా ప్రకటన చేశారు. ఇందులో కమల్, ఎస్‌జె సూర్యలపై కీలక సన్నివేశాలు చిత్రీకరించనున్నారు. ఇవి ఎంతో నాచురల్‌గా ఉంటాయని, తైవాన్‌లోని కొన్ని ప్రత్యేకమైన లొకేషన్లలో అక్కడ లోకల్ ఫైటర్స్‌తో ఈసన్నివేశాల చిత్రీకరణ ఉంటుందని అంటున్నారు. సాధారణంగా ఇలాంటి నేపథ్యమున్నసినిమాల కోసం శంకర్ విదేశీ లొకేషన్లకు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వరు వీలైనంత వరకూ సెట్‌లోనే షూట్ చేస్తారు కానీ ఈసారి తైవాన్ వెళ్లటం వెనుక ఆసక్తికరమైన విషయాలు చాలానే కన్పిస్తున్నాయని అంటున్నారు. ఈ షెడ్యూల్‌తో దాదాపు చిత్రీకరణ పూర్తవుతుందని సమాచారం. ఆ తర్వాత పోస్ట్‌ప్రొడక్షన్ పనులు ప్రారంభం కానున్నాయని తెలుస్తోంది.

## శింబు కొత్త సినిమా 'పత్తు తల'

క్రేజీ స్టార్ శింబు హీరోగా నటించిన సినిమా పత్తు తల... ఒటెలి ఎన్ కృష్ణ దర్శకత్వం వహించారు. రీసెంట్‌గా మార్చి 30న రిలీజ్ అయిన ఈచిత్రం శింబు కెరీర్‌లోనే బిగ్గెస్ట్ ఓపెనింగ్స్ రాబట్టుకుంది.. 2017లో కన్నడలో సూపర్‌హిట్ అయిన మఫ్తీ చిత్రానికి రీమేక్‌గా వచ్చింది.. శింబు గెటప్‌తో పాటు అద్భుతమైన నటనకు ప్రశంసలు దక్కాయి.. ఏజీ రావణన్ అనే



గ్యాంగ్‌స్టర్ పాత్రలో ఆయన నటించారు. మామూలుగా శింబు సినిమాలంలే తమినాట ఫ్యాన్ షోస్ ఉంటాయి.. ఈచిత్రానికి ఫ్యాన్ షోస్ లేకపోయినా వర్కింగ్ డే అయినా రెగ్యులర్ రేట్స్‌తోనే ఆయన కెరీర్‌లోనే మోస్ట్ ఓపెనింగ్స్ తెచ్చుకుంది. ఈ మూవీ మొదటి రోజు 12.03 కోట్ల వసూళ్లు సాధించి సత్తా చాటింది... దీంతో ఇది కేవలం శింబు చరిష్మాతోనే సాధ్యమైందంటూ కోలీవుడ్ టాక్ రీమేక్ మూవీ అయినా తమిళ్‌తోపాటు జనరల్ ఆడియెన్స్‌కు కూడ కనెక్ట్ అయ్యేలా రూపొందించారు దర్శకుడు కృష్ణ.. అందుకు తగ్గట్టుగానే అద్భుతమైన రివ్యూస్ కూడ రావటంతో రెండో రోజు ఏకంగా 14 కోట్లు వసూలు బ్లాక్‌బస్టర్‌దిశగా దూసుకుపోతోందని మేకర్స్ తెలిపారు. గౌతమ్ కార్తీక్, ప్రియా భవానిశంకర్, అనుసితారా, గౌతమ్ మీనన్ ఇతర పాత్రల్లో నటించారు. ఏఆర్ రెహమాన్ సంగీతం మరో హైలెట్‌గా నిలిచింది. మొత్తంగా శింబుకు ఇది హ్యాట్రిక్ విజయంగా నిలిచింది..

## పిజ్జా తయారీ నేర్పించిన చెల్లెలు



స్టార్ హీరో రానా దగ్గుబాటి తన భార్య మిహికా బజాజ్ పుట్టిన రోజు సంద్భంగా హైదరాబాద్‌లోని వారి ఇంట్లో ఆమె కోసం క్యాండిల్ లైట్ పిజ్జా పార్టీని ఏర్పాటు చేసిన సంగతి విదితమే. అపుడు ఆర్డర్ చేసిన పిజ్జాలు డెలివరీ అయ్యాయి కానీ ఇపుడుఅలా కాదు. ఆయన తన సోదరి ఆశ్రిత (వెంకటేష్ కుమార్తె)తో కలిసి నేరుగా పిజ్జాలు లైవ్‌లో తయా రు చేశారు. పిజ్జా ఎలా తయారవు తుందో అన్నా చెల్లెళ్లు ఇద్దరూ వివరించిన తీరుఎంతగానో ఆకట్టుకుంది. తనకు ఛీజీ నాన్ వెజ్ పిజ్జా చాలా ఇష్టమని ఆశ్రిత అన్నయ్యతో చెప్పినతీరు ఫన్నీగా అన్పించింది.. రామానాయుడు నివాసం ఉన్న ఆ పాత ఇంట్లోకి కొంత గ్యాప్ తర్వాత రానా తన సోదరితో కలిసి అడుగుపెట్టారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.

## సీనియర్ నటుడు 'కాస్ట్యూమ్స్'కృష్ణ కన్నుమూత

తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖ కాస్ట్యూమ్స్ డిజైనర్, సీనియర్ నటుడు కృష్ణ కన్నుమూశారు.. 90,90ల్లో టాలీవుడ్‌లోని ఎందరో ఆర్టిస్టులకు ఆయన కాస్ట్యూమ్స్ డిజైనర్‌గా పనిచేశారు. వృద్ధాప్య సమస్యలతో చెన్నైలోని తన నివాసంలో ఆదివారం ఉదయం తుది శ్వాస విడిచారు.. ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం లక్కవరపు కోటలో జన్మించిన కాస్ట్యూమ్స్ కృష్ణ పలు సినిమాల్లో కూడ నటించారు. దివంగత దర్శకుడు కోడి రామకృష్ణ దర్శకత్వం వహించిన భారత్ బంద్‌తో ఆయన తన నట జీవితాన్ని ప్రారంభించారు.. కోడి రామకృష్ణ దర్శకత్వంలో వచ్చిన అనేక సినిమాల్లో కాస్ట్యూమ్స్ కృష్ణ నటించి ప్రశంసలు అందుకున్నారు. 'దేవుళ్లు', అల్లరి మొగుడు, పుట్టింటికి రా చెల్లి వంటి పలు సినిమాల్లో నెగెటివ్ రోల్స్‌లో నటించి మెప్పించారు.. విలన్‌గా క్యారెక్టర్ ఆర్టిస్టుగా, తాతగా, తండ్రిగా అనే పాత్రలతో మెప్పించిన



కాస్ట్యూమ్స్ కృష్ణ పెళ్లిపందిరితో నిర్మాతగా కూడ మారా రు.. తన కెరీర్‌లో 8 చిత్రాలను నిర్మించారు. కాస్ట్యూమ్ కృష్ణ కుటుం బానికి పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు తమ ప్రగాఢ సాను భూతిని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లోని విజయనగరంలోని లక్కవరపు కోటలో జన్మించిన కృష్ణ.. కోడి రామకృష్ణ దర్శకత్వం వహించిన భారత్ బంద్ చిత్రంతో తన నట జీవితాన్ని ప్రారంభించారు.. నటుడిగా మారక ముందే మాదాసు కృష్ణ ఆలియాస్ కాస్ట్యూమ్స్ కృష్ణ సినిమాలకు అసిస్టెంట్ కాస్ట్యూమ్స్ డిజైనర్‌గా తన కెరీర్‌ను ప్రారంభించారు.. సీనియర్ ఎన్టీఆర్, అక్కినేని, చిరంజీవి, బాలకృష్ణ, మోహన్‌బాబు, వెంకటేషన, నాగార్జున వంటి స్టార్ హీరోలతో పాటు వాణిశ్రీ, జయసుధ, జయ ప్రద,శ్రీదేవి వంటి టాప్ హీరోయిన్లకు కాస్ట్యూమ్స్ అందించి అతి తక్కువ కాలంలోనే కాస్ట్యూమ్స్ డిజైనర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే నటనపై ఉన్న మక్కువ కారణంగా 1991లో భారత్ బంద్ చిత్రంలో విలన్‌గా అరంగేట్రం చేశారు.. ఆ తర్వాత మూడు దశాబ్దాల కెరీర్‌లో 100కిపైగా చిత్రాల్లో నటించారు.. తను తన ప్రత్యేకమైన నటనా శైలికి లాగ్ డెలివరీకి ప్రసిద్ధి చెందారు.. తెలుగు సినిమాకు కాస్ట్యూమ్స్ కృష్ణ అందించిన సహకారం ఎనలేనిది. చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్, నాగార్జున వంటి దిగ్గజ నటుల ఎదుగుదలను చూసిన తెలుగు సినిమా స్వర్ణయుగంలో అతడు, పెళ్లాం చెబితే వినాలి, పోలీసు లాకప్, అల్లరి మొగుడు దేవుళ్లు, మా ఆయన బంగారం, విలన్, శాంభవి ఐపిఎస్, పుట్టింటికి రా చెల్లి వంటి చిత్రాల్లో గుర్తుండిపోయే పాత్రలు పోషించారు.. తన నటనా నైపుణ్యంతో పాటు కాస్ట్యూమ్స్ కృష్ణ నిర్మాతగా సుపరి చితుడు.. ఆయన తెలుగులో అనేక చిత్రాలను నిర్మించారు. అత్యం ప్రశంసలు పొందాయి.. విశిష్టమైన నటనాశైలి, డైలాగ్ డెలివరీ గురించి ఎక్కువమంది

## 'పరారీ' సక్సెస్‌మీట్

గాలి ప్రత్యూష సమర్పణలో శ్రీ శంకర్ ఆర్ట్స్ పతాకంపై యోగేశ్వర్, అతిధి జంటగా సాయి శివాజీ దర్శకత్వంలో, జివివి గిరి నిర్మించిన లవ్ అండ్ క్రైమ్ కామెడీ ఎంటర్‌టైనర్ పరారీ.. ఈచిత్రం నుంచి విడుదలైన టీజర్‌కు, పాటలకు మంచి స్పందన వచ్చింది. అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకుని మార్చి 30న విడుదలైంది.. ఈచిత్రం అన్ని థియేటర్లలో విజయవంతంగా




ప్రదర్శింప బడుతోంది. ఈసందర్భంగా యూనిట్ సక్సెస్‌మీట్ నిర్వహించింది.. సీనియర్ నటుడు సుమన్ మాట్లాడుతూ, ఎంతో కష్టపడి నిర్మాత గిరి గారికి పరారి సినిమా హిట్ అయినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. యోగేష్ నటించిన ఈచిత్రం చాలా బాగుందన్నారు. ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. మేం ఊహించినదానికంటే అద్భుతమైన స్పందన రావటం ఆనందంగా ఉందన్నారు. నాతోపాటుచాలా మంది సీనియర్స్ నటించటం విశేషం అన్నారు. సస్పెన్స్ థ్రిల్లర్‌గా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈచిత్రం అందరికీ నచ్చుతోందన్నారు. కార్యక్రమంలో చిత్ర నిర్మాత గిరి మాట్లాడుతూ, సుమన్‌గారు బ్యాక్‌బోన్‌గా ఉంటూ మాకు మంచి సహకారం అందించారని థాంక్స్ అన్నారు. మా అబ్బాయి నటించిన పరారీ చిత్రాన్ని చూసి ఆదరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు. కార్యక్రమంలో హీరో యోగీశ్వర్, మహిత్ నారాయణ, ప్రొడ్యూసర్ స్నేహితుడు పవన్ తదితరులు మాట్లాడారు.

# మౌనానికి కారణం ..



**కలుపుగోలుగా ఉంటూ,** చదువులో చురుకుగా కనిపించే పిల్లలు. కొన్ని రోజుల నుంచి ఫోన్‌కు దూరంగా, ఒంటరిగా, నిరుత్సాహంగా ఉంటే యుక్తవయసు లోకి అడుగుపెట్టే పిల్లల్లో ఈ లక్షణాలను తల్లిదండ్రులు గుర్తించాలి అంటున్నారు. మానసిక నిపుణులు. ఫోన్, కంప్యూటర్ ఎక్కువగా వాడుతూ సైబర్‌క్రైమ్ బాధితులుగా పిల్లలుమారే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఇలా కాకుండా ఉండాలంటే..

**పర్యవేక్షణ...** బ్లాక్‌మెయిలింగ్, ఫేక్ న్యూస్, హెరాస్‌మెంట్, మార్ఫింగ్ వంటి వాటిలో పిల్లలు తేలికగా ఇరుక్కునే ప్రమా దం ఉంది. పిల్లలు కంప్యూటర్, ఫోన్ వినియోగిస్తుంటే పర్యవేక్షిస్తుండాలి. ఎక్కువ సేపు ఛాటింగ్ చేస్తుంటే వారించాలి. సైబర్‌క్రైం గురించి తెలియజెప్పాలి. దానివల్ల కలిగే నష్టాలపై అవగాహన ఇంటి నుంచే మొదలవ్వాలి.

**ఒత్తిడికి దూరంగా..** సైబర్‌క్రైం బాధితులైన పిల్లల్లో తీవ్ర ఆందోళన కనిపిస్తుంది. నిరుత్సాహంగా, నిత్యం ఒత్తిడిగా ఉన్నట్టు కనిపిస్తోంటే వారి భయాల్ని తెలుసుకోవడానికి తల్లిప్రయత్నించాలి. అనునయంగా సమాచారాన్ని సేకరించగలగాలి. దండించడం, బాధ పెట్టడం కాకుండా భరోసా అందించాలి. వారు చెప్పేది పూర్తిగా వినాలి. ప్రతి సమస్యకూ పరిష్కారం ఉంటుందనే ధైర్యాన్ని పిల్లలకి ఇవ్వాలి. పోలీసులను సంప్రదించి దాంట్లోంచి బయటపడటానికి సమాయం పొందొచ్చు.

**ముందుగానే..** పిల్లలు వినియోగించే కంప్యూటర్ లేదా ఫోన్‌లో పాస్‌వర్డ్స్, యాంటీ వైరస్, యాంటీ స్పైవేర్, చైల్డ్‌లాక్ వంటివి పొందుపరచాలి. వాటినీ అప్‌డేట్ చేస్తుండాలి. పబ్లిక్ వైఫైను వాడద్దు. అవసరం లేనప్పుడు బ్లూటూత్, లొకేషన్ వంటివి డిజేబుల్ చేయాలి. అనవసర యాప్స్ డౌన్‌లోడ్ చేయవద్దు. సోషల్‌మీడియా వినియోగం పరిమితంగా ఉండాలి. ❑

# ప్లాస్టిక్ టీ కప్పులకు ప్రత్యామ్నాయంగా..



ప్లాస్టిక్ దీనివల్ల పలు అనారోగ్యా లు తలెత్తుతున్నప్పటికీ, దీని వాడకాన్ని పూర్తిగా మానలేక పోతున్నాం. తన భర్త విషయం లోనూ ఇలాంటి సమస్యల్నే ఎదుర్కొన్నారు విశాఖపట్నానికి చెందిన **తమ్మినేని జయలక్ష్మి.** ఆయనలా మరెవరూ బాధపడ కూడదన్న ఆలోచనతో ప్లాస్టిక్‌కు ప్రయత్నామ్నాయ మార్గాన్ని అన్వేషించారామె. ఇదే ఎడిబుల్ టీకప్స్ వ్యాపారానికి నాంది పలికింది. ఆరోగ్యకరమైన పదార్థాలతో తినే టీకప్పులు తయారుచేస్తూ.. ఓవైపు పేపర్ కప్పుల కు ప్రత్యామ్నాయం చూపుతూనే.. మరోవైపు పలువురికి ఉపాధినీ కల్పిస్తున్నా రామె. 'కష్టపడుతూనే ఎదగడానికి ఇష్టపడతా'నంటోన్న జయలక్ష్మి తన వ్యాపార ప్రయాణం గురించి తెలుసుకుందాం.

నేను పుట్టి పెరిగింది శ్రీకాకుళం జిల్లా దూసి గ్రామంలో! ఇంటర్మీడియట్ చదివేటప్పుడే నాకు పెళ్లైంది. మావారు శ్రీనివాసరావు. వివాహం తర్వాత విశాఖపట్నంలో స్థిరపడ్డాం. చిన్న వయసులో పెళ్లైనా.. నా భర్త ప్రోత్సా మంతో చదువుకున్నా. ఆంధ్ర యూనివర్సిటీ నుంచి ఎంఎ తెలుగు, గీతం యూనివర్సిటీ నుంచి ఎంఎ ఇంగ్లీష్ పూర్తిచేశాను. ఆపై బిఇడి చేసి.. ఏడాదిన్నర స్థానిక ప్రైవేట్ స్కూల్లో తెలుగు టీచర్‌గా పనిచేశా.

**అది కఠిన సమయం !....** సరిగ్గా పదేళ్ల క్రితం మావారికి పొట్ట సంబంధిత వ్యాధి వచ్చింది. ఎలాంటి దురలవాట్లు లేని తనకు ఇలాంటి సమస్యేంటని ఆశ్చర్యపోయాం. శారీరకంగా, మానసికంగా రోజురోజుకీ కుంగదీస్తోన్న ఈ సమస్య మూలాలేంటో తెలుసుకోవడానికి ఎన్నో ఆస్పత్రులు తిరిగాం.. మరెన్నో పరీక్షలు చేయించాం.. అయినా సమస్య అంతుచిక్కలేదు. ఆఖరికి.. బయటి ఫుడ్ తినేటప్పుడు ఉపయోగించే పేపర్ కప్స్/బౌల్స్‌లోని ప్లాస్టిక్ అవశేషాలు పొట్టలోకి చేరి గడ్డకట్టుకుపోయాయని, తద్వారా తలెత్తిన ఇన్ఫెక్షన్నే ఈ వ్యాధికి దారితీసిందని ఓ డాక్టర్ చెప్పడంతో అసలు విషయం అర్థమైంది. దాంతో అత్యవసరంగా ఆపరేషన్ చేసి ప్లాస్టిక్ అవశేషాల్ని తొలగించడంతో గండం గట్టెక్కింది. అయితే సరిగ్గా అది కరోనా సమయం కావడంతో నా ఉద్యోగం పోయింది. మరోవైపు ఆపరేషన్‌తో మావారు ఆరు నెలలు మంచానికే పరిమితం కావాల్సి వచ్చింది. ఇలాంటి పరిస్థితుల్లో కుటుంబ పోషణ, ముగ్గురు పిల్లల చదువుకు సంబంధించిన బాధ్యతలు నాపైనే పడ్డాయి. ఈ క్రమంలో ఉద్యోగం కంటే. లాభమో, నష్టమో వ్యాపారమే ప్రారంభించాలనుకున్నా. **'వ్యాపారం అవసరమా'? అన్నారు !** అయితే ఓసారి ఇంటర్నెట్‌లో టీలు-వాటిలో ఉన్న రకాల గురించి వెతుకుతున్నా. ఈ క్రమంలోనే బిస్కట్ కప్ నా కంట పడింది. ఈ కాన్సెప్ట్ కొత్తగా అనిపించింది. ఇంకాస్త లోతుగా వెతికితే.. ఈ వ్యాపారం మన తెలుగు రాష్ట్రాల్లోనూ తక్కువేనన్న విషయం అర్థమైంది. పైగా మార్కెట్లో దొరికే కప్స్ మైదాతో తయారవుతున్నాయన్న విషయం తెలుసుకున్నా. ఇది ఆరోగ్యానికి మంచిది కాదని, దీనికి ప్రత్యామ్నాయంగా ఆరోగ్యకరమైన పదార్థాలతో ఎడిబుల్ టీకప్స్ తయారుచేస్తే బాగుంటుందనిపించింది. ఇదే 2020 లో 'టీ బైట్-స్ట్ సిప్ అండ్ బైట్' వ్యాపారానికి దారితీసింది.



అయితే ప్రారంభంలో చాలామంది నా వ్యాపార ఆలోచనను వ్యతిరేకించారు. 'అసలే ఆర్థిక కష్టాల్లో ఉన్నావు. ఈ సమయంలో వ్యాపారం ప్రారంభించడం అవసరమా? ఇందులో నష్టాలొస్తే భరించగలవా?' అంటూ నిరుత్సాహపరిచే ప్రయత్నం చేశారు. ముందు ప్రయత్నిస్తే కదా.. అందులో రాణించగలనా? లేదా? అన్నది అర్థమవుతుంది. అందుకే ఏదేమైనా భరించడానికి సిద్ధంగా ఉన్నానన్న దైర్యంతోనే ముందుకు సాగాను.

**ఈ పదార్థాలతో....** మా ఎడిబుల్ టీకప్పు తయారీ కోసం రాగి పిండి, బియ్యప్పిండి, కార్న్ ఫ్లోర్, చక్కెర.. వంటి పదార్థాలు వాడతాం వీటిని ముద్దగా కలిపి.. అచ్చు యంత్రాలతో కప్స్ తయారుచేస్తున్నాం. చాక్లెట్, యాలకులు, మామిడి, స్ట్రాబెర్రీ, వెనీలా.. వంటి ఫ్లేవర్స్‌లో తయారయ్యే ఈ కప్పుల్ని.. టీ, కాఫీ, ఐస్‌క్రీమ్, మిల్క్‌షేక్స్, ఇలా వేటికైనా ఉపయోగించచ్చు. అలాగే మా కప్పులో ఎంత వేడి పానీయం పోసినా అరగంట పాటు మెత్తబడకుండా ఉంటుంది. ప్రస్తుతం మా వద్ద 80 ఎంఎల్ (దర రూ.3.50), 60 ఎంఎల్ (ధర రూ.2.50).. పరిమాణాల్లో కప్పులుతయారవుతున్నాయి. వీటిని గాలి తగలకుండా కాటన్ బాక్స్‌లో భద్రపరిస్తే సుమారు 8 నెలల పాటు నిల్వ ఉంటాయి. ప్రస్తుతం రోజుకు 3-4 వేల టీకప్స్ తయారుచేస్తున్నాం. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, కర్ణాటక, చెన్నై, గుజరాత్ ,ఛత్తీస్‌గఢ్, ముంబయి.. వంటి రాష్ట్రాలతో పాటు అబుదాబి, జర్మనీ.. వంటి దేశాల్లోని రెస్టరంట్ల నుంచీ మాకు ఆర్డర్లొస్తున్నాయి. ఇలా టీకప్పులతో పాటు ఈ వ్యాపారం ప్రారంభించాలనుకునే వారికి వీటిని తయారుచేసే మెషినరీని కూడా సప్లై చేస్తున్నాం.

**విస్తరణ దిశగా....** ఎడిబుల్ టీకప్స్ తయారీలో ఆరోగ్యకరమైన పదార్థాలు వాడడం, చక్కటి నాణ్యతా ప్రమాణాలు పాటించడం, అందుబాటు ధరల్లో అందించడం, ఆకర్షణీయమైన-సహజసిద్ధమైన ప్యాకింగ్.. ఇలా చాలా విషయాల్లో కస్టమర్లను ఆకట్టుకోగలుగుతున్నాం. ఒకవేళ ఇతర ప్రాంతాలకు పంపిణీ చేసేటప్పుడు కప్పులు డ్యామేజ్ అయినా వాటిని రీప్లేస్ ఎసి.. ఆ ఖర్చునూ మేమే భరిస్తాం. ఇక భవిష్యత్తులో మా వ్యాపార విస్తరణలో భాగంగా.. పండ్ల రసాల కోసం 110 ఎంఎల్ పరిమాణంలో ఉండే కప్పుల్ని తీసుకురాబోతున్నాం. అలాగే ఎడిబుల్ చాట్ బౌల్స్ తయారుచేయాలన్న ఆలోచన కూడా ఉంది. మరోవైపు గోధుమపిండి, నెయ్యి.. వంటి పదార్థాలతో కొత్త కప్పుల తయారీకి శ్రీకారం చుట్టాలనుకుంటున్నాం. స్థానిక కళాశాలలు, సంస్థల నుంచి ('ఉత్తమ మహిళ', 'ఉత్తమ వ్యాపారవేత్త'.. వంటి అవార్డులూ అందుకున్నా.

**కష్టపడితేనే ఎదగగలం !......** ఆడవాళ్లు వ్యాపారంలో రాణించడం కష్టమనుకుంటారు చాలా మంది. కష్టమో, నష్టమో.. ప్రయత్నించి చూస్తే గానీ తెలియదన్నది నేను నమ్మే సిద్ధాంతం. ఏ రంగమైనా కష్టపడితేనే ఎదగగలం. దీనికి తోడు పని పట్ల అంకితభావం, పట్టుదల, స్వీయ నమ్మకం, ఓపిక చాలా ముఖ్యం. పొరపాట్ల నుంచి పాఠాలు నేర్చుకోవాలి. ఆ పాఠాల్ని అనుభవాలుగా మలచుకోవాలి. ❑

## చెలి చిట్కా

నెయిల్ పాలిష్ రిమూవర్‌ను తరచూ వాడటం వల్ల గోళ్ళు నునుపూ.. మెరుపూ కోల్పోయి రంగుమారినట్లు కనిపిస్తున్నాయా. ఈ సారి గోళ్లకు రంగువేయకుండా నాలుగైదు రోజుల పాటు ఆలివ్ ఆయిల్‌తో గోళ్ల చుట్టూ మెల్లగా మర్దన చేసి చూచండి. ❑

# కళ్లకు.. అలంకరణ

అందంగా కనిపించడానికి ముఖానికి వేసుకునే మేకప్ ఒక ఎత్తయితే, కళ్లను, అందంగా తీర్చిదిద్దగలగడం మరో ఎత్తు. ఈసారి ఈ మేకప్ మెలకువలు ప్రయత్నించి చూడండి.. మీ పని సులువుగా పూర్తవుతుంది అవేంటంటే..

- కళ్లను అందంగా కనిపించేలా చేయాలంటే.. ముందు కనుబొమల తీరు చక్కగా ఉండాలి. మీ ముఖాకృతికి తగ్గట్లు వాటిని కత్తిరించుకుంటే.. కళ్లను విశాలంగా కనిపించేలా చేస్తాయి.
- మేకప్‌కి ముందు.. మాయిశ్చరైజర్ తప్పనిసరిగా రాయాలి. అపైన ప్రైమర్ వాడటం అస్సలు మరిచిపోవద్దు.. కళ్లకింద కన్సీలర్ వాడితే.. ఎక్కడైనా నల్లటి వలయాలు ఉన్నా చర్మ రంగులో కలిసిపోతాయి. అలంకరణ చేయడం సులువవుతుంది.
- కంటి చుట్టూ న్యూడ్ కలర్ బేస్ రాసి, వేసుకున్న దుస్తుల రంగుని బట్టి కంటి పై భాగంలో రెండు మూడు రంగుల షేడ్స్‌ని రెప్పలకు వాడొచ్చు. కనుబొమల కింది చర్మంపై లేతరంగు మేకప్‌ని వేసి ఐలైనర్ గీస్తే.. కళ్లు, పెద్దగా ప్రకాశవంతంగా కనిపిస్తాయి.
- కనురెప్పలు పలుచగా ఉంటే ఫాల్స్ ఐలాషెస్ వాడొచ్చు. అలా వాడటం ఇష్టం లేకపోతే మస్కారా రాసి కర్లింగ్ చేసినా బాగుంటాయి. అయితే, మస్కారాని ఒకేసారి దట్టంగా రాయొద్దు. రెండు విడతలుగా రాస్తే.. సరైన ఆకృతిలో కనిపిస్తాయి. ❑



# పండ్లలో పూలగుత్తులు..








గది మధ్యలో టేబుల్‌పై కమలా, స్ట్రాబెర్రీ, అనాస, అరటి పండ్లతోపాటు చామంతి, గులాబీలు పలకరిస్తే చాలు. మనసంతా ఆహ్లాదంగా మారుతుంది కదూ! అలా సందడి చేస్తున్నవే ఈ రెడీమేడ్ ఫ్రూట్స్ ఫ్లవర్‌వాజ్‌లు. అలాగే.. తాజా పూల అందాలతో కలిసి పండ్ల పరిమళాన్ని ఆస్వాదించేలా సహజసిద్ధమైన అనాస, పుచ్చకాయ, నిమ్మ, గుమ్మడిపండ్లలోనూ పూలను నింపి ఇంటి అందాన్ని రెట్టింపు చేసుకోవచ్చు. ఓసారి ప్రయత్నించి చూడండి. మీ ఇల్లూ.. పరిమళభరితమవుతుంది.

















# కోవా రవ్వ బర్ఫీ

**కావలసిన పదార్థాలు:** బొంబాయి రవ్వ-అరకప్పు, పచ్చి కోవా - అరకప్పు, పాలు - అరకప్పు, పంచదార- అర కప్పు, యాలకులపొడి - అర టీస్పూన్, నెయ్యి-పావు కప్పు, కుంకుమ పువ్వు-చిటికెడు



**తయారీ విధానం:**

ముందుగా పాలు వేడి చేసుకోవాలి. రెండు స్పూన్ల వేడి పాలలో కుం కుమ పువ్వును నానబెట్టాలి. నెయ్యి వేడి చేయాలి. తర్వాత. అందులో రవ్వ వేసి బంగారు రంగు వచ్చేవరకు వేయించి తీసి పక్కన పెట్టాలి. అదే మూకుడులో కోవా, పాలు పోసి కోవా కరిగేంత వరకు కలబెట్టాలి. ఇందులో చక్కెర కూడా వేసికరిగేంత వరకు తిప్పాలి. ముందుగా వేయించిన పెట్టుకున్న రవ్వ, నానబెట్టిన కుంకుమ పువ్వు, యాలకుల పొడి జత ఏయాలి. ఈ మిశ్రమం దగ్గర పడేవరకు కలపాలి. మిశ్రమం అంచులు విడుస్తున్న ప్పుడు స్టవ్ ఆఫ్ చేయాలి. నెయ్యి రాసిన పళ్లెంలో పోసుకుని.. తరిగిన డ్రైఫ్రూట్స్ కు వాటిపై చల్లి సిల్వర్ ఫాయిల్‌తో అలంకరించు కోవాలి. కొద్దిగా చల్లారకా ముక్కలుగా కట్ చేసుకోవాలి. ❑

# పంచదారతో సౌందర్య సంరక్షణ



ఆరోగ్యంగా ఉండాలంటే తీపికి.. అందులోనూ ప్రత్యేకించి పంచదారకు దూరంగా ఉండాలన్నది తెలిసిందే. కానీ ఆరోగ్యానికి చెరుపు చేసే పంచదార సౌందర్యం పరిరక్షణలో మాత్రం కీలక పాత్ర పోషిస్తుందంటున్నారు నిపుణులు. మరి అది ఎలాగో చూద్దాం రండి..

**లేలేత అధరాలకు ...** సాధారణంగానే పెదవుల మీద కొద్దిగా చక్కెర రాస్తే మృతకణాలు తొలగిపోయి మృదువుగా మారతాయి. కొద్దిగా చక్కెర తీసుకుని అందులో పాలు, తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమంతో రోజూ రాత్రి పూట పడుకొనే ముందు పెదవులకు మెల్లగా మర్దన చేసుకుంటే గులాబీల్లాంటి లేలేత అధరాలు సొంతమవుతాయి.



అయితే ఈ చిట్కా ఎప్పుడో ఓసారి కాకుండా రెండు లేదా మూడు రోజులకోసారి పాటిస్తేనే సత్ఫలితాలు పొందవచ్చు.

**ఎసెన్షియల్ ఆయిల్‌తో...** చర్మం పొడిబారి నిర్జీవం గా మారినప్పుడు చక్కెరని ఉపయోగించి తిరిగి దాన్ని సాధారణ స్థితికి తీసుకురావచ్చు. దీనికోసం కొద్దిగా చక్కెర తీసుకుని అందులో మీకు నచ్చి ఎసెన్షియల్ ఆయిల్ కొన్ని చుక్కలు వేసి బాగా కలపాలి. ఆ మిశ్రమాన్ని ముఖానికి రాసుకుని కాసేపు మృదువుగా మర్దన చేసుకోవాలి. తర్వాత చల్లని నీటితో ముఖం శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల చర్మం మళ్లీ కొత్త కళను సంతరించుకుంటుంది.

**వృద్ధాప్య ఛాయలు రానీయకుండా....** చర్మం ముడతలు పడటం, సన్నని గీతలు కనిపించడం.. వంటి లక్షణాల ద్వారానే వయసు పైబుతోందన్న విషయం పైకి తెలుస్తుంది. చక్కెరని ఉపయోగించడం వల్ల చర్మం ముడతలు పడకుండా కాపాడుకోవచ్చు. అలాగే చక్కెర సన్నని గీతలు కూడా కనిపించకుండా చేస్తుంది. దీని కోసం కొద్దిగా చక్కెర తీసుకుని అందులో నిమ్మరసం వేసి ముఖానికి రాసుకోవాలి. ఆరిన తర్వాత తడి గుడ్డతో తుడుచుకోవాలి. ఇది సూర్యరశ్మిలో ఎక్కువ సమయం ఉండటం వల్ల ఎదురయ్యే ట్యానింగ్, పిగ్మెంటేషన్ వంటి సమస్యలకు కూడ చక్కని పరిష్కారంగా ఉపయోగపడుతుంది.

**మేనిఛాయ కోసం....** చర్మం రంగుని పెంచుకోవాలనుకునేవారు కొద్దిగా గంధం తీసుకుని అందులో రోజ్‌వాటర్, చక్కెర చెంచా చొప్పున వేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్‌లా అప్లై చేసుకోవాలి. 15 నుంచి 20 నిమిషాలు ఆరనిచ్చి తర్వాత చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి.



# మృత్యు రహస్యం

వేదాలు, ఉపనిషత్తులు, పురాణేతిహాసాలు మన వారసత్వ సంపదలో భాగం.

కఠోపనిషత్తులో.. ఆత్మానం రధినం విద్ధి శరీరం రథమేవతు బుద్ధింతు సారథిం విద్ధి శరీరం రథమేవతు బుద్ధింతు సారథిం విద్ధి మనః ప్రగ్రహమేవచ అనే శ్లోకానికి శరీరం రథం. ఆత్మ అందులో ప్రయాణిస్తోంది. బుద్ధి సారథి. అంటే రథాన్ని నడిపేది. ఇంద్రియాలు. మనసు పగ్గం. అది స్వాధీనంలో ఉంటేనే ఇంద్రియాలనే గుర్రాలు అధీనంలో ఉంటాయి. విజ్ఞానం, విచక్షణలతో మనసును అదుపులో ఉంచుకున్నప్పుడే సన్మార్గంలో పయనిస్తారనేది భావం. మనకు శ్రేయామార్గం, ప్రేయోమార్గం అంటూ రెండు దారులున్నాయి. మొదటిది ముక్తి సాధనం. రెండోది ప్రాపంచిక సుఖాలకు చెందింది. బుద్ధిమంతులు మనసును నిగ్రహించి శ్రేయోమార్గం, ప్రేయోమార్గం అంటూ రెండు దారులున్నాయి. మొదటిది ముక్తి సాధనం. రెండోది ప్రాపంచిక సుఖాలకు చెందింది. బుద్ధివంతులు మనసును నిగ్రహించి శ్రేయామార్గం ఎంచుకుంటే మందబుద్ధులు సుఖాలకు వశులై రెండో మార్గం ఎంచుకుంటారు. అందుకే బుద్ధివంతుడు సత్కర్మలు ఆచరించి మరణానంతరతం భగవంతుణ్ణి చేరుకుంటారు. ఇలలో శాశ్వత కీర్తి సంపాదించి మార్గదర్శకులవుతారు. ఇది యముడు నచికేతుడికి బోధించిన మృత్యు రహస్యం మృత్యువు తర్వాత ఏం మిగులుతుంది, ఏమవుతుంది అనేది మన మనసులో మెదిలే ప్రశ్న. దీనికి సమాధానం మృత్యు దేవత అయిన యముడే చెప్పడం కఠోపనిషత్తు ప్రత్యేకత. ❑



ఆధ్యాత్మికం

# ముడి బియ్యంలో పోషకాలు పుష్కలం

ఈ మధ్య కాలంలో ప్రకృతి వైద్య నిపుణులు వినియోగంపై ఈ బియంపై ఎక్కువ అవగాహన కలిగిస్తున్నారు. ముడి బియ్యంలో పోషకాలు పుష్కలంగా ఉంటాయని చెబుతున్నారు. ఇందులో ఏ మేరకు నిజముందో తెలుసుకుందాం.



ఉదాహరణకు 100 గ్రాముల ముడి బియ్యం తీసుకుంటే 1.8గ్రాముల ఫైబర్ లభిస్తుంది. అదేవిధంగా తెల్ల బియ్యాన్ని పాలిష్ చేయడం వల్ల కేవలం 0.4గ్రాముల ఫైబర్ మాత్రమే లభిస్తుంది. తెల్ల బియ్యం నిరంతరం తీసుకుంటే శరీరానికి అందాల్సిన పోషకాలు అందకపోషకాహార లోపాలు ఏర్పడే అవకాశం ఉందని వైద్యులు సూచిస్తున్నారు. ఇక ముడి బియ్యంలో అధిక శాతం యాంటి న్యూట్ర యెంట్స్, ఫైటిక్ యాసిడ్, ఆర్సెనిక్‌లు (విషరసాయనం) ఉంటాయి. ఎక్కువ శాతం ముడి బియ్యాన్ని తీసుకోవడంతో యాంటీ న్యూట్రి యెంట్స్ వల్ల శరీరంలో పోషకాలను గ్రహించే సామర్థ్యం తగ్గు తుంది. శరీర నిర్మా ణానికి ఉపయోగపడే ఖనిజ లవణాలకు ఇబ్బందులు కలిగిస్తాయి. అధికంగా ముడి బియ్యం తీసుకోవడం వల్ల ఆర్సెనిక్ విషరసాయనం ముప్పు ఉంటుంది. మన శరీరంలో అధికంగా ఆర్సెనిక్ చేరడం వల్ల క్యాన్సర్, టైప్ 2 డయాబెటిస్ తదితర జబ్బులు వస్తాయి. మితం గా తినడమే శ్రేయస్క రమని డాక్టర్లు చెబుతున్నారు. మితంగా ముడి బియ్యం తినడం వల్ల బోలెడన్ని లాభాలు ఉంటాయి. ముడిబియ్యం వల్ల హెచ్‌డిఎల్ (మంచికొలెస్ట్రాల్) పెరిగి శరీరంలో పేరుకున్న ఎడు కొలెస్ట్రాల్ (కొవ్వు)ను తగ్గిస్తుంది. మరోవైపు మితంగా తీసుకోవడం వల్ల గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. కాగా బరువు తగ్గా లను కునేవారు తెల బియ్యం కంటే ముడి బియ్య మే బెటర్. బిఎమ్‌ఐ (ఎత్తుకు కావాల్సిన బరువు) పాటిం చాలను కునే వారికి ముడి బియ్యా ని ప్రాధాన్యత ఇవ్వడం ఎంతో అవసరం. ❑

ఆట



# తొలిమ్యాచ్‌లోనే ఆరెంజ్ ఆర్మీ ఓటమి

## 72 పరుగుల తేడాతో రాజస్థాన్ రాయల్స్ విక్టరీ

**హైదరాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్‌ని సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓటమితో ప్రారంభించింది. ఉప్పల్‌స్టేడియంలో ఆదివారంజరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్‌రాయల్స్ 72 పరగుల భారీ తేడాతో విజయం సాధించింది. అత్యంత అవమానకర స్థితిలో ఆరెంజ్ ఆర్మీ ఓటమి చవిచూసింది. మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్‌చేసిన రాజస్థాన్ రాయల్స్ ఐదు వికెట్ల నష్టానికి 203 పరుగులుచేయగా ఛేదనలో హైదరాబాద్ తడబడి చివరకు ఎనిమిది వికెట్ల నష్టానికి 131 పరుగులు మాత్రమేచేసింది. 204 పరుగుల ఛేదనలో ఆరంభంనుంచే హైదరాబాద్‌కి వరుసగా ఎదురు దెబ్బలు తగిలాయి. మొదటి ఓవర్‌వేసిన ట్రెంట్‌బౌల్ట్ వరుసగా ఓపెనర్ అభిషేక్‌శర్మ, మూడోనెంబరు రాహుల్‌త్రిపాఠిని డకౌట్‌గా పెవిలియన్‌కు పంపించాడు. అయితే మరో ఓపెనర్ మయాంక్ అగర్వాల్ 33 బంతుల్లో మూడు ఫోర్లతో 27 పరుగులుచేసి క్రీజులో నిలిచినా దూకుడులేదు. మరోవైపు వికెట్లు పతనం కూడా తగ్గలేదు. భారీ అంచనాల నడుమ మ్యాచ్ ఆడిన హ్యారీబ్రూక్ 13 పరుగులకే పరిమితం అయ్యాడు. 21 బంతుల్లో తీవ్ర ఒత్తిడికి లోనయ్యాడు. వాషింగ్టన్‌సుందర్ ఒకేఒక్కపరుగుచేస్తే గ్లెన్‌ఫిలిప్స్ ఎనిమిది పరుగులతోనే తేలిపోయారు. దాంతో బంతులు,పరుగులమధ్య అంతరం భారీగాపెరిగింది. చివరిలో కాసేపు క్రీజులో నిలిచిన ఆదిల్‌రషీద్ 18 పరుగులుచేసాడు. ఇంపాక్ట్‌ప్లేయర్ అబ్దుల్‌సమద్ 32 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఉమ్రాన్ మాలిక్ 19 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. వికెట్ల పతనాన్ని ఒకవిధంగా వీరిద్దరే అడ్డుకోగలిగారు. రాజస్థాన్ బౌలర్లలో స్పిన్నర్ యుజ్వేందర్‌చాహల్ నాలుగు వికెట్లు తీయగా ట్రెంట్ బౌల్ట్ రెండు,జేసన్ హోల్డర్, అశ్విన్‌చెరోవికెట్‌తీసారు. అంతకుముందురాజస్థాన్ ఓపెనర్లు జోస్ బట్లర్ 54పరుగులుచేసాడు. 22 బంతుల్లో ఏడు ఫోర్లు మూడుసిక్స్‌లు కూడా సాధించాడు. యశస్విజైస్వాల్ 54పరుగులుచేసాడు. 37 బంతుల్లో తొమ్మిదిఫోర్లుచేసాడు. అలాగే కెప్టెన్ సంజుశాంసన్ 55పరుగులుచేసి అర్ధశతకాలు బాదడంతో రాజస్థాన్ రాయల్స్ ఐదు వికెట్లనష్టానికి 203 పరుగులుచేసింది. హైదరాబాద్ బౌలర్లలో నటరాజన్, ఫరూః చెరోరెండు వికెట్లు తీసారు. ఉమ్రాన్ మాలిక్ మరో వికెట్‌తీసాడు. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా జోస్‌బట్లర్ నిలిచాడు.

## సన్‌రైజర్స్ డగౌట్‌లో మెరిసిన కావ్యమారన్!



**హైదరాబాద్:** ఉప్పలవేదికగా జరిగిన రాజస్థాన్ రాయల్స్ వర్సెస్ సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్‌లో ఆరెంజ్ ఆర్మీ జట్టు ఓనర్ కావ్య మారన్‌తళుక్కుమని మెరిసింది. సన్‌రైజర్స్ డగౌట్‌లో తెల్లటి దుస్తుల్లో మెరిసిన ఆమె సన్‌గ్లాసెస్‌ధరించి బాలివుడ్ హీరోయిన్‌ను తలపించింది. మ్యాచ్‌లో ఆటతీరును పరికిస్తున్న కావ్యమారన్ హావభావాలతోకూడిన ఫోటోలు ఇపుడు నెట్టింట వైరల్ అయ్యాయి. తమజట్టు బౌలర్ల చెత్త బౌలింగ్‌పై కావ్యమారన్ బాధ పడటం కూడా అభిమానులు తట్టుకోలేక పోతున్నారు.

కావ్యమారన్‌కోసమైనా మెరుగైన ప్రదర్శన చేయాలని ట్వీట్లు చేసారు. కావ్యబాధపడటం చూస్తుంటేమనసు బాధేస్తోందని, నవ్వేలా ఆడాలని సన్‌రైజర్స్ టీమ్‌ను రిక్వెస్ట్‌చేస్తు ఫ్యాన్స్ పోస్టులు పెడుతున్నారు. టీమ్ ఆటతీరుకంటే కావ్యమారన్ ఇచ్చే హావభావాలు ఆమె అందానికి కోట్లసంఖ్యలో అభిమానులున్నారు. సౌతాఫ్రికా టి20 లీగ్‌లోకూడా ఇదే విషయం స్పష్టం అయింది. ఓఅభిమాని ఏకంగా తనను పెళ్లిచేసుకోవాలని కావ్యమారన్‌ను ప్రపోజ్‌చేసాడు. దక్షిణాఫ్రికా టి20 లీగ్‌లో సందడిచేసిన కావ్య ఐపిఎల్ 2023 సీజన్ తొలి మ్యాచ్‌కు కూడా హాజరయి సందడిచేసింది.



## పేసర్ మాలిక్ దెబ్బకు పల్టీలు కొట్టిన స్టంప్!

**హైదరాబాద్:** ఐపిఎల్ 2023లో ఆరెంజ్ ఆర్మీ పేసర్‌ఉమ్రాన్ మాలిక్ బోణీ అదిరిపోయింది. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గంటకు సగటున 145 కిలోమీటర్ల వేగంతో బంతులు వేసిన ఉమ్రాన్ మాలిక్ ఒక వికెట్‌కూడా తీసాడు. కానీ ఆతనితో కేవలం మూడు ఓవర్లు మాత్రమే హైదరాబాద్ కెప్టెన్ భువనేశ్వర్ ఆడించాడు. వేసిన ఆ మూడు ఓవర్లలో 32పరుగులిచ్చిన ఈ కాశ్మీరీ పేసర్ దేవదత్ పడిక్కల్ వికెట్‌తీసాడు. ఇన్నింగ్స్ 15వ ఓవర్‌వేసిన ఉమ్రాన్‌మాలిక్ మొదటి బంతినే గంటకు 149.3 వేగంతో విసిరాడు. వికెట్లపైకి దూసుకొచ్చిన ఆ బంతిని అడ్డుకునేందుకు పడిక్కల్‌యత్నించినా లాభంలేకపోయింది. ఆతని బ్యాట్‌కి దొరకని బంతి వేగంగా వెళ్లి ఆఫ్‌స్టంప్‌ను తాకింది. దెబ్బకు గాల్లోకి ఎగిరిన స్టంప్ పల్టీలు కొడుతూ స్లిప్‌లో పడింది. ఈ వికెట్‌ను మాలిక్ ఎంతో ఎంజాయ్‌చేసాడు. మ్యాచ్ ఆరంభంలోనే రాజస్థాన్ రాయల్స్ బ్యాటర్లకు ఉమ్రాన్ టార్గెట్ అయ్యాడు.

## భారత్‌క్రికెట్ దిగ్గజం సలీమ్ దురాని కన్నుమూత



**ముంబయి:** టీమిండియా క్రికెట్ దిగ్గజం సలీమ్ దురాని కన్నుమూసారు. అనారోగ్య కారణలతో తుదిశ్వాస విడిచినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో తన సోదరుడు జహంగీర్‌దురానీతో సలీమ్ ఉంటున్నారు. తొడ ఎముక విరగడంతో ఈఏడాది జనవరిలోనే శస్త్రచికిత్స జరిగింది. అయితే ఇటీవల కేన్సర్ బారినపడటంతో పరిస్థితి విషమంగా మారింది. ఆదివారం కన్నుమూఐసారు. కాబూల్‌లో 1934లో పుట్టిన సలీమ్ 1960నుంచి 1973 వరకూ భారత్ తరపున టెస్ట్‌మ్యాచ్‌లు ఆడారు. 29 టెస్టులు ఆడి 59 ఇన్నింగ్స్‌లో ఒక సెంచరీ, ఏడు అర్థ శతకాలతో 1202 పరుగులుచేసాడు. 1961:62 సీజన్‌లో ఇంగ్లండ్‌ను ఐదు టెస్టుల సిరీస్‌లో 2:0తేడాతో భారత్ ఓడించడంతో సలీమ్‌దురాని కీలకపాత్రపోషించాడు. తన ఆటతోనే కాకుండా డ్రెస్సింగ్ స్టైల్, ఆడంబరమైన జీవనశైలితో ప్రత్యేకఆకర్షణగానిలిచాడు. ఆఫ్ఘన్‌లోజన్మించిభారత్‌లో టెస్టుక్రికెట్ ఆడిన ఏకైక ఆటగాడు సలీమ్‌దురాని. టీమిండియ ఆమాజీ ప్రధానకోచ్ రవిశాస్త్రి ఆయన మృతికి ప్రగాఢ సంతాపం తెలిపారు.

## చెలరేగిన రాజస్థాన్ టాపార్డర్



### ముగ్గురు బ్యాటర్లు మూడు అర్థశతకాలు

**హైదరాబాద్:** సన్‌రైజర్స్ హైదరాబాద్‌తోజరిగిన రాజస్థాన్‌రాయల్స్ మ్యాచ్‌లో ఆరార్ జట్టు టాపార్డర్ చెలరేగింది. ఈమ్యాచ్‌లో జోస్ బట్లర్ 22 బంతుల్లో ఏడు ఫోర్లతో 54పరుగులుచేసాడు. యశస్విజైస్వాల్ 37 బంతుల్లో తొమ్మిది ఫోర్లతో 54పరుగులుచేసాడు. కెప్టెన్ సంజుశాంసన్ 32 బంతుల్లో మూడుఫోర్లు, నాలుగు సిక్స్‌లతో 55 పరుగులుచేసి ముగ్గురూ అర్థశతకాలు బాదడంతో టాస్‌ఓడి మొదట బ్యాటింగ్‌కు వచ్చిన రాజస్థాన్ రాయల్స్ ఐదు వికెట్లనష్టానికి 203 పరుగులతో విజయం సాధించింది. యశస్విజైస్వాల్, జోస్‌బట్లర్లుఆకాశమే హద్దుగా చెలరేగారు. కెప్టెన్ భువీ బౌలింగ్‌లో సిక్స్‌తో గేర్‌మార్చి ఆ తర్వాత నటరాజన్‌కి ఒకే ఓవర్‌లో నాలుగుఫోర్లు, వాషింగ్టన్‌సుందర్‌కి ఒకే ఓవర్‌లో రెండు సిక్సర్లు, ఒకఫోర్, ఫరూః ఓవర్‌లో మూడు ఫోర్లు బాదేశాడు. ఈ క్రమంలో 20 బంతుల్లోనే 50 పరుగులుచేసిన బట్లర్ ఇన్నింగ్స్ ఆరో ఓవర్‌లో ఔట్ అయ్యాడు. అయినా కూడా ఆరు ఓవర్లకే రాజస్థాన్ వికెట్‌నష్టానికి 85 పరుగులుచేసింది. జోస్‌బట్లర్ తర్వా తస్కోరు బోర్డుబాధ్యతను కెప్టెన్ సంజు తీసుకున్నాడు. యశస్విజైస్వాల్‌తోకలిసి వ్యూహాత్మకంగా ఆడిన సంజు పేసర్‌ఉమ్రాన్‌మాలిక్ టార్గెట్‌గా భారీ షాట్లు ఆడాడు. ఈక్రమంలో రెండో వికెట్‌కి ఈ జోడి 54 పరుగులు భాగస్వామ్యం తెచ్చింది. సంజుశాంసన్, జైస్వాల్ అర్ధసెంచరీలతర్వాత వికెట్లు నష్టపోయారు. తర్వాత బ్యాటింగ్‌కి వచ్చిన దేవదత్‌పడిక్కల్ రెండు,రియాన్‌పరాగ్ ఏడుపరుగులతో తక్కువ స్కోరుకే ఔట్ అయ్యారు. చివరిలో సిమ్రాన్ హెట్‌మెయిర్ 22పరుగులతో నాటౌట్‌గా నిలిచి మ్యాచ్‌కు విజయం తెచ్చాడు.

## ప్లే ఆఫ్స్‌చేరడమే మాలక్ష్యం..ఆర్సీబీ కెప్టెన్

### మంచి క్రికెట్ ఆడితే గెలుపుతథ్యం: రోహిత్



**బెంగళూరు:** ఐపిఎల్ 2023సీజన్‌లోముంబయి ఇండియన్స్‌తో జరిగే మ్యాచ్‌లో ఆర్సీబీ టాస్‌గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. డ్యూప్రభావం నేపథ్యంలో ఛేజింగ్‌కు మొగ్గుచూపించినట్లు కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ తెలిపాడు. తనతోపాటు బ్రేస్‌వెల్, మ్యాక్స్‌వెల్, టోప్లీ విదేశీ ఆటగాళ్లుగా బరిలోకి వస్తున్నారన్నాడు. ఆలా రోజుల తర్వాత హోంగ్రౌండ్‌లో ఆడుతుండటం ఉత్సాహంగా ఉందని తెలిపాడు. తమ మొదటి లక్ష్యం ప్లే ఆఫ్స్ చేరడమేనని డుప్లెసిస్ అన్నాడు. టార్గెట్‌దిశగా ముందుకు సాగుతామన్నాడు. టాస్‌గెలిచినా బ్యాటింగ్ ఎంచుకుంటానని ముంబయి ఇండియన్స్ కెప్టెన్ రోహిత్‌శర్మ తెలిపాడు. కొత్తరూల్స్ నేపథ్యంలో జట్లన్నీ ఛేజింగ్‌వైపే ఉన్నాయని, మంచి క్రికెట్ ఆడితే గెలుపు తథ్యమన్నాడు. టిమ్‌డేవిడ్, కామెరూన్‌గ్రీన్, జోఫ్రా ఆర్చర్, జాసన్ బెహాండార్ఫ్‌లు విదేశీ ఆటగాళ్లుగా ఉన్నారని రోహిత్‌వెల్లడించాడు.

# రెపోరేట్లు మరోసారి పెరిగితే కష్టమే: 'క్రెడాయ్' !

**ముంబై, ఏప్రిల్ 2:** ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఇళ్ల రుణాలపై వడ్డీరేట్లు రికార్డుస్థాయికి చేరాయి. ఇప్పుడిప్పుడే కరోనా వల్ల ఏర్పడిన ఆర్థిక కష్టాల నుంచి గట్టెక్కే సామాన్యులకు వడ్డీరేట్ల భారంతో సొంత ఇళ్ల విషయంలో వెనకడుగు వేస్తున్నారు. మరోవైపు ఇప్పటికే రుణాలు తీసుకున్న వారు పెరిగిన నెలవారీ ఇఎంఐ చెల్లింపుల కోసం ఎక్కువ వెచ్చిస్తున్నారు. గతేడాది నుంచి అధిక ద్రవ్యోల్బణం, భౌగోళిక రాజకీయ పరిణామాలు, మాంద్యం ఆందోళనల మధ్య భారతీయ రిజర్వ్ బ్యాంకు వరుస సమావేశాల్లో కీలక వడ్డీరేట్లను పెంచింది. 2022 మే నుంచి ఇప్పటి వరకు 250 బేసిస్ పాయింట్లు పెరగడంతో కీలక రెపో రేటు 6.50 శాతానికి చేరింది. తాజాగా వచ్చే నెల జరగబోయే ఆర్‌బిఐ ద్రవ్య పరపతి విధాన (ఎంపిసి) సమావేశంలో మరో 25 బేసిస్ పాయింట్లు పెంచవచ్చని నిపుణులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో వచ్చే నెలలో జరిగే పాలసీ సమావేశంలో కీలక రేటును పెంచవద్దని రియల్టర్ల సంఘం క్రెడాయ్ ఆర్‌బిఐని అభ్యర్థించింది. మరో పెంపు నిర్ణయం తీసుకోవడం వల్ల బిల్డర్లు, ప్రజలు రుణ ఖర్చులను భరించలేదని క్రెడాయ్ అభిప్రాయపడింది. తద్వారా దేశవ్యాప్తంగా ఇళ్ల అమ్మకాలపై ప్రభావం తీవ్రంగా ఉంటుంది. క్రెడాయ్ పెంపు వల్ల ఎదురయ్యే, సవాళ్లను ఆర్‌బిఐకి వివరిస్తూ, ఇప్పటికే డెవలపర్లు ఆర్థిక సవాళ్లను, ఇల్ల అమ్మకాల్లో క్షీణతను చూస్తున్నారు. గడచిన యేడాది కాలంలో రెపో రేటు 4శాతం నుంచి 6.50 శాతానికి పెరిగింది. మరో పెంపు వల్ల డెవలపర్లకు రుణ ఖర్చు భారమవుతుందని క్రెడాయ్ జాతీయ అధ్యక్షుడు హర్ష్ వర్ధన్ పటోడియా అన్నారు. ప్రస్తుతానికి డెవలపర్లందరూ నిర్మాణ వ్యయాన్ని ఎదుర్కొంటున్నారు. కాబట్టి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ఆర్థికంగా ఇబ్బందులు ఎదురవుతాయని, అలాగే గృహ రుణాల రేట్లు ఆల్‌టైమ్ రికార్డుస్థాయికి చేరుకోవడంతో వినియోగదారుల గిరాకీ మరింత క్షీణిస్తుందని క్రెడాయ్ పేర్కొంది. గడచిన యేడాది కాలంలో ఇళ్ల ధరలు 5-6శాతం పెరిగాయి. రెపోరేటు మరోసారి పెరగడం వల్ల ప్రాజెక్టుల వ్యయం, ఇళ్ల ధరలు మరింత పెరుగుతాయి. బిల్డర్లకు లాభాల మార్జిన్లు తగ్గుతాయి. అదేవిధంగా గృహ రుణాలపై వడ్డీరేట్లు దాదాపు రెండంకెలకు చేరుతాయని, ప్రత్యేకించి టైర్ 1 నగరాల్లో ప్రాపర్టీ కొనుగోళ్లకు ప్రజలు దూరమవుతారని క్రెడాయ్ తెలిపింది. దానివల్ల మొత్తం స్థిరాస్తి రంగం మందగిస్తుందని, సొంత ఇంటిని కలిగి ఉండాలనే వినియోగదారులు ఇళ్ల కొనుగోళ్లు, నిర్మాణాలను వాయిదా వేస్తారని, కరోనా సవాళ్ల నుంచి బయటపడుతున్న తరుణంలో ఈ ప్రతికూల పరిస్థితి దెబ్బ తీయవచ్చని క్రెడాయ్ హెచ్చరించింది. వడ్డీరేట్లు పెరిగితే అమ్మకాలు పడిపోతాయని ప్రాపర్టీ కన్సల్టెంట్లు, డెవలపర్లు కూడా భావిస్తున్నారు. ఇళ్ల కొనుగోలు నిర్ణయాలు గృహ వడ్డీరేట్లు మరోసారి పెరిగే కష్టమే. రుణాల రేట్ల ఆధారంగానే కాకుండా వివిధఅంశాలపై ఆధారపడి ఉంటాయి. కాబట్టి ఆర్‌బిఐ కీలక రేట్ల పెంపు రియల్ ఎస్టేట్ డిమాండ్‌పై ప్రభావం చూపుతుందని హౌసింగ్ డాట్ కామ్ సిఇఒ ధృవ్ అగర్వాలా చెప్పారు. ప్రస్తుతం గృహ రుణాలపై ప్రారంభ వడ్డీరేట్లు 9.5శాతం ఉండగా, గరిష్ఠంగా రెండంకెలపైనే ఉంది. ఇప్పటికే వినియోగదారులు ఇఎంఐలు పెరిగినందున, వడ్డీరేటు మరింత పెరిగితే సామాన్యులు ఇంకాస్త ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటారని కొలియర్స్ ఇండియా రీసెర్చ్ హెచ్ విమల్ నాడార్ అన్నారు. ఏప్రిల్ 6న జరిగే ఆర్‌బిఐ పాలసీ సమావేశంలో కీలక రేట్లు పెంచితే గృహ రుణాల వడ్డీ రేట్లు కూడా 10 శాతానికి మించి పెరిగి పోతుందని పేర్కొన్నారు.



## లే ఆఫ్‌లతో ఐటి రంగానికి అన్నీ సవాళ్లే

**ముంబై, ఏప్రిల్ 2:** కొత్త ఆర్థిక సంవత్సరం 2024లో ఐటి పరిశ్రమ వృద్ధిపై కీలక నివేదిక వెలువడింది. ప్రస్తుతం రాకెట్ వేగంతో దూసుకుపోతోన్న ఈరంగం పరిస్థితి 2024లో ఎలా ఉండబోతోందో అందులో వివరించబడి ఉంది. ఏదో సాధారణ కంపెనీ కాదు ప్రముఖ రేటింగ్ సంస్థ క్రిసిల్ దీనిని విడుదల చేసింది. బిఎఫ్ఎస్ఐ ఇండస్ట్రీ భవిష్యత్తుపై తన అంచనాలనూ అందులో పొందుపరిచింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2023లో 10 లక్షల కోట్ల ఆదాయమున్న ఐటి రంగం దాదాపు 20 శాతం వృద్ధితో ప్రస్తుతం మంచి జోరు మీదుంది. అయితే ఇది ఎంతోకాలం కొనసాగదంటూ, ప్రముఖ రేటింగ్స్ సంస్థ క్రిసిల్ బాంబు పేల్చింది. ప్రస్తుత వేగం నెమ్మదించడంతో సగానికి పైగా అంటే 10-12 శాతానికి వృద్ధిరేటు కుచించుకు పోవచ్చని అంచనా వేసింది. యూరప్, అమెరికాలోని బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ మార్కెట్లో ఏర్పడిన సంక్షోభం, దేశీయ ఐటి కంపెనీలపై తీవ్ర ప్రభావం చూపనున్నట్లు క్రిసిల్ సీనియర్ డైరెక్టర్ అనూజ్ సేథీ అభిప్రాయపడ్డారు. సిలికాన్ వ్యాలీ బ్యాంకు కుప్పకూలిన తర్వాత ఈ సెగ్మెంట్ రెవెన్యూ గ్రోత్ సగానికి తగ్గి మిడ్-సింగిల్ డిజిట్‌కు చేరుకుంటుందన్నారు. 50 లక్షల మందికిపైగా ప్రత్యక్షంగా ఉపాధినిచ్చే ఈ రంగం, ఇటీవల పలు మార్పులకు గురైంది. కొన్ని అగ్రశ్రేణి కంపెనీలు కూడా ఉద్యోగాల్లో కోతను నివేదించాయి. 10.2 లక్షల కోట్ల విలువైన ఇండియన్ ఐటి రంగ ఆదాయంలో 71శాతం వాటా కలిగిన 17 కంపెనీల డేటాను రేటింగ్ ఏజెన్సీ విశ్లేషించింది. గత రెండేళ్లు పరిశ్రమకు ఉత్తతమైనవిగా గుర్తించింది. ఈ కాలంలో 19 శాతం ఆదాయాన్ని అందుకున్నట్లు పేర్కొంది. భారతీయ ఐటి కంపెనీల క్రెడిట్ నాణ్యత స్థిరంగా ఉంటుందని క్రిసిల్ అభిప్రాయపడింది. రూపాయి విలువలో గణనీయమైన పెరుగుదల, లోతైన మాంద్యం పొడకలు గమనించాల్సిన అంశాలని తెలిపింది.



## 'ఉచితాలు' నిలిపివేస్తున్న గూగుల్!

**వాషింగ్టన్, ఏప్రిల్ 2:** గూగుల్ కార్యాలయం అంటే ముందుగా గుర్తొచ్చేది అక్కడి సౌకర్యాలే. అక్కడి సౌకర్యవంతమైన పని వాతావరణం మరెక్కడా ఉండదని గూగుల్‌లో పనిచేసిన వారు చెప్పే మాట. కార్యాలయంలో ఉద్యోగులు సౌకర్యవంతంగా ఫీలయ్యేందుకు కంపెనీ అనేక ఉచితాలను అందిస్తోంది. ఎప్పుడు కావాలంటే అప్పుడు ఫుడ్ తయారు చేసుకునేందుకు వీలుగా మైక్రో కిచెన్లు, ఉచిత లాండ్రీ సర్వీసులు, కంపెనీ స్వయంగా స్పాన్సర్ చేసే మధ్యాహ్న భోజనాలు ఇలా చెప్పుకున్నా తక్కువే. అయితే వీటన్నింటికీ గూగుల్ త్వరలో ముగింపు పలకనున్నట్లు తెలిసింది. ఖర్చులు తగ్గించుకు నేందుకు పొదుపు మంత్రం పఠిస్తున్న గూగుల్ ఈ ఉచితాలన్నింటినీ తొలగించనుందని తెలుస్తోంది. ఈ మేరకు ఉద్యోగులకు ఓ నోటీసు అందినట్లు కూడా ఒక నివేదిక తెపిలింది. ఈ నోటీసులను సంస్థ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ రుత్ పొరాట్ స్వయంగా పంపించినట్లు, ఈ ఉచితాలు తాలూకు నిధులను ఇతర ప్రాధాన్యాల వైపు మళ్లించడమే తమ లక్ష్యమని తన లేఖలో స్పష్టం చేసినట్లు తెలిపింది. కొత్త నియామకాలను కూడా తగ్గించామని, ప్రస్తుతమున్న ఉద్యోగులనే హై ప్రయారిటీ పనులకు వినియోగించుకుంటామని చెప్పుకొచ్చినట్లు, గూగుల్ కార్యాలయం ఏ ప్రాంతంలో ఉందనే దాన్ని బట్టి ఉచితాలకు కోతలు విధించనున్నారని తెలిపింది.



## వాణిజ్యం

## ఐపిఒకు ఓయో కసరత్తు

**ముంబై, ఏప్రిల్ 2:** హాస్పిటాలిటీ టెక్ సంస్థ ఓయోని నిర్వహిస్తున్న ఒరావెల్ స్టేస్ స్టాక్ మార్కెట్ రెగ్యులేటర్ సెబీకి తన డ్రాఫ్ట్ రెడ్ హెరింగ్ ప్రాస్పెక్టస్‌ను ఫైల్ చేసింది. ఈ యేడాది దీపావళి నాటికి ప్రారంభ పబ్లిక్ ఆఫర్ తీసుకురావొచ్చని కంపెనీకి సన్నిహిత వర్గాలు తెలిపాయి. సెబి ఆమోదం లేదా తుది పరిశీలన తర్వాత 12నెలల్లోపు కంపెనీలు ఐపిఒని ప్రారంభించాల్సి ఉంటుంది. ఇష్యూ పరిమాణం 400-600 మిలియన్ డాలర్లకు తగ్గించినట్లు తెలుస్తోంది. ఓయో దాని ఐపిఒ పరిమాణాన్ని మూడింట రెండు వంతుల తగ్గించింది. సాఫ్ట్ బ్యాంకు ఈ స్టార్టప్‌లో సగం వాటాను కలిగి ఉంది. కంపెనీ 2024లో అంటే రాబోయే ఆర్థికసంవత్సరంలో దాదాపు రూ.800 కోట్ల ఆదాయం ఆశిస్తున్నామని ఓయో కంపెనీ వ్యవస్థాపకుడు రితేష్‌అగర్వాల్ చెప్పారు. తమ వద్ద ప్రస్తుత నగదు బ్యాలెన్స్ సుమారు రూ.2,700 కోట్లు ఉందన్నారు. ప్రస్తుత కార్యకలాపాల కోసం చాలా తక్కువగా వినియోగించుకుంటామన్నారు. తమ నగదు ప్రవాహం మెరుగుపడిందన్నారు. ఓయోను 2012లో రితేష్ అగర్వాల్ ప్రారంభించారు. ఓయోకి మైక్రోసాఫ్ట్, లైట్‌స్పీడ్ వెంచర్ పార్ట్ నర్స్, సీక్వోయా కేపిటల్ ఇండియా, ఇతర సంస్థలు కూడా మద్దతు ఇస్తున్నాయి.




## పసిడి ధరలకు, రుణాలకు లింకు!

**ముంబై, ఏప్రిల్ 2:** బంగారంపై రుణం పొందడం మిగిలిన అన్ని రకాల లోన్స్ కంటే సులభతరమైనది. పైగా రుణాలిచ్చే ఫైనాన్స్ సంస్థలు, బ్యాంకులకు కూడా ఇది సేఫ్ వ్యాపారం. సంక్షోభ సమయాల్లో డబ్బుకు బదులుగా చాలా మంది బంగారాన్ని కొని దాచుకుంటుంటారు. ఇలాంటి బంగారం విషయంలో అనేక లాభ నష్టాలు ఉన్నాయి. అయితే ప్రస్తుతం దేశంలో 10 గ్రాములు 24 క్యారెట్ల బంగారం ధర రూ.60వేల మార్కును దాటేసింది. బంగారంపై రుణం అనగానే మనలో చాలా మందికి ముందుగా గుర్తొచ్చేది ముత్తూట్ ఫైనాన్స్, మణప్పురం గోల్డ్ లోన్. ఈ రెండు సంస్థలు దేశంలోని బంగారంపై రుణాల వ్యాపారంలో చాలా ప్రాచుర్యం పొందాయి. వీటి గ్రూప్ వ్యాపారాల్లో 98 శాతం గోల్డ్ లోన్స్‌దే. మార్కెట్లో బంగారం ధర పెరగడం వల్ల దానిపై రుణాలు తీసుకునే వారి సంఖ్య భారీగా పెరుగుతోందని తెలుస్తోంది. దీనికి తోడు వారు తీసుకునే అప్పు విలువ కూడా ధరలకు అనుగుణంగా పెరుగుతుంది. ఇది ఫైనాన్స్ సంస్థలతో పాటు ఇటు కస్టమర్లకు కూడా మేలు చేకూరుస్తుంది. లోన్ టు వాల్యూ రేషియో తక్కువగా ఉన్నట్లయితే మార్కెట్లో బంగారం ధర పెరగడం వల్ల ఇప్పటికే రుణం పొందిన కస్టమర్లకు ఎలాంటి ఇబ్బందిలేకుండా తాకట్టులో ఉన్న బంగారంపై అదనపు లోన్ పొందవచ్చు. ఇది పరోక్షంగా గోల్డ్ ఫైనాన్షియర్‌లకు రుణ వృద్ధికి మరింత సహాయం చేస్తుంది. ఇది కంపెనీలకు బలమైన రాబడులను తెచ్చి పెడుతుంది. ధరలు పెరగడం వల్ల రుణ సంస్థలకు మరింత వ్యాపార అవకాశాలు ఉంటాయని వెల్లడైంది. కస్టమర్లు కూడా గతంలో కంటే ఎక్కువగా గోల్డ్ లోన్ తీసుకునేందుకు బంగారాన్ని తాకట్టు పెడుతున్నారు. ఎందుకంటే ఒక పర్సనల్ లోన్ పొందటానికి బ్యాంకింగ్ రూల్స్ ప్రకారం క్రెడిట్ స్కోర్‌తో పాటు ఇతర అనేక ప్రాథమిక అంశాలను పూరించాల్సి ఉంటుంది. కానీ గోల్డ్ లోన్ విషయంలో అలాంటి అడ్డంకులు ఉండవు కాబట్టి, ధరల పెరుగుదల బంగారం ఫైనాన్షియర్ల లాభదాయకతపై కూడా సానుకూల ప్రభావం చూపుతుంది. పైగా ఈ తరహా రుణాలకు వడ్డీరేటు తక్కువగా ఉండడం కారణంగా చాలా మంది గోల్డ్ లోన్ తీసుకునేందుకు మక్కువ చూపుతున్నారు. ప్రస్తుతం చాలా రాష్ట్రాల్లో పెళ్లిళ్ల సీజన్ నడుస్తున్నందున ఆభరణాలకు డిమాండ్ భారీగానే పెరిగింది. బంగారంకొనుగోలుదారులు షాపింగ్ చేస్తున్న సమయంలో అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితుల కారణంగా రేట్లు భారీగా పెరుగుతున్నాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.